ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

fb.com/vaartha

Published from Srikakulam Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

18-10-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 260 పేజీలు: 14 వెల: 6.50



2024 ఫెమినా మిస్ ఇండియాగా నిఖిత పోర్వాల్ 2లో



## హర్యానా గద్దెపై మళ్లీ నాయబ్‌సింగ్ సైనీ

### ప్రమాణం చేయించిన గవర్నర్ దత్తాత్రేయ

**చండీఘర్, అక్టోబరు 17:** హర్యానాలో నూతన సర్కారు ఏర్పాటయింది. గురువారం రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా నాయబ్‌సింగ్ సైనీ ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆయనచేత ప్రమాణం చేయించారు. దీనికి ముందు ఆయన వాల్మీకి ఆలయంలో పూజలు నిర్వహించారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఆధ్వర్యంలో హర్యానా రాష్ట్రం శరవేగంగా ముందుకు దూసుకెళ్తుందని ఆయన చెప్పారు. పంచకులలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎన్డీయే కూటమి నేతలు హాజరయ్యారు. ప్రధాని నరేంద్రమోడీ, కేంద్రమంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, జెపి నడ్డా, నితిన్ గడ్కరీ, బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో >>2



## సుప్రీం కొత్త చీఫ్‌గా జస్టిస్ సంజీవ్ ఖన్నా!

### సిఫార్సు చేసిన సిజెఐ చంద్రచూడ్

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తదుపరి సిజెగా సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నా నియమితులయ్యే అవకాశం ఉంది. ఈ మేరకు తన తర్వాత భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్‌ఖన్నా పేరును ప్రస్తుత సిజెఐ జస్టిస్ డివైచంద్రచూడ్ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఈ సిఫార్సులకు కేంద్రం ఆమోదం తెలిపితే సుప్రీంకోర్టు 51వ సిజెగా జస్టిస్ ఖన్నా నియమితులు కానున్నారు. నిబంధనల ప్రకారం ఈ ప్రతిపాదనను ప్రస్తుత సిజెఐ లేఖ రూపంలో కేంద్ర న్యాయశాఖకు పంపుతారు. ఆ లేఖను కేంద్ర న్యాయ శాఖ, ప్రధానమంత్రి పరిశీలనకోసం పంపనుంది. ఆయన ఆమోదం తర్వాత రాష్ట్రపతికి చేరుకుంటుంది. అంతిమంగా రాష్ట్రపతి అనుమతితో తదుపరి ప్రధాన న్యాయమూర్తి బాధ్యతలు చేపడతారు. సంప్రదాయం ప్రకారం సిజెఐ తన తర్వాత ఆ పద >>2

# భారీ పరిశ్రమల హబ్ ఎపి

### పెట్టుబడులతో రావాలని వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సిఎం చంద్రబాబు ఆహ్వానం

### దేశంలోనే అత్యుత్తమ వ్యాపార పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తున్నాం

### హర్యానా సిఎం ప్రమాణ స్వీకారానికి హాజరైన ముఖ్యమంత్రి



గురువారం హర్యానా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి హాజరైన ప్రముఖులతో సిఎం చంద్రబాబు

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి స్వర్గధామం అని,భవిష్యత్తు భారీపరిశ్రమల హబ్‌గా మారుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అన్నారు. పెట్టుబడుల ఆకర్షణ ఎక్కువమందికి ఉపాధి కల్పన ప్రధాన లక్ష్యాలుగా నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రభుత్వం రూపొందిస్తోందని, ఇండస్ట్రీస్‌పెట్టడానికి ముందుకు వచ్చే వారికి తమ ప్రభుత్వం పూర్తి సహకారం ఇస్తోందన్నారు.పెట్టుబడులకు ముందుకు రావాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు పిలుపును ఇచ్చారు. హరియాణా సిఎం నాయబ్‌సింగ్ సైనీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రెడ్ కార్పెట్ ఆహ్వానమంటూ ఆయన స్వాగతించారు. ఎపి ఇప్పుడు కొత్త అత్యుత్తమ విధానాలతో ఆహ్వానం పలుకుతోందన్నారు.

ఆంధ్రప్రదేశ్ పూర్తిగా వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక అనుకూల రాష్ట్రమని చెప్పారు. కొత్త పాలసీ ఫ్రేమ్ వర్కును పరిశ్రమ అనుభవజ్ఞులతో రూపొందించామన్నారు. వ్యవస్థాపక స్ఫూర్తి, వ్యాపారాలను పెంపొందించడమే లక్ష్యం అన్నారు.దేశంలో అత్యుత్తమ వ్యాపార పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తున్నామన్నారు. అభివృద్ధికి ఎపి ప్రభుత్వం పూర్తి బాధ్యతను తీసుకుంటుంది.దేశంలో, ఎపిలో .పెట్టుబడులకు ఇంతకంటే మంచి సమయం లేదు. ఈ ఉత్తేజకరమైన వృద్ధి ప్రయాణంలో మాతో సహకరించండి, వ్యాపార పరిధులు, రాష్ట్ర సామర్ధ్యం పరస్పరం విస్తరించుకునే అవకాశమిదన్నారు. ఎపిలో నూతన పెట్టుబడులు కోసం ఎదురు చూస్తున్నామన్నారు. పెట్టుబడుల ఆకర్షణ ఎక్కువమందికి ఉపాధి కల్పన ప్రధాన లక్ష్యాలుగా నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రభుత్వం రూపొందిస్తోంది. ఐదేళ్లలో ఐదు లక్షల మందికి ఉపాధి లక్ష్యాన్ని నిర్దేశించింది. పెట్టుబడులతో వచ్చే సంస్థలకు మూలధన పెట్టుబడిపై బేస్ ప్రోత్సాహకాలను ఇస్తూనే అవి కల్పించే ఉపాధి లెక్కల ప్రకాం టాపప్ మెకానిజంలో ప్రోత్సాహకాలు అందించే విధానానికి శ్రీకారం చుట్టబోతోంది. గత పాలసీలకు భిన్నంగా మూలధన పెట్టుబడిపై రాయితీ. పరిశ్రమలు కల్పించే ఉపాధి ఆధారంగా ప్రోత్సాహకాలు టాపప్ విధానంలో అదనపు ప్రోత్సాహకాలను ప్రభుత్వం తీసుకురాబోతోంది.

తాము పాలసీ ప్రకటించిన వెంటనే కన్సెంట్ ఆఫ్ ఎస్టాబ్లిష్‌మెంట్ వాణిజ్య ఉత్పత్తిలోకి వచ్చే తేదీని ప్రకటించిన మొదటి 200 కంపెనీలకు అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వాలన్న నిర్ణయం తీసుకున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్క్రో ఖాతా ద్వారా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు చెల్లించే విధానాన్ని తీసుకురావాలని ఆలోచిస్తున్నామన్నారు.దీనివల్ల పారిశ్రామికవేత్తలకు జాప్యం లేకుండా ప్రోత్సాహకాలు అందుతాయి. రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిలో ఇది కీలకంగా >>2



## ముందుకు వచ్చి ముంచెత్తిన సముద్రం

### 15 అడుగుల మేర ఎగసిపడిన రాకాసి అలలు

### రాయలసీమ, దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు

### తీరప్రాంత ఇళ్లలో చేరిన సముద్రపునీరు

**న్యూస్‌నెట్‌వర్క్ / అమరావతి**

బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం మూడు రోజుల పాటు తీవ్రప్రభావం చూపి ఎట్టకేలకు గురువారం తీరందాటింది. చెన్నయ్ - నెల్లూరు మధ్య తడ సమీపంలో సుమారు 22 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురుగాలులతో తుఫాను తీరం దాటింది. దీని ప్రభావం వల్ల రాయలసీమ, దక్షిణ కోస్తా ప్రాంతాల్లో జనజీవనం స్థంభించింది. అర్ధరాత్రి నుంచి ఎడతెరిపిలేని వాన తీర ప్రాంతాలను ముంచెత్తింది. సముద్రం అల్లకల్లోలంగా మారింది. నెల్లూరు నుంచి తూర్పుగోదావరి జిల్లా వరకు ఉన్న తీరప్రాంతంలో రాకాసి అలలు ఎగసిపడ్డాయి. కొన్ని ప్రాంతాల్లో సుమారు కిలోమీటరు దూరం వరకు సముద్రం ముందుకు వచ్చింది. దీనితో సునామీ వచ్చిందన్న రీతిలో ప్రజలు భయాం >>2

# తీరం దాటిన తుఫాను


### రాయలసీమ, దక్షిణ కోస్తాలో ఇంకా భారీ వర్షాలకు అవకాశం

### జిల్లా కలెక్టర్లు, అధికారులతో పరిస్థితిని సమీక్షించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భారీ వర్షాలపై జిల్లా కలెక్టర్లు,ఆయా శాఖల అధికారులతో సీఎం చంద్రబాబు గురువారం ఉదయమే సమీక్షా సమావేశం జరిగింది. ప్రస్తుత వర్షం పరిస్దితిని సీఎం చంద్రబాబుకు ఆయా జిల్లాల కలెక్టర్లు. అధికారులు వివరించారు. ఉమ్మడి నెల్లూరు,చిత్తూరు జిల్లాలో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడినట్లు జిల్లా అధికారులు తెలిపారు.సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి ప్రవాహాలు, చెరువులు, వాగులు పరిసితిపై అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు. సాగునీటి ప్రాజెక్టుల్లో ప్రవాహాలు, వీటి నిర్వహణ చర్యలను సిఎం చంద్రబాబు జలవనరుల శాఖ అధికారులు వివరించారు.ఈ రోజు కుడా భారీ వర్షాలు ఉంటాయనే హెచ్చరికలతో పూర్తి అప్రమత్తంగా ఉండాలని సిఎం చంద్రబాబు సూచనలు జారీ చేసారు.బంగాళా ఖాతంలో ఎర్పడిన తుఫాను ఈ రోజు నెల్లూరు జిల్లాలోని తడ వద్ద 22 కిలో మీటర్ల వేగంతో తీరం దాటింది. ఇది అల్పపీడనంగా మారి బలహీనపడుతుందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు చేసింది.ఈ అల్పపీడనం ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలో రెండు రోజులు పాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఐఎండి వెల్లడించింది. కృష్ణపట్టణం, మచిలీపట్టణం ఓడరేవుల్లో ఒకటో నెంబరు హెచ్చరికలు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని భారీ వర్షాల ప్రభావం ఉన్న జిల్లాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పంటనష్టం, ఆస్తినష్టం నియంత్రణలో కీలకంగా వ్యవహరించాలన్నారు. భారీ వర్షాల వలన ఇబ్బందులు పడే బాధితులకు అన్ని సహాయక చర్యలు అందించాలన్నారు. రేషన్, నూనె, ఉల్లిపాయలు, బంగాళా దుంపలు,పాలపోడి ఇతరత్రా అందించాలన్నారు. విద్యుత్తు సరఫరా విషయంలోను అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడా ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మరో పక్క వాయిగుండం ఈ రోజు తెల్లవారు జామున నాలుగు గంటలకు తీరం దాటిందని విపత్తుల నిర్వహణ శాఖ ఎండి రోణంకి కూర్మనాధ్ తెలిపారు.చెన్నయికి దగ్గరగా పుదుచ్చేరి -నెల్లూరు మధ్య తీరం దాటిందన్నారు.ఇది క్రమంగా బలహీనపడునున్నదన్నారు. రాబోయే 12గంటల్లో రాయలసీమ,దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు పడతాయని వివరించారు.

## ఎపి సిఎస్‌కు రిపోర్టు చేసిన నలుగురు ఐఎఎస్‌లు 2లో



## హమాస్ చీఫ్ యాహ్యాసిన్వర్ హతం!

### ధ్రువీకరిస్తున్న ఇజ్రాయెల్ ఐడిఎఫ్

**జెరూసలెం, అక్టోబరు 17:** ఇజ్రాయెల్‌లో గత ఏడాది అక్టోబరు ఏడోతేదీ దాడుల రూపకర్త హమాస్ చీఫ్ యాహ్యా సిన్వర్‌ను అంతం చేసామని ఇజ్రాయెల్ ప్రకటించింది. సిన్వర్ తమకు మోస్ట్‌వాంటెడ్ శతృవు అని ప్రకటించిన ఇజ్రాయెల్ గాజాస్ట్రిప్‌పై జరిగిన దాడుల్లోనే యాహ్యాసిన్వర్ అంతమయ్యాడని ప్రకటించింది. ఈ దశలో ఉగ్రవాదుల ధృవీకరణ చేయడం కష్టమని కూడా ఇజ్రాయెల్ ఆర్మీవెల్లడించింది. ముగ్గురు హమాస్ ఉగ్రవాదులు చనిపోయిన భవనంలో >>2

## 7 జాతీయ రహదారుల పనులకు కేంద్రం అనుమతి

### ముద్దనూరు-బి.కొత్తపల్లి, పెందుర్తి-ఎస్.కోట, కొండమోడు- పేరేచర్ల, సంగమేశ్వర - నల్లకాలువ, వెలిగొండ-నంద్యాల, వేంపల్లి-చాగలమర్రి, ముద్దనూరు - హిందూపురం సెక్షన్‌లో విస్తరణ పనులు

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కీలక జాతీయరహదారుల ఏర్పాటుకు కేంద్రం అనుమతి తెలిపింది. భారతమాల పరియోజన మొదటి దశ కింద రాష్ట్రానికి మంజూరైన 7 జాతీయ రహదారుల నిర్మాణ పనులు మొదలుపెట్టడానికి కేంద్ర రహదారులు రవాణాశాఖ అనుమతినిచ్చింది, ఎన్‌హెచ్ 716 జిలో ముద్దనూరు నుంచి బి.కొత్తపల్లి సెక్షన్ వరకు 56.5 కిలోమీటర్ల మార్గాన్ని రూ.1019.97 కోట్లతో నాలుగు వరుసలుగా విస్తరిస్తారు. ఎన్‌హెచ్ 516 బిలో పెందుర్తి నుంచి ఎస్.కోట మార్గంలో ఉన్న 40.5 కిలోమీటర్ల రోడ్డును రూ.956.21 కోట్లతో 2,4 వరుసలుగా విస్తరిస్తారు. ఈ ఏడు ప్రాజెక్టుల్లో తొలి రెండు ప్రాజెక్టులకు ఇదివరకే టెండర్లు పిలవగా ఇద్దరు ఎల్-1గా నిలిచారు. దాంతో ఆ రెండు సంస్థలు కోట్ చేసిన మొత్తానికే తాజా ధరలను నిర్ణయించి అంచనాలను సవరించారు. కొండమోడు పేరేచెర్ల రహదారివిస్తరణలో భాగంగా దానికి అనుబంధంగా సత్తెనపల్లి, మేడికొండూరుల వద్ద రెండు బైపాస్ రోడ్లు నిర్మించనున్నట్లు టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణ దేవరాయలు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ ప్రాజెక్టులు గత ఏడాది మంజూరైనప్పటికీ వాటి టెండరింగ్ ప్రక్రియను ఇదివరకు స్తంభింపజేసిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఏకకాలంలో అన్నింటినీ ప్రారంభించడానికి ఆమోదముద్ర వేసింది. ఈ మేరకు రాష్ట్ర రహదారులు భవనాలశాఖ కార్యదర్శికి తాజాగా లేఖ రాసింది. మొత్తం 384 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారుల నిర్మాణానికి తొలుత రూ.6646 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసినప్పటికీ ప్రస్తుతం ఆ వ్యయాన్ని రూ. 6280 కోట్లకు తగ్గించింది.

ఈ ప్రాజెక్టుల్లో కొండమోడు - పేరేచర్ల సెక్షన్ విస్తరణ కూడా ఉంది. జాతీయ రహదారి నం.167 ఏజీలో 49.917 కిలోమీటర్ల మార్గాన్ని రూ.881.61కోట్లతో నాలుగు వరుసలుగా >>2





గురువారం న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ అభిధమ్మ దివసన్‌లో బుద్ధవిగ్రహంవద్ద ప్రమాణం చేస్తున్న ప్రధాని మోడీ

# యాహ్యాసిన్వర్ హతం!

>> మరింత ఎక్కువ మంది ఉన్నారని చెప్పలేమన్నారు. అయితే హమాస్‌నుంచి కూడా ఇజ్రాయెల్‌ప్రకటనపై తక్షణ స్పందన ఏదీ రాలేదు. పాలస్తీనా వాసులుకూడా హమాస్‌నుంచి వార్త వచ్చేంతవరకూ ఈ ఇజ్రాయెల్ పుకార్లను నమ్మలేమని చెపుతోంది. దక్షిణ గాజాస్ట్రిప్‌లోని రఫా నగరంలో జరిగిన క్షేత్రస్థాయి దాడుల్లో యాహ్యాసిన్వర్ హతమయ్యాడని ఇజ్రాయెల్ చెపుతోంది. ఇందుకు సంబంధించి డిఎన్ఎ పరీక్షలుకూడా చేసామని, సిన్వర్ డిఎన్ఎను ఆతడు ఇజ్రాయెల్ జైలులో ఉన్నపుడే సేకరించినట్లు నెతన్యాహు సర్కారుప్రకటించింది. ఇజ్రాయెల్ వాంటెడ్ జాబితాలో మొట్టమొదటి శతృవుపేరుగా యాహ్యాసిన్వర్‌పేరు ఉంది. ఇజ్రాయెల్ రక్షణమంత్రి యోవ్ గ్యాలంట్ సోషల్‌మీడియాలో కూడా ఇందుకు సంబంధించి ఆసక్తికర కోట్‌చేసారు. మీరు మీ శత్రువుల వేటలో ఉంటారు. మీ శత్రువులు మీరు విసిరిన కత్తితో మీముందు పడి ఉంటారు అని పోస్టుచేసారు. శత్రువులు ఎంతోకాలం నక్కి ఉండలేరని, వారిని నిర్మూలించేందుకు నీవు తప్పక కృషిచేస్తావు అని కొటేషన్‌లో ఉంది. ఈపోస్టుతోపాటు హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా, హమాస్ మిలిటరీ చీఫ్ మహెమద్ డెయిఫ్‌లతోపాటు ఒక ఖాళీ చిత్రాన్ని పోస్టుచేసారు. ఈ ముగ్గురినీ కూడా ఎరుపురంగు వలయంతో రక్షణమంత్రి పోస్టుచేసారు. ఈ ఆపరేషన్ జరిగినప్రాంతంలో ఇజ్రాయిల్ బందీలకు సంబంధించిన ఆనవాళ్లులేవు. కాగా ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటివరకూ 40వేలకుపైగా పాలస్తీని యన్లుమరణించారు. అక్టోబరు ఏడునాటి దాడుల సూత్రధారి యాహ్యా సిన్వర్ అని తేలింది. దాడికి రెండేళ్లముందునుంచే ప్లాన్‌చేస్తున్నట్లు తేలింది. ఇజ్రాయెల్ హిట్ లిస్ట్‌లో సిన్వర్‌పేరు మొదటిదిగా వెల్లడించింది. ఇస్మాయిల్ హనియే హత్యా నంతరం ఆ స్థానంలోకి వచ్చిన సిన్వార్ నెలరోజు లకే హతమయినట్లు తెలుస్తోంది. గాజాలోని భూగర్భ సొరంగాల్లోనే తనభార్య పిల్లలతో ఎక్కువ ఉంటాడు. ఆతడికోసం బాడీగార్డులు ఉంటారు. ఇజ్రాయెల్ జైలులో సుమారు 22 ఏళ్ల గడిపిన సిన్వర్ 2011లో ఇజ్రాయెల్ సైనికులను కిడ్నాప్‌చేసిన సమయంలో హమాస్ ఇజ్రాయెల్ మార్పిడి ఒప్పందంలో గాజాలోకి వెళ్లాడు.

గాజా యుద్ధం తీవ్రతరం కావడంతో సిన్వార్ ఎలక్ట్రానిక్ పరికరాలు వాడటంమానేసాడు. కేవలం కొరియర్లద్వారానే సమాచారం తీసుకుంటున్నాడు. ఒకదశలో స్థావరాలు మార్చేందుకు బుర్ఖాలు ధరించి ఆడవేషధారణలో కూడా వస్తున్నట్లు ఇజ్రాయెల్ గుర్తించింది.

## 2024 ఫెమినా మిస్ ఇండియాగా నిఖిత పోర్వాల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినికి చెందిన నిఖిత పోర్వాల్ ఈ యేడాది ఫెమినా మిస్ ఇండియా కిరీటాన్ని దక్కించుకున్నారు. ముంబయిలోని ఫేమస్ స్టూడియోస్‌లో జరిగిన ఈవెంట్‌లో నిఖిత విజయం సాధించారు. గతేడాది మిస్ ఇండియాగా నిలిచిన నందినిగుప్తా విజేత నిఖిత పోర్వాల్‌కు కిరీటాన్ని అలంకరించారు. నిఖిత మిస్ వరల్డ్ పోటీల్లో భారత్ తరఫున ప్రాతినిథ్యం వహించనున్నారు. ఇక తాజాగా జరిగిన ఈవెంట్‌లో రేఖా పాండే, ఆయుశీ దోలకియా మొదటి, రెండవ రన్నరప్‌లుగా నిలిచారు. ఈ 60వ ఫెమినా మిస్ ఇండియా పోటీల్లో 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన అందాలభామలు పోటీపడ్డారు. తుదిపోరులో అదరగొట్టిన నిఖిత కిరీటాన్ని సొంతం చేసుకున్నారు. విజేతగా నిలిచిన నిఖిత పోర్వాల్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఈ ఆనందం మాటల్లో చెప్పలేను. నా తల్లిదండ్రుల కళ్లలో ఆనందం చూసి గర్వంగా ఉంది. నా ప్రయాణం ఇప్పుడే మొదలైంది. నేను సాధించాల్సింది ఇంకా చాలా ఉంది అని ఆమె హర్షం వ్యక్తం చేశారు.

# భారీ పరిశ్రమల హబ్ ఏపి

>> మారుతుంది అని అభిప్రాయపడ్డారు. పెట్టుబడుల ఆకర్షణ ఎక్కువమందికి ఉపాధి కల్పన ప్రధాన లక్ష్యాలుగా నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రభుత్వం రూపొందిస్తోంది. ఐదేళ్లలో ఐదు లక్షల మందికి ఉపాధి లక్ష్యాన్ని నిర్దేశించింది. పెట్టుబడులతో వచ్చే సంస్థలకు మూలధన పెట్టుబడిపై బేస్ ప్రోత్సాహకాలను ఇస్తూనే అవి కల్పించే ఉపాధి లెక్కల ప్రకారం టాపప్ మెకా నిజంలో ప్రోత్సాహకాలు అందించే విధానానికి శ్రీకారం చుట్టబోతోంది. గత పాలసీలకు భిన్నంగా మూలధన పెట్టుబడిపై రాయితీ. పరిశ్రమలు కల్పించే ఉపాధి ఆధారంగా ప్రోత్సాహకాలు టాపప్ విధానంలో అదనపు ప్రోత్సాహకాలను ప్రభుత్వం తీసుకురాబోతోంది. పెట్టుబడులు పెట్టేందుకు నేను పారిశ్రామిక వేత్తలకు రెడ్ కార్పెట్ స్వాగతం పలుకుతున్నా.

ఏపిలో వ్యాపార అనుకూల ప్రభుత్వం, ప్రతిభావంతులైన యువత, ఉత్తమ మౌలిక సదుపాయాలు పెట్టుబడులకు అనుకూలం. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మా ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలతో చర్చించి కొత్త పాలసీలు తెచ్చింది. కొత్త పాలసీలు వేగవంతమైన వ్యాపార నిర్వహణకు దోహదంచేస్తాయి. రాష్ట్రంలో మీ వ్యాపారానికి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని నేను వ్యక్తిగతంగా మీకు హామీ ఇస్తున్నాను. భారత దేశంలో పెట్టుబడులు పెట్టడానికి ఇంతకంటే మంచి సమయం ఎప్పుడూ లేదు.

అలాగే ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి పెట్టడానికి కూడా ఇంతకంటే మంచి సమయం ఎప్పుడూ రాదు . రాష్ట్రంలో పెట్టుబడులతో మీ వ్యాపారం పెరుగుతుంది. రాష్ట్ర సామర్థ్యం పెరుగుతుంది. హరియాణా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర మంత్రులు అమిత్‌షా,జెపీ నడ్డా, రాజ్‌నాథ్‌సింగ్ తదితరులతో ఒకే వరుసలో కూర్చున్నారు. రాష్ట్రంలో తాజా రాజకీయంశాలపై సిఎం చంద్రబాబుతో మాట్లాడినట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లో మీ పెట్టుబడుల కోసం మేం ఎదురుచూస్తున్నామంటూ ఇందుకు సంబంధించిన అంశాలను సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగాను వివరించారు. హరియాణా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి వచ్చిన చంద్రబాబుకు చండీగడ్ ఎయిర్‌పోర్టులోనే ప్రభుత్వం పక్షాన ఘన స్వాగతం లభించింది.

## ఏపి సిఎస్‌కు రిపోర్టు చేసిన నలుగురు ఐఎఎస్‌లు

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** డిఒపిటి ఆదేశాల మేరకు నలుగురు ఐఎఎస్ అధికారులు ఎపిలో రిపోర్టు చేశారు. సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్‌ను ఆమ్రపాలి, రోనాల్డ్ రోస్, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్ కలిశారు. బుధవారం సాయంత్రం తెలంగాణ నుంచి ఈ నలుగురు అధికారులూ రిలీవ్ అయ్యారు. ఇప్పుడు డిఒపిటి ఆదేశాలపై జోక్యం చేసుకునేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించడంతో వీరు ఎపికి వచ్చి రిపోర్టు చేశారు.

వీరు ఎపిలో పోస్టింగ్‌ను తప్పించుకోవడానికి క్యాట్, న్యాయస్థానాలను ఆశ్రయించినా ప్రయోజనం లేకపోవడంతో ఇక్కడ సర్వీసుల్లో చేరారు.

# రాష్ట్రాల నడుమ వ్యాపార పరిధులు విస్తరించాలి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో రాష్ట్రాల నడుమ వ్యాపార పరధులు విస్తరించడం వలన అత్యంత సులభతరంగా అభ్యున్నతిని సాధించవచ్చునని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు పునరుద్ఘాటించారు. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన చండీగడ్‌లో జరిగిన ఎన్డీఏ ముఖ్యమంత్రుల కౌన్సిల్ సమావేశంలో ఆయన కీలకంగా మాట్లాడారు. రాష్ట్రాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

రాష్ట్రాలు పరస్పర సహకారంతో ముందుకు వెళ్ళితే మంచి ప్రయోజనకర ఫలితాలు సాధించవచ్చునన్నారు.తమ రాష్ట్రం ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఎర్ర తివాచి పరిచి ఆహ్వానిస్తుందన్నారు. మాది పూర్తిగా వ్యాపార అనుకూల రాష్ట్రం కొత్త పాలసీ ఫ్రేమ్ వర్క్ పరిశ్రమ అనుభవజ్ఞులతో రూపొందించామన్నారు. వ్యవస్థాపక స్ఫూర్తిని కల్పించడం కోసం పారిశ్రామిక దిగ్గజాలతో తమ పాలసీ రూపొందించామని తెలిపారు. నూతన ఆలోచన విధానంతో ఇంటికో పారిశ్రామిక వేత్త ఉండాలన్నదే తమ ప్రభుత్వ ఆలోచనన్నారు. పూర్తి పారదర్శకతతో తమ పాలసీలు ఉంటాయన్నారు.

మహారాష్ట్ర,.గుజరాత్,మధ్యప్రదేశ్, గోవా,.ఒడిశా. మణిపూర్, ఛతీస్‌గఢ్ సీఎంలు, కేంద్రమంత్రులు జెపీ నడ్డా, అమిత్‌షా., రాజనాథ్‌సింగ్.ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో ప్రధాని కీలకోపన్యాసం చేసారు.



గురువారం పవన్ కల్యాణ్‌కు హార్యానా ప్రభుత్వం తరపున జ్ఞాపికలు అందిస్తున్న దృశ్యం

## హార్యానా సిఎం ప్రమాణానికి డి.సిఎం పవన్

**విజయవాడ,అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** హరియాణా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా హర్యానా ప్రభుత్వం అందజేసిన వేలాది సంవత్సరాల పురాతనమైన సింధు నాగరికతకు సంబంధించి ఆకృతులు, ఉమామహేశ్వర విగ్రహం, ఇతర ప్రాచీన జ్ఞాపికలను వారి సత్కారాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వీకరించడం జరిగింది. పవన్ ఈ జ్ఞాపికలను స్వీకరిస్తూ హరియాణా ప్రజా ప్రభుత్వం అన్ని విధాలుగా రాష్ట్రాన్ని ముందుకు నడిపించాలన్నారు.

**ఎంజీఆర్ నాకెప్పుడూ స్ఫూర్తి: పవన్ కల్యాణ్..** అన్నాడీఎంకే పార్టీకి ఏపి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

ఎంజీ రామచంద్రన్ ఈ పార్టీని స్థాపించి తమిళనాడులోని తిరుగులేని రాజకీయశక్తిగా ఎదిగారన్నారు. పేదలు, అన్నార్థులకు సాయం చేశారని వారికి హుందాగా జీవించే హక్కును కల్పించారని కొనియాడారు. ఆయన పాలనలో సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను సమానంగా చేపట్టారని తమిళనాడును దేశంలో సుసంపన్న రాష్ట్రంగా తీర్చిదిద్దారన్నారు.

## జస్టిస్ సంజీవ్ ఖన్నా!

>> విని చేపట్టేందుకు సుప్రీంకోర్టులోని అత్యంత సీనియర్ న్యాయమూర్తి పేరును సిఫార్సు చేస్తారు. ఆ లెక్కన జస్టిస్ డివై చంద్రచూడ్ తర్వాత జస్టిస్ ఖన్నా అత్యంత సీనియర్‌గా ఉన్నారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివైచంద్రచూడ్ పదవీకాలం ఈ యేడాది నవంబర్ 11తో ముగియనుంది.

ఆ మరుసటిరోజున అంటే నవంబరు 12న జస్టిస్ ఖన్నా సిజెఐగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఆరు నెలల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. వచ్చే ఏడాది మే 13న ఆయన పదవీ విరమణ చేస్తారు.

## నాయబ్‌సింగ్ సైనీ

>> ఎగ్జిట్‌పోల్స్ అంచనాలను తారుమారు చేస్తూ.. బిజెపి అనూహ్య గెలుపును నమోదు చేసింది. 90 మంది సభ్యులు ఉన్న అసెంబ్లీకి బిజెపి నుంచి 48 మంది ఎన్నికయ్యారు. అనంతరం సిఎం ఎంపికపై జరిగిన చర్చల్లో.. పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకువచ్చిన నాయబ్‌సింగ్ సైనీవైపే అంతా మొగ్గు చూపారు. బుధవారం జరిగిన బిజెపి శాసనసభా పక్ష భేటీలో ఈ మేరకు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ సిఎం మనోహర్‌లాల్ ఖట్టర్, సీనియర్ నేత అనిల్‌విజ్ ఆయన పేరును ప్రతిపాదించగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ నేపథ్యంలో గురువారం ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది.

## కేంద్రం అనుమతి

>> విస్తరిస్తారు. ఎన్‌హెచ్ 167కెలో సంగమేశ్వరం- నల్లకాలువ, వెలిగొండ - నంద్యాల మధ్య 62.571 కోట్ల మార్గాన్ని రూ.601 కోట్ల వ్యయంతో రెండు వరుసలుగా విస్తరిస్తారు. కొత్తగా జాతీయ రహదారిగా ప్రకటించిన ఎన్‌హెచ్ 167కెలో నంద్యాల-కర్నూలు/కడప బోర్డర్ సెక్షన్‌ను 62 కిలో మీటర్ల మేర ఆధునికీకరిస్తారు. ఇందుకోసం రూ.691 కోట్లు వెచ్చిస్తారు. ఎన్‌హెచ్ 440లో వేంపల్లి నుంచి చాగలమర్రి వరకు ఉన్న 78.95 కిలోమీటర్ల రహదారిని రూ. 1321 కోట్లతో రెండు, నాలుగు వరుసలుగా విస్తరిస్తారు. ఎన్‌హెచ్ 716 జి లోని ముద్దనూరు-హిందూపురం సెక్షన్‌లో 33.58 కిలోమీటర్ల మార్గాన్ని రూ. 808 కోట్లతో నాలుగు వరుసలుగా విస్తరిస్తారు.

## THE GOVERNMENT OF BODOLAND
Results of 17/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 879328
2nd Prize Rs.7000/- 60043
3rd Prize Rs.3500/-
02683 02885 07484 15739 36364
48692 64023 68443 76131 77637
4th Prize Rs.200/-
1208 4182 4854 5898 6512
6776 7004 8356 8706 9778
5th Prize Rs.100/-
0493 0631 2194 3393 4563
6449 7590 7728 8323 9042
6th Prize Rs.50/-
0139 1284 3332 4941 6213 8051
0171 1398 3430 4954 6327 8264
0229 1458 3556 5070 6587 8297
0253 1561 3765 5181 6620 8548
0261 1735 3879 5191 6690 8659
0309 1750 3950 5197 6693 8680
0445 1872 3987 5354 6722 8728
0455 2002 4071 5414 6745 8957
0471 2160 4131 5476 6839 9267
0627 2409 4260 5482 6931 9289
0756 2677 4472 5584 7031 9553
0870 2756 4697 5955 7237 9589
0964 3008 4728 5984 7255 9640
1025 3035 4736 6046 7351 9659
1033 3089 4845 6107 7490 9973
1090 3154 4864 6134 7805
1111 3329 4897 6147 8033

SINGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 509061
2nd Prize Rs.7000/- 37829
3rd Prize Rs.3500/-
29467 32732 35750 50505 52607
54376 67379 74528 84748 95709
4th Prize Rs.200/-
0737 2124 2449 2996 3309
4348 5305 7091 8082 8399
5th Prize Rs.100/-
1273 4058 4872 5282 5559
7127 7369 7647 8501 9236
6th Prize Rs.50/-
0133 2901 4882 6366 7645 8867
0250 3088 4951 6501 7751 8949
0356 3141 4964 6667 7762 9012
0507 3283 4969 6919 7764 9074
0649 3336 5145 6955 7980 9234
0738 3345 5319 6995 8042 9252
0775 3448 5377 7005 8064 9343
1163 3497 5509 7056 8086 9469
1530 3504 5549 7071 8111 9547
1714 3701 5575 7293 8162 9718
1852 4186 5840 7373 8167 9861
1874 4243 5988 7408 8241 9883
2053 4602 6020 7452 8283 9905
2110 4636 6022 7460 8306 9908
2248 4697 6066 7491 8466 9992
2501 4725 6076 7533 8599
2876 4726 6190 7640 8781

KUIL SERIES Dr No:16
1st Prize Rs.100000/- 389242
2nd Prize Rs.7000/- 21343
3rd Prize Rs.3500/-
26395 27458 42656 47393 48863
56322 77935 81762 84877 89224
4th Prize Rs.200/-
0668 0973 1583 2806 3215
4483 6932 7837 8398 8848
5th Prize Rs.100/-
1398 1423 4120 5045 5966
6467 7599 8249 8251 9604
6th Prize Rs.50/-
0073 2117 3596 4961 6266 8244
0665 2127 3606 5021 6431 8270
0666 2176 3746 5069 6459 8326
0697 2252 3827 5106 6577 8641
0835 2278 3929 5150 6610 8751
0992 2575 3940 5154 6717 8902
1195 2674 3983 5213 6806 8965
1439 2762 4026 5285 6842 9056
1497 2823 4109 5544 6939 9259
1568 2906 4178 5728 7153 9569
1598 2907 4350 5729 7261 9586
1715 3268 4383 5813 7373 9659
1716 3319 4389 5904 7509 9808
1833 3372 4416 6016 7605 9896
1905 3491 4612 6103 7638 9942
1959 3560 4891 6251 7753
1992 3585 4901 6265 7909

ROSA SERIES Dr No:16
1st Prize Rs.100000/- 865376
2nd Prize Rs.7000/- 36299
3rd Prize Rs.3500/-
00379 09294 09684 24563 56744
66994 70091 76331 86398 93080
4th Prize Rs.200/-
0296 0442 0470 0856 1536
4182 5635 6735 7119 9220
5th Prize Rs.100/-
2496 3231 6271 6423 8021
8326 8332 8953 9269 9473
6th Prize Rs.50/-
0082 1375 2760 5154 6356 8041
0090 1494 2798 5183 6506 8080
0258 1666 2902 5257 6703 8094
0354 1692 3025 5286 6711 8372
0381 1738 3047 5379 7068 8433
0384 1933 3306 5457 7310 8740
0420 2048 3359 5517 7430 8773
0530 2074 3545 5524 7435 9157
0543 2222 3737 5648 7515 9225
0621 2309 4361 5712 7666 9292
0660 2502 4452 5781 7730 9428
0736 2539 4467 5860 7750 9494
0829 2558 4635 5899 7754 9716
0894 2614 4646 5976 7861 9936
0951 2641 4888 6128 7951 9974
0976 2671 5008 6234 7986
1328 2700 5088 6324 8038

DEAR SERIES Dr No:16
1st Prize Rs.100000/- 447423
2nd Prize Rs.7000/- 94776
3rd Prize Rs.3500/-
10632 18305 28046 30125 33636
38389 47368 63215 78261 87234
4th Prize Rs.200/-
0041 0074 0531 1197 2024
2197 7326 7381 9109 9399
5th Prize Rs.100/-
0077 2149 2455 3622 4528
5424 7355 7953 8767 9644
6th Prize Rs.50/-
0474 2006 3856 5473 7106 8545
0520 2085 3861 5602 7270 8614
0621 2257 3879 5672 7271 8837
0717 2354 4248 5919 7313 8844
0876 2421 4288 6049 7382 8858
0929 2751 4418 6101 7480 8904
0998 2844 4587 6116 7527 9257
1248 2848 4617 6261 7624 9496
1433 2933 4623 6326 7741 9558
1501 3021 4733 6489 7783 9630
1563 3169 4804 6653 8232 9649
1580 3276 4838 6661 8391 9651
1772 3339 4877 6772 8439 9713
1824 3480 4928 6795 8496 9822
1845 3539 4990 6854 8519 9950
1859 3708 5279 7005 8528
1995 3718 5468 7066 8541

THANGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 639537
2nd Prize Rs.7000/- 91855
3rd Prize Rs.3500/-
02969 35313 47256 57563 61480
69468 79806 80502 87701 93438
4th Prize Rs.200/-
2104 2192 2832 3274 3817
5474 5911 6110 7353 7396
5th Prize Rs.100/-
1246 2068 2216 2934 3122
3260 5689 6589 6802 6899
6th Prize Rs.50/-
0032 1588 3521 4788 5996 8235
0206 1784 3717 4818 6071 8603
0303 1956 3893 4861 6116 8631
0323 1962 3923 4863 6133 8648
0344 1982 3932 4959 6204 8744
0348 2064 4038 5009 6351 9077
0411 2318 4049 5217 6490 9102
0579 2784 4133 5270 6557 9179
0890 2883 4243 5351 6849 9354
0917 2895 4276 5369 6975 9535
1019 2915 4285 5489 7114 9571
1066 3190 4467 5508 7115 9729
1106 3202 4476 5767 7188 9857
1394 3276 4637 5768 7299 9930
1411 3413 4660 5869 7371 9979
1436 3455 4742 5930 7932
1457 3463 4770 5960 8023

## THE GOVERNMENT OF BODOLAND
Results of 17/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 126648
2nd Prize Rs.7000/- 83488
3rd Prize Rs.3500/-
08953 14367 19325 37576 43966
52383 78133 83915 94465 96433
4th Prize Rs.200/-
0772 1436 1611 2262 2802
5098 5158 6393 9597 9654
5th Prize Rs.100/-
1133 1634 1721 2367 4080
5275 5991 7703 8198 9565
6th Prize Rs.50/-
0109 1412 2729 4672 6958 8941
0231 1418 2876 4989 7083 8951
0307 1567 3089 5293 7242 8952
0390 1692 3092 5299 7496 9078
0500 1903 3125 5489 7724 9100
0533 1939 3227 5496 7759 9151
0605 1982 3509 5522 8005 9284
0622 2019 3628 5716 8023 9340
0720 2037 3738 5843 8329 9442
0783 2144 3951 5851 8356 9465
0961 2304 4038 5933 8446 9529
1031 2405 4106 6153 8599 9608
1066 2450 4107 6200 8617 9714
1138 2598 4204 6243 8637 9721
1202 2638 4403 6263 8652 9914
1287 2668 4655 6309 8729
1380 2692 4661 6550 8841

NALLANERAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 375259
2nd Prize Rs.7000/- 62037
3rd Prize Rs.3500/-
05520 13630 14679 19072 22254
28137 49160 55576 62913 82858
4th Prize Rs.200/-
0140 0259 1879 2328 6176
6473 7646 8084 8435 9163
5th Prize Rs.100/-
0387 1171 1851 1988 2234
3163 3667 6985 8442 8633
6th Prize Rs.50/-
0009 1805 3660 5436 7290 8400
0266 2026 3709 5450 7291 8595
0269 2079 3801 5492 7308 8684
0347 2212 3842 5496 7405 8754
0533 2232 3873 5523 7420 8783
0630 2392 4091 5738 7440 8886
1033 2433 4146 5858 7461 8987
1143 2580 4186 6043 7547 9052
1268 2793 4455 6057 7645 9274
1286 2834 4502 6196 7647 9450
1292 2837 4612 6249 7681 9642
1305 3002 4711 6349 7726 9806
1375 3371 4840 6534 8051 9907
1391 3401 4890 6566 8178 9938
1564 3434 4994 6588 8182 9960
1706 3529 5195 7192 8330
1802 3534 5433 7211 8347

KUMARAN SERIES Dr No:16
1st Prize Rs.100000/- 926305
2nd Prize Rs.7000/- 13913
3rd Prize Rs.3500/-
07862 09288 09949 12086 34916
50477 77220 81291 87812 99060
4th Prize Rs.200/-
1612 1978 2310 3077 3583
4934 6095 7404 7565 9823
5th Prize Rs.100/-
0119 0243 1425 2593 2854
4634 5081 5538 9785 9848
6th Prize Rs.50/-
0173 2158 3846 5142 6531 7995
0816 2206 3864 5188 6679 8019
0940 2214 4068 5259 6692 8073
1026 2416 4108 5362 6733 8187
1162 2430 4258 5388 6952 8688
1264 2498 4333 5393 6972 8725
1294 2953 4388 5397 6983 8945
1389 3039 4594 5711 7008 9038
1441 3065 4638 5751 7009 9040
1460 3233 4676 5852 7177 9043
1464 3249 4779 5946 7351 9054
1670 3398 4843 5987 7366 9382
1713 3420 4868 6091 7604 9400
1731 3510 4979 6203 7648 9587
1818 3577 5012 6216 7735 9948
1873 3596 5020 6237 7789
1980 3770 5075 6276 7991

VISHNU SERIES Dr No:16
1st Prize Rs.100000/- 768422
2nd Prize Rs.7000/- 00514
3rd Prize Rs.3500/-
17216 33048 37647 41738 43403
47318 48384 80290 90118 99102
4th Prize Rs.200/-
0488 1001 2401 3458 3965
4412 5564 8674 8714 9083
5th Prize Rs.100/-
0754 0763 1223 1589 1790
3550 3831 8429 8787 9116
6th Prize Rs.50/-
0159 1503 3062 4714 6613 8557
0273 1653 3263 4746 6718 8733
0325 1743 3358 4773 6918 8740
0328 1815 3360 5105 6999 8772
0573 1974 3608 5303 7075 9023
0688 1990 3819 5456 7282 9163
0690 2029 3828 5570 7417 9246
0870 2116 3938 5742 7446 9350
0929 2183 4035 5772 7489 9389
0974 2247 4060 5779 7700 9414
0975 2370 4107 5812 7740 9434
1073 2469 4268 5954 8265 9763
1100 2634 4313 5995 8283 9951
1105 2683 4411 6265 8405 9988
1201 2685 4449 6350 8414 9992
1347 2736 4551 6458 8471
1478 2992 4632 6548 8551

SWARNALAXMI SERIES Dr No:16
1st Prize Rs.100000/- 173243
2nd Prize Rs.7000/- 95534
3rd Prize Rs.3500/-
16999 27191 27749 38343 49326
51130 62335 73681 84815 95293
4th Prize Rs.200/-
0477 0551 2613 3811 5357
7137 8195 8592 8995 9276
5th Prize Rs.100/-
0904 3781 4961 5147 6624
6721 6907 7171 8374 9349
6th Prize Rs.50/-
0145 1824 3942 6297 7232 8368
0318 1893 4465 6352 7268 8388
0474 2029 4550 6449 7270 8425
0487 2053 4570 6519 7290 9013
0594 2113 4684 6582 7541 9027
0763 2578 4765 6597 7640 9145
0771 2593 5317 6629 7695 9236
0826 2625 5358 6645 7703 9328
0970 2682 5497 6656 7779 9336
1135 2792 5613 6659 7820 9508
1233 3006 5761 6700 7971 9510
1280 3051 5792 6719 8102 9545
1305 3335 5873 6722 8114 9612
1411 3461 5977 6891 8146 9775
1417 3470 6020 6926 8147 9796
1714 3474 6030 6971 8238
1764 3616 6274 7200 8311

LION SERIES Dr No:16
1st Prize Rs.100000/- 859321
2nd Prize Rs.7000/- 83785
3rd Prize Rs.3500/-
15122 15771 26396 37542 48600
48904 59745 61506 72241 72886
4th Prize Rs.200/-
2127 2463 3975 5484 6688
7484 7815 8339 8790 9001
5th Prize Rs.100/-
0830 1580 2059 3750 3775
3985 4664 6277 6285 6449
6th Prize Rs.50/-
0034 1881 3520 5107 7108 8400
0203 2103 3782 5123 7145 8405
0355 2193 3784 5379 7168 8679
0450 2325 3871 5477 7194 8873
0576 2397 3877 5597 7255 9071
0730 2441 3885 5707 7329 9156
0774 2481 3896 5750 7753 9176
0805 2593 3952 5917 7809 9178
0883 2707 4212 5970 7908 9444
0948 2905 4242 6040 8011 9535
1053 2907 4392 6094 8092 9578
1177 2968 4582 6119 8168 9611
1248 3072 4612 6139 8172 9703
1475 3100 4677 6169 8248 9786
1637 3309 4763 6264 8312 9875
1668 3387 4962 6350 8322
1820 3466 4995 7044 8369

## వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి
### డి.సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. హైందవ ధర్మాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ చదివి అర్థం చేసుకోవలసిన ఇతిహాసం రామాయణం, మన ఆదికావ్యంగా నిలిచిన రామాయణాన్ని సంస్కృతంలో రచించి భారతావనికి అందించిన మహనీయుడు వాల్మీకి. త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడి జీవితాన్ని పరిపాలనను కళ్లకు కట్టే రామాయణం ప్రజలకు నైతిక వర్తనను వెల్లడిస్తుంది. ధర్మాన్ని అనుసరించి ఎలా జీవించాలో దిశానిర్దేశం చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ వాల్మికి ఋషి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోంది. రామాయణ మహా కావ్యాన్ని మానవాళికి అందించిన వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. వేటగాడైన రత్నాకరుడు తారక మంత్రోపతదేశం పొంది వాల్మీకిగా మారి రామాయణ కావ్యాన్ని రచించిన క్రమాన్ని తెలుసుకొంటే ఆధ్యాత్మిక జ్ఞానం విలువ తెలుస్తుంది. నేడు వాల్మీకి జయంతి సందర్భంగా దైవ చింతన కలిగే ప్రతి ఒక్కరికీ వాల్మీకిని ఆరాధించేవారందికీ డి.సిఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు.

# ముంచెత్తిన సముద్రం

>> దోళనలకు గురయ్యారు. ఉప్పాడ, సూరాడపేట, మాయాపట్నం, జగ్గరాజుపేట, కోనపలపపేట గ్రామాల్లోకి సముద్రం ముంచుకుని వచ్చింది. వందలాది ఇళ్లలో సముద్రం నీరు చేరడంతో మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

అర్ధరాత్రి నుంచి తీరప్రాంతాల్లో నివసించే ప్రజలు ప్రాణాలు అరచేతిలో పట్టుకుని భయాందోళనలకు గురయ్యారు. ముఖ్యంగా కోనసీమ జిల్లాలో సముద్రం కిలోమీటరు నుంచి అరకిలోమీటరు వరకు ముందుకు వచ్చింది. మలికిపురం, కేశవదాసుపాలెం, చింతలమమోరి, కేసనపల్లి, తూర్పుప్రాంతం, గొల్లపాలెం. పడమటిపాలెం ప్రాంతాల్లో సముద్రపునీరు మోకాలి లోతు ప్రవహించింది. పౌర్ణమి నాడు సహజంగానే సముద్రం కొంతముందుకువస్తుంది. అయితే దీనికి అల్పపీడనం తోడుకావడంతో సముద్రం మరింత అల్లకల్లోలంగా మారింది.

ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గంలో అల్పపీడన ప్రభావం ఎక్కువగా కనిపించింది. వెలిగండ్ల, చంద్రశేఖరపురం మండలాల్లో వేలాది ఎకరాల పంట దెబ్బతినింది. సముద్రపునీరు పంటపొలాల్లోకి దూసుకురావడంతో ఇసుక మేటలు వేశాయి. కడప జిల్లాలో కుందూనది గతంలో ఎన్నడూ లేనంతగా ఉధృతంగా ప్రవహించింది. దీనితో అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అనేక ప్రాంతాల్లోల ఇళ్లు శిధిలమయ్యాయి. కొన్ని చోట్ల మిద్దెలు కూలి ప్రజలు నిరాశ్రయులయ్యారు. కడప జిల్లాలో అనేక ప్రాంతాలు జలమయం అయ్యాయి. తిరుపతి జిల్లా నాయుడుపేటలో వరినారుమళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. పెన్నానదికి భారీగా వర్షం నీరు చేరడంతో పొంగి ప్రవహించింది. సిద్ధవటం వద్ద పెన్నానది ఉధృతంగా ప్రవహిస్తోంది. కావలి డివిజన్‌లో భారీవర్షాలు నమోదు అయ్యాయి. జలదంకిలో ఏకంగా 38 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. జిల్లాలోని ఆత్మకూరు. నెల్లూరు పట్టణంలో భారీ వర్షాలు కురిసాయి. ప్రకాశం జిల్లాలో బుధవారం మధ్యాహ్నం ప్రారంభమైన వర్షం ఎడతెరిపిలేకుండా గురువారం మధ్యాహ్నం వరకు కురిసింది. కుండపోత వర్షంతో అనేక ప్రాంతాలు జలమయం అయ్యాయి.

తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి. ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, కడప, అనంతపురం జిల్లాల్లో కుండపోతగా వర్షం కురిసింది. స్థానికంగా పాఠశాలలను సెలవు ప్రకటించారు. జిల్లా రెవెన్యూ అధికారులు ప్రజలను అప్రమత్తం చేసి సహాయక చర్యలు చేపట్టారు. అయిదు జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటుచేసి జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమీక్షించారు.

ముఖ్యంగా తీరప్రాంత గ్రామాల్లో నష్టం ఎక్కువగా జరిగింది. ప్రకాశం జిల్లాలో సముద్రతీర ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా ఆంక్షలు విధించారు. కాకినాడలో ఉప్పాడ, వాకలపూడి, వాకలతిప్ప, కొత్తపల్లి తదితర ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అనంతపురం జిల్లాలో ఎడతెరిపిలేకుండా పడిన వర్షాలకు ఉరవకొండ, వివపనకల్లు మండలాల్లో మిరవ, కంది, జొన్న, వరి పంటలు దెబ్బతిన్నాయి. చిత్రావతి నది పరవళ్లు తొక్కుతూ ప్రవహించింది. నదీపరివాహక ప్రాంతాల ప్రజలను రెవెన్యూ అధికారులు అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్ని జిల్లాల కలెక్టర్లలతో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు కావలసిన ఆహారపదార్థాలను, మంచినీటి అందించాలని ఆదేశించారు.

## వారం - వర్జ్యం

తేది : 18-10-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
పాడ్యమి మ.1.16
అశ్వని మ.1.26
వర్జ్యం:ఉ.9.55-11.19 (2)రా.9.58-11.23
దు.ఉ.8.30-9.17, (2) మ.12.24-1.11
శుభసమయం:ఉ.9.00-9.30,సా.5.30-6.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

- **మేషం :** రాజకీయ, కళారంగాల వారికి ప్రభుత్వరంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.
- **వృషభం :** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. శ్రమకు తగిన ఫలితం అందుతుంది.
- **మిథునం:** భూముల విషయాలలో నెలకొన్న వివాదాలు కొంతవరకు పరిష్కరించుకొంటారు.
- **కర్కాటకం :** ఆరోగ్యం, వాహనాల విషయాలలో మెలకువ పాటించండి. ఆర్థిక పరిస్థితి కొంతవరకు మెరుగుపడుతుంది.
- **సింహం:** పనులు సాఫీగా సాగుతాయి. ఇంటా బయటా అనుకూలంగా వుండును.
- **కన్య :** పరిశోధనలు, సాంకేతిక విషయాలపై ఆసక్తి చూపుతారు. కొత్త కార్యక్రమాలు అప్రయత్నంగా పూర్తికాగలవు.
- **తుల :** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. సంఘంలో గౌరవం పొందుతారు. నూతన విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు.
- **వృశ్చికం:** జీవిత భాగస్వామి నుండి ఆస్తి లాభం పొందుతారు. వృత్తి వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు.
- **ధనుస్సు:** దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుతాయి. రాజకీయ, పారి శ్రామిక రంగాలలోని వారికి అన్ని విధాలా అనుకూలం.
- **మకరం:** వివాదాలకు చాలా దూరంగా వుండటం అన్నివిధాలా మంచిది. సంతానం నుండి కీలక సమాచారం అందుకొంటారు.
- **కుంభం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో నిదానం అవసరం. ఆర్థిక పరిస్థితి గందరగోళంగా ఉంటుంది.
- **మీనం :**బంధువులతో అకారణంగా విరోధాలు ఏర్పడవచ్చు. ఇంటా బయటా సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రభుత్వం ప్రకటిస్తున్న పాలసీలకు బ్యాంకర్ల సహకారం అవసరం : మంత్రి అచ్చెన్నాయుడు



విజయవాడ, అక్టోబరు 17, ప్రభాత వార్తప్రతినిధి: అమరావతిలోని సచివాలయం 5వ బ్లాక్ లో రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. మంత్రి అచ్చెన్నాయుడు అధ్యక్షతన ఈ ఎస్ఎల్బీసీ భేటీ కొనసాగింది ఈ సమావేశానికి రాష్ట్ర స్థాయి బ్యాంకర్లు, నాబార్డు అధికారులతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు, డ్వాక్రా సంఘాలకు సహా వివిధ వర్గాలకు బ్యాంకర్లు అందించాల్సిన రుణాలపై సమీక్షించారు. ఇక ప్రభుత్వం ప్రకటిస్తున్న పాలసీలకు బ్యాంకర్ల సహకారం అవసరమని మంత్రి చెప్పుకొచ్చారు. ముద్ర పిఎంజిపి వ్యవసాయం పారిశ్రామిక రుణాలపై ప్రధానంగా చర్చించారు. ఇక కౌలు రైతులకు రుణాల మంజూరులో కృషి చేయాలనే కోణంలో సమీక్ష నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో రాయితీ రుణాల మంజూరుపై చర్చించారు. కౌలు రైతుల రుణాలపై ప్రత్యేకంగా డిస్కషన్ చేశారు. ఇక తూర్పు గోదావరి జిల్లాలో అత్యధికంగా కౌలు రైతులు ఉన్నారని అధికారులు చెప్పుకొచ్చారు. సిబిల్ స్కోరును ప్రత్యేకంగా చర్చించకుండా రుణాలు మంజూరు చేయాలని కోరారు. వచ్చే 15 రోజుల్లో రుణాల మంజూరుపై ఒక నిర్ణయం తీసుకుంటామని ఎస్ఎల్బిసి లీడ్ బ్యాంక్ గా ఉన్న యూనియన్ బ్యాంక్ జీఎం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ 228 వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశానికి ప్రత్యేకత ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్ని అవకాశాలు ఉన్నాయి. గత ప్రభుత్వం వ్యవస్థలను చిన్నాభిన్నం చేసి అర్థిక వ్యవస్థని నాశనం చేసిందని ఆరోపించారు. గత ఐదేళ్లలో ఆగిపోయిన సంక్షేమం ఆర్థిక వ్యవస్థని గాడిలో పెట్టడమే మా ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నామని ఆయన వెల్లడించారు. సుదీర్ఘమైన తీర ప్రాంతం కష్టపడి పని చేసే యువత ఏపీకి ఉన్న అదృష్టం ప్రధాని అత్యంత అద్భుతమైన స్కీంలు పెట్టి బ్యాంకులకు టార్గెట్లు ఇస్తున్నారు. బ్యాంకులు టార్గెట్లు పూర్తి చేకుండా ఇలా సమావేశాలు పెట్టుకోవడమే సరిపోతుంది. ఒక కో ఆర్డినేషన్ కమిటీ వేసి కనుక్కుంటున్నా ఇంకా ఏదీ ముందుకు వెళ్ళడం లేదని అచ్చెన్నాయుడు అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యదర్శి బి. రాజశేఖర్, ఫైనాన్షియల్ సర్వీసెస్ శాఖా కార్యదర్శి నాగరాజు మద్దిరాల, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ రాష్ట్ర శ్థాయి బ్యాంకర్ల కన్వీనర్ సివియన్ భాస్కరరావు నబార్డ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ , జి ఎస్ రావత్, సిడ్బి సిఎండి మనోజ్ మిక్తల్, ఎస్ఎల్బిసి కోఆర్డినేటర్ రాజబాబు, చేనేత జౌళిశాఖ ముఖ్యకార్యదర్శి సునీత, పరిశ్రమల వాణిజ్య శాఖ కార్యదర్శి యువరాజ్, ఆర్థిక శాఖా కార్యదర్శి జానకి, అదనపు కార్యదర్శి నివాస్ తదితరులు పాల్గొన్నారు.



## వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి: ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి: వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. హైందవ ధర్మాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరై చదివి అర్థం చేసుకోవలసిన ఇతిహాసం రామాయణం, మన ఆదికావ్యంగా నిలిచిన రామాయణాన్ని సంస్కృతంలో రచించి భారతావనికి అందించిన మహనీయుడు వాల్మికి. త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడి జీవితాన్ని పరిపాలనను కళ్ళకు కట్టే రామాయణం ప్రజలకు నైతిక వర్తనను వెల్లడిస్తుంది. ధర్మాన్ని అనుసరించి ఎలా జీవించాలో దిశానిర్దేశం చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ వాల్మికి ఋషి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోంది. రామాయణ మహా కావ్యాన్ని మానవాళికి అందించిన వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరై తెలుసుకోవాలి. వేట గాడైన రత్నాకరుడు తారక మంత్రోపతదేశం పొంది వాల్మికిగా మారి రామాయణ కావ్యాన్ని రచించిన క్రమాన్ని తెలుసుకొంటే ఆధ్యాత్మిక జ్ఞానం విలువ తెలుస్తుంది. నేడ వాల్మీకి జయంతి సందర్భంగా దైవ చింతన కలిగే ప్రతి ఒక్కరికీ వాల్మికిని ఆరాధించేవారందికీ శుభాకాంక్షలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.

## ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్ పాలసీని ప్రకటించిన ప్రభుత్వం

విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్ పాలసీని ప్రకటించింది. ఈ విధానాన్ని అనుసరించి, ఆహార శుద్ది రంగంలో రూ.30 వేల కోట్ల పెట్టుబడులు ఇస్తున్నట్లు ప్రకటించింది. కొత్తగా మూడు లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్ పాలసీని ప్రకటించింది. స్థానిక ఆహార ఉత్పత్తులకు విలువ జోడింపు ఉత్పత్తి-మార్కెట్ అనుసంధానంపై దృష్టి సారించే విధంగా సమగ్ర విధానాన్ని విడుదల చేసింది పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం ఆర్గానిక్ సర్టిఫికేషన్ వ్యర్థాల ప్రాసెసింగ్ ఉత్పత్తులకు విలువ జోడింపు శీతల గడ్డింగులు, ల్యాబ్‌లకు ప్రోత్సాహకాలు అందించ నున్నట్లు పేర్కొంది. ఈ దిశగా రూ.250 కోట్ల కార్పస్ నిధిని ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది.

# తిరుమల సమాచారం

## హిమగిరులుగా ఏడుకొండలు

### - పొంగమంచులో వెంకన్న ఆలయం

తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి: శేషాచలంకొండల్లోని సప్తగిరులపై సహజంగానే భిన్న వాతావరణం కనిపిస్తుంది. వేసవి కాలంలోనూ కొంత చల్లదనంతో ఉంటుంది. అలాంటిది గత మూడురోజులుగా కురిసిన తుఫాన్ భారీ వర్షాలకు తోడు మారిన పూర్తి వాతావరణంలో సప్తగిరులు మంచుతో కప్పేస్తున్నాయి. గురువారం తెల్లవారుజామున 2 గంటల నుండి ఉదయం 7గంటల వరకు తిరుమల ఆలయం, పరిసరాలు, జిఎన్‌సి టోల్‌గేట్,దేవుని ఆలయం పూర్తిగా మంచుతో కప్పేసింది. ఆలయంలోపల మహాద్వారం ప్రవేశద్వారం, ధ్వజస్తంభం ఆవరణ పూర్తిగా మంచుతెరలు అలముకున్నాయి. దగ్గరగా వస్తేగానీ కనిపించలేని పరిస్థితి. ఘొత్తంమీద ఊటీ, కొడైకెనాల్, హార్సిలీ హిల్స్‌లో చలి కాలంలో మంచుతో కప్పేసినట్లు తిరుమలలో ఉందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## గరుడునిపై మలయప్పఅభయం



తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి: నిండుపున్నమివేళ గురువారం రాత్రి ఏడుకొండలవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి భక్తులకు గరుడునిపై కటాక్షించాడు. పౌర్ణమిఘడియలు సందర్భంగా రాత్రి 7గంటలకు వాహనమండపం వద్దగరుడునిపై కొలువుదీరిన స్వామివారికి ఆలయ అర్చకులు కర్పూరహారతులిచ్చారు. అనంతరం భక్తుల గోవిందనామస్మరణల మధ్య గరుడవాహనం ఆలయ మాఢవీధుల్లో కదిలింది. ఈనెలలో బ్రహ్మోత్సవాల పురస్కరించుకుని 8వతేదీ రాత్రి విశేష గరుడసేవ జరగ్గా మళ్ళీ గురువారం పున్నమివేళ ఈ వాహనంపై దేవదేవుడు భక్తులను అభయమిచ్చాడు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ భాస్కర్, సివిఎస్ఒ శ్రీధర్, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, విఎస్ఒలు ఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్ర, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో కూలిన గుడిసెలు: పారుతున్న కలుజులు

## శ్రీకాళహస్తిలో డివిజన్‌లో రోడ్లన్ని అస్తవ్యస్తం- పరిశీలించిన కలెక్టర్

శ్రీకాళహస్తి,అక్టోబర్ 17 ప్రభాతవార్త శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్‌లో మూడు రోజుల పాటు కురిసిన వర్షాలతో ప్రజా జీవనం స్థంభించింది. గురువారం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వరన్ నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి మండలం, ఏర్పేడు మండలంలో విస్తృతంగా పర్యటించి జనజీవనంలో ఏర్పడ్డ అవాంతరాలను వ్యక్తిగతంగా పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సాగునీటి వనరులపై ప్రత్యేక దృష్టి సారించారు. తొండమనాడు చెరువు కలుజు పారుతుండటంతో పరిస్థితిని పరిశీలించారు. ఏడు గ్రామాలకు ఈ చెరువు ద్వారా సాగునీటి సదుపాయం కల్పిస్తున్నారు. ఈ ప్రాంతంలో అక్టోబర్ నెల సాధారణ సగటు వర్షపాతం 229 మి.మీలు కాగా బుధవారం సాయంత్రం వరకు అందిన సమాచారం మేరకు 238 మి.మీల వర్షపాతం నమోదైంది. ఒక్కరోజులోనే 152 మి.మీల వర్షపాతం నమోదైంది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తిలో సాధారణ సగటు వర్షపాతం కన్నా 9 మి.మిలు అధికంగా నయోదైంది. అలాగే ఏర్పేడులో సాధారణ సగటు వర్షపాతం 212.4 మీ.మిలు కాగా 252 మి.మీలు, తొట్టంబేడు మండలంలో సాధారణ సగటు వర్షపాతం 223.9 మి.మీలు కాగా 208 మి.మీలు రేణిగుంట సాధారణ సగటు వర్షపాతం 167.3 మి.మీలు కాగా 183 మి.మీలు నమోదైంది. అంటే అక్టోబర్ సాధరణ సగటు వర్షపాతం కన్నా అధికంగా నమోదైంది. శ్రీకాళహస్తి నియోజక వర్గంలో అల్పపీడనంతో కురిసిన వర్షాల్లో ఒక్క రోజు ఏర్పేడు మండలంలో అత్యధికంగా 98 మి.మీలు వర్షపాతం నమోదైంది. మండలంలోని కందాడు పంచాయతీలోని చిన్నప్పగుంట గిరిజన కాలనీలో పర్యటించారు. ఇక్కడ కూలి గుడిసెలు, నేలకొరిగిన మట్టి ఇళ్ళును గమనించిన కలెక్టర్ వెంకటే శ్వరన్ చలించారు. ఈ గిరిజనులకు ఎందుకు ఇంకా పక్కా ఇళ్ళు నిర్మించలేదని ప్రశ్నించారు. ఈ కాలనీలో జి.గంగమ్మ, చంద్రమ్మ, ఎం.చెంచమ్మ, మట్టి మిద్దెలు కూలిపోవటాన్ని గుర్తించారు. అక్కడ గిరిజనుల పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్ పేదలతో ఆప్యాయంగా మాట్లాడుతూ ఇంకెంత కాలం మీరు ఇలా కూలిపోయే గుడిసెల్లో నివాసముంటారు?నేను మీకు ఎన్‌టిఆర్ హౌసింగ్ కింద ఇళ్ళు నిర్మించి ఇస్తాము. బాధితులు అందరూ చక్కగా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గిరిజన కాలనీ వాసులు మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నామని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. జేజేఎం పథకంలో రక్షిత మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ మేరకు ఆర్‌డబ్ల్యు ఎస్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అంగన్‌వాడి కేంద్రానికి రన్నింగ్ వాటర్ కావాలని కోరారు. గిరిజనుల కాలనీ వాసులకు ఇచ్చిన హామీని 'దీపావళి' శుభసమయంలో ప్రారంభించాలని కలెక్టర్ హౌసింగ్ అధికారులకు సూచించారు. ఇక్కడ అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కాగృహాలు,పట్టాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు తహశీల్దార్ భార్గవి, ఎంపిడిఓ సౌభాగ్యం పాల్గొన్నారు.



గిరిజన కాలనీ వాసులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వరన్



## వైఎస్సార్సీ నేతలతో మాజీ సిఎం జగన్ సమావేశం

విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో నిరంకుశ రాజ్యాంగం దుష్ట చర్యలను సహించమని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పష్టం చేసారు. కుట్రలు, కుయుక్తులతో తమను, పార్టీని అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తే తీవ్ర స్థాయిలో మూల్యం చెల్లించాల్సిందేనన్నారు. తాడేపల్లిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు పార్టీ నేతలతో సమావేశం అయ్యారు. ఆయఆపార్టీ జిల్లాల అధ్యక్షులు అనుబంధ సంఘాల నేతలు హాజరయ్యారు. పార్టీ నేతలు,కార్యకర్తలపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. ఎవ్వరు ఇందుకు భయపడవద్దని,తగిన రీతిలో బదులిద్దామన్నారు. మీకు అండగా నేను నిలుస్తానన్నారు. త్వరలోనే ప్రజల మధ్యకు వస్తాను. చంద్రబాబు విష్ప్రచారాన్ని, ప్రభుత్వ దురాగతాలను గట్టిగానే తిప్పి కోడదామన్నారు.. ఈ సమావేశంలో పార్టీ పూర్తి స్థాయి కార్యవర్గాల ఏర్పాటు సహా పలు అంశాలపై చర్చించారు.. బూత్ లెవల్‌లో పార్టీ కేడార్‌ను చైతన్యవంతులను చేసేలా చర్యలు తీసు కోంటున్నట్లు తెలిపారు. త్వరలోనే నియోజక వర్గాల వారీచారు.. ఇక పార్టీ భవిష్యత్ కార్యాచరణపై వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి తగిన ప్రణాళికను రూపొందిస్తున్నట్లు వివరించారు.. ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోయేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# శాంతించిన వరుణుడు - తిరుమలకు తప్పిన తుఫాన్ ముప్పు



తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి: బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావం మూడు రోజులు తిరుపతిజిల్లాతోబాటు తిరుమలను వణికించింది. బుధవారం సాయంత్రానికి తిరుపతి,తిరుమల, శ్రీకాళహస్తి, పుత్తూరు, చంద్రగిరి ప్రాంతాల్లో వాయుగుండం ప్రభావం తగ్గుముఖం పట్టింది, గురువారం ఉదయం తడ సమీపంలో వాయుగుండం తీరం దాటినా శాంతించింది. దీంతో ఊహించినపరిస్థితులకంటే భిన్నంగా వరుణుడు కరుణించాడు. గురువారం ఉదయం 6గంటలకు సూర్యుడు కనిపించడంతో తిరుమల,తిరుపతివాసులు కొంత సంతోషం చెందారు. గత మూడురోజులు అల్పపీడనం ప్రభావంతో వరదలతో అతలాకుతలమైన జనజీవనం గురువారం ఉదయం నుండి కొంత మెల్లగా తేరుకుని పరిస్థితులు చక్కదిద్దుకున్నారు. మరీ తిరుమలను వణికించిన వరదలు గురువారం ఉదయానికి పూర్తిగా చినుకులేకుండా పోయింది. దీంతో తిరుమల ఘాట్‌రోడ్లు కూడా శుభ్రంగా మారాయి. వాహనాలు తిరుమలకు సాఫీగా సాగాయి. ఎక్కడా ఎటువంటి అంతరాయం కలగలేదు. శేషాచలం కొండల్లో దట్టమైన అటవీ ప్రాంతం మధ్యలో ఘాట్ రోడ్లు ఉన్నాయి. మూడు రోజులు బలమైన వర్షాలు కురిస్తే ఘాట్‌లో కొండ చరియలు విరిగిపడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం కూడా రెండోఘాట్‌లో పెద్దపెద్ద బండరాళ్లు జారిపడ్డాయి. వీటిని తొలగించినా భక్తుల్లో భయం తోలగలేదు. గురువారం ఉదయానికి వరదలు పూర్తిగా శాంతించడంతో ప్రస్తుత పరిస్థితుల్లో ఘాట్‌లో భక్తుల భద్రతపై టిటిడి అధికారులు మరింత దృష్టి సారించారు. తిరుమలకు చేరుకునే రెండో ఘాట్‌లో చాలావరకు ప్రమాదకర మలు పులు, పూర్తిగా కొండచరియలు జారిపడే అవకాశం ఉంది. గత మూడురోజులు తిరుమలలో 103మిల్లీమీటర్లు వర్షపాతంనమోదైంది. భారీ వరదలు రావడంతో వరదనీటి ఉదృతికి తిరుమలకొండలపై నుంచి వరదనీరు ప్రవాహానికి మట్టికొట్టుకువచ్చి బండరాళ్ళు పడేసూచనలు ఉన్నాయి. తిరుమలకు తుఫాన్‌ముప్పు తప్పింది.

## ప్రజాదర్బార్‌కు వచ్చే సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి :మంత్రి నారా లోకేష్



మంగళగిరి,అక్టోబర్ 17,ప్రభాతవార్త : ప్రజాదర్బార్‌కు వచ్చే సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ సిబ్బందిని ఆదేశించారు. ఆయా సమస్యలను సంబంధిత శాఖలకు పంపడంతోపాటు పరిష్కారం అయ్యేంతవరకు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేష్ 43వ రోజు ప్రజాదర్బార్‌కు మంగళగిరితోపాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. తమ సమస్యలను ఏకరవు పెట్టారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న తన ఏకైక కుమారుడిని తోటి డ్రైవర్లు కలసి హత్య చేశారని, విచారించి నిందితులను శిక్షించాలని ఉండవల్లికి చెందిన ఏపూరి వెంకట రమణ విజ్ఞప్తి చేశారు. డిగ్రీ చదివిన తన దివ్యాంగ కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని గుంటూరు శ్రీ నగర్‌కు చెందిన బొంతల శ్రీనివాసరావు కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని గుంటూరు జిల్లా మందడంకు చెందిన పిల్లపాగ రోశమ్మ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## సెక్రటేరియట్‌లో అందుబాటులో గుండెపోటు నివారణ ఇంజక్షన్లు

విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్ర సచివాలయం సివిల్ డిస్పెన్సరీలో గుండెపోటు నివారణ ఇంజక్షన్ టెనెక్టెప్లేస్ అందు బాటులో ఉందని, అత్యవసర సమయాల్లో ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.హదస్సా ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ నెల 10వ తేదీన అదనపు ఎస్పీ బి.సాంబయ్య తీవ్రమైన గెండెపటుతో తమ డిస్పెన్సరీకి రాగా వెంటనే ఆయనకు టెనెక్టెప్లేస్ ఇంజక్షన్ ఇచ్చి, స్టెబిలైజ్ చేసి ప్రాణాలను కాపాడటం జరిగిందని ఆమె తెలిపారు. సెక్రటేరియట్ 108 వాహనంలో గుంటూరు గవర్నమెంట్ ఆసు పత్రికి తదుపరి వైద్యసేవలకై వెంటనే తరలించడం జరి గిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్, వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శులు హెల్త్ డైరెక్టర్లు ఉన్నారు.

# టిడిపి కార్యాలయంపై దాడి కేసు

## విచారణకు హాజరైన సజ్జల రామకృష్ణారెడ్డి



విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి: వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి మంగళగిరి పోలీస్‌స్టేషన్ విచారణకు హాజరయ్యారు. తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో విచారించాలని మంగళగిరి పోలీసులు నోటీసులు జారీ చేయడంతో ఆయన ఇవాళ విచరాణకు హాజరయ్యారు. సజ్జల వెంట న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి మాజీ మంత్రి మేరుగ నాగార్జున తదితరులు ఉన్నారు. సజ్జలతో పాటు విచారణాదికారి వద్దకు తనను కూడా అనుమతించాలని పొన్నవోలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వేలు చూపించి మరీ పోలీసులను బెదిరించారు. అయితే విచారణ సమయంలో న్యాయవాదులను పోలీసులు అనుమతించలేదు. దీనికి కోర్టు అనుమతి తప్పనిసరి అని ప్రస్తుతం విచారణకు సజ్జలను మాత్రమే అనుమతిస్తామని స్పష్టం చేశారు. దీంతో సజ్జల ఒక్కరే పోలీస్ స్టేషన్‌లోకి వెళ్లారు. మంగళగిరి డీఎస్పీ మురళీకృష్ణ గ్రామీణ సీఐ శ్రీనివాసరావు విచారించారు. తమపై రెడ్‌బుక్ రాజకీయం చేయడం సాధ్యం కాదన్నారు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సరికాదన్నారు.


ఫారం నెం-14 (రెగ్యులేషన్-33(2) చూడుము)

భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-I వారి కార్యాలయం
31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020

డిమాండ్ నోటీసు

(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టం 1961లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2 ప్రకారం)

ఆర్‌సి/93/2020 తేది.10.09.2024

బ్యాంక్ ఆఫ్ బరోడా, గాజువాక బ్రాంచ్, అప్పల నరసయ్య కాలనీ, విశాఖపట్నం
వర్సస్
శ్రీమతి గంట్యాడ అప్పల నరసమ్మ & వేరొకరు

టు
(సిడి-2) శ్రీ గంధం సోమేశ్వరరావు, తండ్రి : జి. సత్యనారాయణ, డి.నెం. 12-181/4, బి.సి. కాలనీ, జంగాల వీధి, అగనంపూడి పోస్ట్, గాజువాక, విశాఖపట్నం - 530046.

1. గౌరవనీయులైన ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు ఓ.ఎ.నెం.760/2019లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి రూ.20,11,226.50 పై (అక్షరాల ఇరవై లక్షల పదకొండు వేల రెండు వందల ఇరవై ఆరు రూపాయల యాభై పైసలు మాత్రమే) + పెండెంటలైట్ & భవిష్య వడ్డీ @ 8.85% చొప్పున నెలవారీ వడ్డీ మరియు ఖర్చుతో కలిపి తేది:27-07-2019 నుండి నెలవారీ వడ్డీలు మరియు ఖర్చులు మీరు చెల్లించవలెను. (ఉమ్మడిగా మరియు విడిగా/పూర్తిగా/కొంతమేర)
2. నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 మరియు దాని క్రింద వున్న నిబంధనల ప్రకారం ఋణాల రికవరీని రికవరీ చేయాలి.
3. తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించవలసిందిగా మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు
4. తదుపరి విచారణల కోసం దిగువ సంతకం చేసిన వారి ముందు తేది: 06-11-2024 ఉదయం 10.30 గం॥లకు హాజరు కావాలని మిమ్మల్ని ఇందుమూలంగా ఆదేశించాము.
5. పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది.
ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ;
బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికెట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.
6. దిగువ పునరుత్పత్తి చేయబడిన ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 16పై దృష్టి సారించబడినది.
16(1) రూల్ 2 ప్రకారం డిఫాల్టర్‌పై నోటీసు అందజేయబడినప్పుడు, డిఫాల్టర్ లేదా ఆసక్తి ఉన్న అతని ప్రతినిధి రికవరీ అనుమతితో ఆశించే అతనికి సంబంధించిన ఏదైనా ఆస్తిని తనఖా పెట్టడానికి, ఛార్జ్ చేయడానికి, లీజుకు ఇవ్వడానికి లేదా డీల్ చేయడానికి సమర్థుడు కాదు. అధికారి, లేదా ఏదైనా సివిల్ కోర్టు డబ్బు చెల్లింపు కోసం డిక్రీని అమలు చేయడంలో అటువంటి ఆస్తికి వ్యతిరేకంగా ఎటువంటి ప్రక్రియలను జారీ చేయదు.
16(2) ఈ షెడ్యూల్ ప్రకారం అటాచ్‌మెంట్ చేయబడినప్పుడు, అటాచ్ చేసిన ఆస్తి యొక్క ఏదైనా ప్రైవేట్ బదిలీ లేదా డెలివరీ లేదా అందులో ఏదైనా వడ్డీ మరియు అటువంటి అటాచ్‌మెంట్‌కు విరుద్ధంగా ఏదైనా రుణం, డివిడెండ్ లేదా ఇతర డబ్బులను డిఫాల్టర్‌కు చెల్లించడం చెల్లదు. అటాచ్‌మెంట్ కింద అమలు చేయగల అన్ని క్లెయిమ్‌లకు వ్యతిరేకంగా.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్, విశాఖపట్నం ముద్రికతో 10వ రోజు సెప్టెంబరు 2024న జారీచేయబడినది).

సం/- (అవసరాల అనిల్)
రికవరీ ఆఫీసర్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

ఫారం నెం-14 (రెగ్యులేషన్-33(2) చూడుము)

భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-I వారి కార్యాలయం
31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020

డిమాండ్ నోటీసు

(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టం 1961లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2 ప్రకారం)

ఆర్‌సి/91/2020 తేది.10.09.2024

బ్యాంక్ ఆఫ్ బరోడా, అనకాపల్లి బ్రాంచ్, అనకాపల్లి జిల్లా
వర్సస్
శ్రీమతి ఎస్. వెంకట దుర్గ

టు
(సిడి-1) శ్రీమతి ఎస్. వెంకటదుర్గ, భర్త : ఎస్. గంగాధర ప్రసాద్, డి.నెం.11-216/1, వినాటయ ఎన్‌క్లేవ్, చందనపురి కాలనీ, పోస్ట్ ఆఫీస్ దగ్గర, ప్రహ్లాదపురం, గోపాలపట్నం (రూరల్), విశాఖపట్నం - 530027.

1. గౌరవనీయులైన ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు ఓ.ఎ.నెం.754/2019లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి రూ.21,83,699/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల ఎనభై మూడు వేల ఆరు వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + పెండెంటలైట్ & భవిష్య వడ్డీ @ 10.25% చొప్పున నెలవారీ వడ్డీ మరియు ఖర్చుతో కలిపి తేది:27-07-2019 నుండి నెలవారీ వడ్డీలు మరియు ఖర్చులు మీరు చెల్లించవలెను. (ఉమ్మడిగా మరియు విడిగా/పూర్తిగా/కొంతమేర)
2. నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 మరియు దాని క్రింద వున్న నిబంధనల ప్రకారం ఋణాల రికవరీని రికవరీ చేయాలి.
3. తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించవలసిందిగా మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు
4. తదుపరి విచారణల కోసం దిగువ సంతకం చేసిన వారి ముందు తేది: 06-11-2024 ఉదయం 10.30 గం॥లకు హాజరు కావాలని మిమ్మల్ని ఇందుమూలంగా ఆదేశించాము.
5. పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది.
ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ;
బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికెట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.
6. దిగువ పునరుత్పత్తి చేయబడిన ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 16పై దృష్టి సారించబడినది.
16(1) రూల్ 2 ప్రకారం డిఫాల్టర్‌పై నోటీసు అందజేయబడినప్పుడు, డిఫాల్టర్ లేదా ఆసక్తి ఉన్న అతని ప్రతినిధి రికవరీ అనుమతితో ఆశించే అతనికి సంబంధించిన ఏదైనా ఆస్తిని తనఖా పెట్టడానికి, ఛార్జ్ చేయడానికి, లీజుకు ఇవ్వడానికి లేదా డీల్ చేయడానికి సమర్థుడు కాదు. అధికారి, లేదా ఏదైనా సివిల్ కోర్టు డబ్బు చెల్లింపు కోసం డిక్రీని అమలు చేయడంలో అటువంటి ఆస్తికి వ్యతిరేకంగా ఎటువంటి ప్రక్రియలను జారీ చేయదు.
16(2) ఈ షెడ్యూల్ ప్రకారం అటాచ్‌మెంట్ చేయబడినప్పుడు, అటాచ్ చేసిన ఆస్తి యొక్క ఏదైనా ప్రైవేట్ బదిలీ లేదా డెలివరీ లేదా అందులో ఏదైనా వడ్డీ మరియు అటువంటి అటాచ్‌మెంట్‌కు విరుద్ధంగా ఏదైనా రుణం, డివిడెండ్ లేదా ఇతర డబ్బులను డిఫాల్టర్‌కు చెల్లించడం చెల్లదు. అటాచ్‌మెంట్ కింద అమలు చేయగల అన్ని క్లెయిమ్‌లకు వ్యతిరేకంగా.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్, విశాఖపట్నం ముద్రికతో 10వ రోజు సెప్టెంబరు 2024న జారీచేయబడినది).

సం/- (అవసరాల అనిల్)
రికవరీ ఆఫీసర్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

18-10Pg6exHMNWJQE.qxd:18-10Pg6exHMNWJQE.qxd 1/1/02 7:44 AM Page 1



# ఇంధన రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు: సిఎం చంద్రబాబు



**విజయవాడ, అక్టోబర్17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రాబోయే ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు 7.5 లక్షల మందికి ఉపాధి లక్ష్యంగా ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఇంధన పాలసీని ప్రభుత్వం ఖరారు చేసింది. ఎక్స్ వేదికగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ విషయాన్ని ట్వీట్ చేశారు. ఈ విధాన కాల వ్యవధి ఐదేళ్లుగా నిర్ణయించింది. 2025-2030 మధ్య ఏర్పాటు చేసే ప్రాజెక్టులకు ఈ విధానం వర్తిస్తుంది. వాటి ద్వారా రానున్న ఐదేళ్లలో ప్రభుత్వానికి రూ.67 వేల కోట్ల ఆదాయం లభిస్తుందని అంచనా వేస్తోంది. ప్రాజెక్టు జీవిత కాలంలో ప్రభుత్వానికి వివిధ పన్నుల రూపేణా రూ.1.98 లక్షల కోట్లు వచ్చే అవకాశం ఉందని భావిస్తోంది. అన్ని పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి తయారీ ప్రాజెక్టులకు ఈ పాలసీ వర్తిస్తుంది. మొదట వచ్చిన ప్రాజెక్టులకు తొలి ప్రాధాన్యం ఇస్తారు. అన్ని ప్రాజెక్టులకు భూముల మార్పిడి ఛార్జీల మినహాయింపు. గతంలో కేటాయించిన ప్రాజెక్టులను కూడా నూతన క్లీన్ ఎనర్జీ పాలసీలోకి మార్చుకునే వెసులుబాటు. సింగిల్ విండో విధానంలో అనుమతులు. ఈ రంగంలో వచ్చే సాంకేతిక మార్పులపై శిక్షణ కోసం క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు జరుగుతుందని తెలిపారు.

# మూడు నెలల్లో 5,500 బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌ల ద్వారా రూ.1,760 కోట్లు ఆదాయం : డిప్యూటీ జోనల్ మేనేజర్ సీతారామ్



జెడ్డంగిలో బ్రాంచ్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ జోనల్ మేనేజర్ సీతారామ్

**రాజవొమ్మంగి, అక్టోబరు 17, ప్రభాతవార్త:** మూడు నెలల్లో ఇండియాలో 69 జోన్ల పరిధిలో గల 5,500 బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌ల ద్వారా రూ.1,760 కోట్లు ఆదాయం వచ్చిందని,విశాఖ జోన్ ప్రథమస్థానంలో నిలిచినట్లు డిప్యూటీ జోనల్ మేనేజర్ సీతారామ్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామంలో నూతన భవనంలో ఏర్పాటు చేసిన బ్రాంచ్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈబ్రాంచ్ ద్వారా బంగారు రుణం తీసుకునే సౌకర్యం ఉందన్నారు.అనంతరం బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలపై మాట్లాడుతూ రాష్ట్రంలో బ్యాంక్ ఆఫ్ ఇండియాను 2020సం.లో విశాఖపట్టణం, విజయవాడ రెండు జోన్లుగా విభజన జరిగిందన్నారు. విజయవాడ జోన్కు 83 బ్రాంచ్‌లు, విశాఖపట్టణం జోన్కు 76 బ్రాంచ్‌లు కేటాయించి ఒక్కో జోన్కు రూ.5వేల కోట్లు వ్యాపార లావాదేవీలకు ఇవ్వడం జరిగిం దన్నారు. నేడు విశాఖ జోన్ 12 వేల కోట్లు ప్రగతితో నేడు ప్రథమస్థానంలో ఉందన్నారు. రూ.3వేల కోట్లు బంగారు రుణాలను ఇచ్చినట్లు వెల్లడించారు. విశాఖజోన్ పరిధిలో రూ.3వేల కోట్లు బంగారు రుణాలను ఇచ్చామన్నారు. పార్వతీపురం, బొగాపురం, నరసన్నపేట, జగ్గంపేట ప్రాంతాల్లో నూతనంగా బ్రాంచ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. 92 ఏటియంలు పనిచేస్తున్నాయని అన్నారు. 10 శాతం మార్జిన్ మనీతో బ్యాంక్ గ్యారంటీ ఇచ్చే సౌకర్యం ఉందన్నారు. గృహ, వాహన రుణాలు కూడా ఆర్బిఐ నిబంధనల ప్రకారం ఇస్తామన్నారు. అనంతరం వినియోగదారులతో జరిగిన సమావేశంలో సీతారామ్ మాట్లాడుతూ బ్యాంక్ కామధేనువు లాంటిదని అన్నారు. బ్యాంక్ అభివృద్ధి మీఅందరి సహకారంతో ముందుకు వెళ్తుందన్నారు. జడ్డంగి బ్రాంచ్ ఏర్పాటు చేసి 43 సం.లు అయ్యిందన్నారు. 40 గిరిజన గ్రామాల ప్రజలకు బ్యాంక్ సేవలను అందిస్తున్నట్లు వివరించారు. ఈఏడాది ఈ బ్రాంచ్ ద్వారా రూ.60 లక్షలు పంట రుణాలు, రూ.3 కోట్లుమహిళా సంఘ రుణాలను ఇచ్చామన్నారు. నూతన భవనం వేగంగా పూర్తి కావడానికి కృషిచేసిన సర్పంచ్ మురళీకృష్ణను డిప్యూటీ జోనల్ మేనేజర్, బ్రాంచ్ సిబ్బంది పుష్ప గుచ్ఛాలను ఇచ్చి, శాలువాని కప్పి సత్కరించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ జోనల్ మేనేజర్ సీతారామ్, సెక్యూరిటీ ఆఫీసర్ జగదీష్, జనరల్ ఆపరేషన్స్, సీనియర్ మేనేజర్ అజారుద్దీన్, యూనియన్ మెంబర్లు స్వామి, అప్పారావు, జెడ్డంగి బ్రాంచ్ మేనేజర్ అరుణ్‌కుమార్, టి.సునీల్, కె.నూకరాజు, కె.అప్పన్నబాబు, జెడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, యంపిటిసి కానెం అచ్చియ్యమ్మ, ఉపసర్పంచ్ లోతా దుర్గ, జెసిసి మేనేజర్ విజయలక్ష్మి, మాజీ సొసైటీ అధ్యక్షులు శింగిరెడ్డి రామకృష్ణ, గణజాల తాతారావు, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సింగిరెడ్డి రవి. పూర్ణ కామేశ్వరరావు, తోట సూరిబాబు, పూర్ణ తాతాజీ, అడపా వెంకటరమణ, వాశంశెట్టి గంగాధర్, పూర్ణ సూరిబాబు, చెక్కా పండుబాబు, కురుముళ్ళ శ్రీనివాస్, గణజాల నాగేశ్వరరావు, బొరిగి భూషణం, కొప్పిశెట్టి దుర్గబాబు, సింగిరెడ్డి సురేష్, మహిళా సంఘ సభ్యులు పద్మసుందరి, లావణ్య, చిన్ని, భూదేవి, ఖాతాదారులు పాల్గొన్నారు.

# 175 నియోజకవర్గాల్లో ప్రైవేటు ఇండస్ట్రియల్ పార్కులు

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో తొలిసారి ప్రైవేటు పరిశ్రమల పార్కుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వీటి అభివృద్ధికి ముందుకు వచ్చేవారికి తగిన ప్రోత్సాహకాలు అందించే పాలసీని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ విధానం ప్రకారం ఎవరైనా ఔత్సాహికులు ప్రైవేటు పరిశ్రమల పార్కులను అభివృద్ధి చేయొచ్చు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గాన్ని పరిశ్రమల కేంద్రంగా అభివృద్ధి చేసేందుకుగాను 175 నియోజకవర్గాల్లోనూ ఒక్కొక్కటి చొప్పున ప్రైవేటు పరిశ్రమల పార్కులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. భూమి కొని, పరిశ్రమలు ఏర్పాటు చేసి, నిర్వహించడం భారమయ్యే చిన్న పరిశ్రమలకు ప్రైవేటు ఇండస్ట్రియల్ పార్కులు దన్నుగా నిలుస్తాయి. పరిశ్రమలకు అవసరమయ్యే స్టోరేజి ఉత్పత్తులకు అనువైన స్థలం, రవాణ సదుపాయం వంటి మౌలిక సదుపాయాలను ఈ పార్కుల్లో కల్పిస్తారు. ఇలాంటి ప్రైవేటే ఇండస్ట్రియల్ పార్కులను కేరళలాంటి రాష్ట్రాల్లో అభివృద్ధి చేశారు. మన రాష్ట్రంలో సరికొత్త ప్రయోగం. వీటి ఏర్పాటుతో పెట్టుబడులు రావడంతోపాటు ఉత్పత్తి రంగమూ అభివృద్ధి చెందుతుంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. స్థలాన్ని సేకరించలేని చిన్న పరిశ్రమలకు చేయూతగా నిలుస్తాయి అని పరిశ్రమల వర్గాలు చెబుతున్నాయి. ఆక్వా వ్యవసాయం ఉద్యాన ఉత్పత్తుల ప్రాసెసింగ్, బయో టెక్నాలజీ డిఫెన్స్ ఏరోస్పేస్ డ్రోన్లు ఎలక్ట్రిక్ వాహనాలు, జెమ్స్ జువెలనరీ తోళ్ల ఫుట్‌వేర్ ఫార్మాస్యూటికల్స్ , సెమీకండక్టర్ ఎలక్ట్రానిక్స్ టెక్స్‌టైల్స్ బొమ్మల తయారీ పరిశ్రమల ఈ పార్కులను వినియోగించాలని ప్రాథమికంగా నిర్ణయించారు.

# పోలవరం ప్రాజెక్టు పనులకు రూ.788కోట్లతో టెండర్లు

## 86కిలో మీటర్ల ఎడమ ప్రధాన కాలువ పనులకు మోక్షం

**అమరావతి, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు పనులను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో పాటు పనులు ప్రారంభించేందుకు కూడ దూకుడు పెంచింది. వారం రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం రూ.2807కోట్లు విడుదల చేసిన నేపథ్యంలో ఏ మాత్రం ఆలస్యం చేయకుండా పనులు చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది. అందులో భాగంగా గురువారం పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ పనులను చేపట్టేందుకు 788కోట్లు మంజూరు చేయడమే కాకుండా టెండర్లు కూడ పిలిచింది. 86కిలోమీటర్ల ప్రధాన కాలువ పనులు చేపట్టేందుకు టెండర్ ఉత్తర్వులు జారీ చేసింది. 135, 5ఏ, 6ఏ ప్యాకేజీల్లో అసంపూర్తి పనులను చేపట్టేందుకు టెండర్లు పిలిచింది. ఎడమ ప్రధాన కాలువలో డిజైన్లు సిద్ధం చేయడంతో పాటు అంచనాలు తయారి, మెయిన్ కెనాల్ తవ్వకం, లైనింగ్ పనులు చేపట్టేందుకు 25.600కిలో మీటర్ల వరకు పనులు చేపట్టేందుకు 69.63కోట్లతో టెండర్లు పిలిచారు. అలాగే 51.600 నుండి 69.145కిలో మీటర్ల వరకు పనులు చేపట్టేందుకు 107.84కోట్లతోనూ టెండర్లు పిలిచారు. అదేవిధంగా 93.700కిలో మీటర్ల నుండి 111కిలో మీటర్ల వరకు పనులు చేపట్టేందుకు 293.66కోట్లతో టెండర్లు పిలిచారు. అలాగే 111కిలో మీటర్ల నుండి 136.780కిలో మీటర్ల వరకు పనులు చేపట్టేందుకు 317.17కోట్లతో టెండర్లు పిలిచింది. నేటి నుండి టెండర్ల ప్రక్రియ ప్రారంభం అవుతుంది. టెండర్లు దాఖలు చేసేందుకు నవంబర్ 1 చివరి గడువుగా పేర్కొన్నారు.

# స్వర్ణకారుల 60యేళ్ల కల నెరవేర్చారు

## - స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుపై మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన లక్ష్మీనరసింహా గోల్డ్‌స్మిత్ వెల్ఫేర్ సొసైటీ



**మంగళగిరి,అక్టోబర్ 17,ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుచేసి స్వర్ణకారులను ఆదుకుంటామని మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీని మంత్రి నారా లోకేష్ నిలబెట్టుకున్నారు.ఈ మేరకు కార్పొరేషన్ ఏర్పాటుపై మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.దీంతో కార్పొరేషన్ ఏర్పాటుకు కృషిచేసిన మంత్రి నారా లోకేష్‌ను మంగళగిరికి చెందిన లక్ష్మీనరసింహా గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కలసి కృతజ్ఞతలు తెలిపారు.కేక్ కట్ చేయించి తమ ఆనందాన్ని పంచుకున్నారు.

అనంతరం మంత్రిని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మంత్రిమాట్లాడుతూ స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుకు సంబందించి అందరూ కలసి కూర్చొని విదివిధానాలు రూపొందించాలని కోరారు.మంగళగిరిని గోల్డ్ హబ్‌గా రూపొందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులతో పాటు పెద్దఎత్తున స్వర్ణ కార్మికులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పశుసంవర్ధక శాఖ సంచాలకులుగా దామోదర నాయుడు పదవీ బాధ్యతల స్వీకరణ



**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** పశుసంవర్ధక శాఖ సంచాలకులుగా డా.టి. దామోదర నాయుడు విజయవాడ ఎంజీ రోడ్ లోని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ సంచాలకుల వారి కార్యాలయంలో గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది. శ్రేయోభిలాషులు డా.దామోదర నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పశుసంవర్ధక శాఖా సంచాలకులు డా.దామోదర నాయుడు అధికారులతో సమీక్షించారు. మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ముఖ్యకార్య నిర్వహణాధికారి డా.ఎమ్.శ్రీనివాస రావు, సిబ్బంది పాల్గొని నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన పశుసంవర్ధక శాఖ సంచాలకులు డా.దామోదర నాయుడుకు అభినందనలు తెలియజేశారు.

# మహిళలను అన్నిరకాలుగా అణిచివేసింది కెసిఆర్ కాదా?

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధ్వజం

**హైదరాబాద్, అక్టోబరు 17,ప్రభాతవార్త:** మహిళలను పట్టించుకోకుండా అన్ని రకాలుగా అణిచివేసింది కెసిఆర్ కాదా వారి నాయకత్వంలో మీరు పనిచేశారు అంటూ హరీశ్‌రావుపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఒక వీడియో ప్రకటనలో మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకోవాలని నేడు మహిళ పట్ల ప్రేమ ఉన్నట్లు హరీష్‌రావు తెగ మాట్లాడుతున్నారని గతంలో మీ ప్రభుత్వ పాలనతో మంత్రి వర్గంలో మహిళలకు అవకాశం ఇవ్వలేదని గుర్తుచేశారు. మహిళా సంఘాలను పూర్తిగా నిర్వీర్యం చేయ దంతోపాటు అభయహస్తం ఎత్తి వేశారని ఆయన ఆరోపించారు. బతుకమ్మ చీరలు ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్న మాజీమంత్రి మీరు ఇచ్చిన చీరలు పాత ఇనుప సామాన్లకు పొలాల్లో పక్షులను భయపెట్టడానికి వాడినారని తెలంగాణ అక్క చెల్లెమ్మలకు అంతా మీ గురించి తెలుసని అన్నారు,. మహిళలపై అపారమైన ప్రేమను ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చూతున్నారని మహిళా సాధికారత కోసం ఉన్నతంగా జీవించడానికి వారికి ఉచితంగా ఆర్టీసిలో బస్సు ప్రయాణం వసతి కల్పించామని తెలిపారు. రూ.500 గ్యాస్ సిలెండర్ ఇస్తున్నామని 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా సరఫరాచేస్తున్నామని తెలిపారు. మహిళల పేరిట హెల్త్ డిజిటల్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని తెలిపారు. ఆదివాసి బిడ్డ సీతక్కకు బిసి కమ్యూనిటికి చెందిన కొండా సురేఖకు మంత్రి పదవులు ఇచ్చామన్నారు.

# కమనీయం ఆది దంపతుల గిరిప్రదక్షిణ

## - రెండోరోజు హుండీల లెక్కింపుల ద్వారా రు.2కోట్ల 76లక్షలు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 17, ప్రభాత'వార్త' :** ప్రతి పౌర్ణమి పర్వదినాన నిర్వహించే గిరి ప్రదక్షణను గురువారం ఆశ్వయుజ మాస పౌర్ణమి సందర్భంగా ఉదయం 5.55 గంటలకు శ్రీ దుర్గమ్మవారి గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను అమ్మవారి ఆలయం వద్ద ప్రారంభి ంచారు. ఇఓ కెఎస్‌రామారావు ముందుగా గిరి ప్రదక్షణకు సంబంధించిన పూజాది కార్యక్రమాల్లో పాల్గొని టెంకాయకొట్టి గిరి ప్రదక్షణను ప్రారంభించారు. దుర్గమ్మవారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను రెండో రోజు గురువారం లెక్కింగా రు.2,76,68,347లు నగదు, 140 గ్రాముల బంగారం, 6కెజిల 498 గ్రాముల వెండి లభించినట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. శ్రీ దుర్గామల్లేశ్వర సామివార్ల దేవస్థానం డిప్యూటి ఇఓ పర్యవేక్షణలో జరిగిన ఈ లెక్కింపుల్లో విదేశీకరెన్సి 70 యుఎస్ఏ డాలర్లు, 5 యూరోలు, ఒమన్ 1 రియల్, ఇంగ్లాండ్ 15 పౌండ్లు, ఫిజి 20 డాలర్లు, సౌదీ 1 రియాల్ చొప్పున లభించాయని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. మొత్తం రెండు రోజుల లెక్కింపుల్లో 6,26,97,047త నడవు, 412 గ్రాముల బంగారం, వెండి 15కెజిల 823 గ్రాములు వున్నాయని, విదేశీ కరెన్సీ 335 యుఎస్ఏ డాలర్స్, 5 యూరోలు, ఒమన్ 1.5రియాల్స్ మరియు 900 బైసాలు, ఇంగ్లాండ్ 35పౌండ్లు, ఫిజి 20 డాలర్లు, సౌదీ 16 రియాల్స్, యుఎఇ 20 దిర్హమ్స్, మలేషియా 2 రింగెట్లు, 50 కెనడా డాలర్లు, 5 కువైట్ దినార్లు, 160 ఆస్ట్రేలియన్ డాలర్స్, 6 సింగపూర్ డాలర్సు భక్తులు కానుకలుగా సమర్పించారన్నారు. అలాగే ఈనెల 21న సోమవారం నాడు కూడా హుండీ లెక్కింపులు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటి ఇఓ రత్నరాజు, దేవదాయ శాఖాధికారులు, ఏఇఓలు, ఆలయ సిబ్బంది, ఎస్‌పిఎఫ్, వన్‌టౌన్ పోలీస్ సిబ్బంది, అమ్మవారి సేవాదారులు పాల్గొన్నారు. ప్రతి పౌర్ణమి పర్వదినాన



హుండీ లెక్కింపులు పర్యవేక్షిస్తున్న డిప్యూటి ఇఓ రత్నరాజు

నిర్వహించే గిరి ప్రదక్షణ గురువారం కమనీయంగా జరిగింది. సర్వజగత్తుకు మూలాధారమైన ఆదిదంపతులు గిరి ప్రదక్షణలో భక్తులను తమ చల్లని చూపులతో చిద్విలాసంగా రథంలోని పల్లకీపై వేంచేసి అనుగ్రహించారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు ఉదయం 5.55లకు ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ ప్రారంభానికి ముందుగా గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాతకు పూజలాచరించి టెంకాయలు సమర్పించారు. కోలాట ప్రదర్శనలు, నృత్యకార్యక్రమాలు, పలు రకాల దేవీదేవతా వేషధారణలు, ప్రముఖ వాగ్గేయకారుల భక్తి కీర్తనలను ఆలపిస్తూ కళాకారులు శ్రీ స్వామి అమ్మవార్ల రథానికి



గిరి ప్రదక్షణలో ప్రత్యేక రథంపై నుండి భక్తులను అనుగ్రహిస్తున్న శ్రీ స్వామి అమ్మవార్లు

ముందుగా ప్రదర్శనలిచ్చారు. భక్తుల జయజయ నాదాల నడుమ ప్రత్యేకరథంలో వేంచేసియున్న శ్రీ గంగాభవానీ సమేత మల్లేశ్వర స్వామివార్లు విద్యాధరపురం, కుమ్మరిపాలెం, నాలుగు స్తంబాల సెంటర్, సితార, కబేళా, పాలఫ్యాక్టరీ, బ్రాహ్మణవీధి గుండా శ్రీ అమ్మవారి ఆలయం వరకు గిరి ప్రదక్షణలో భక్తులను అనుగ్రహిం చారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, మంత్రపఠనాలు, వేదనాదాల తో ముందుగా ఊరేగింపుగా పండితులు, ఆలయ ఇఓ, అధికారులు, సిబ్బంది భక్తులు ఈ గిరి ప్రదక్షణలో పాల్గొన్నారు. మహామండపంకు చేరుకున్న అనంతరం అక్కడ శ్రీస్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గమ్మను గురువారం నాడు పలువురు నూతన వధూవరులు దర్శించుకున్నారు. వారికి ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మవారి ప్రత్యేక దర్శనం కలిగించిన అనంతరం వారికి ప్రసాదం, శ్రీ దుర్గమ్మవారి తరపున వేదాశీర్వచనాలను వేదపండితులు అందించారు.

# శ్రీకాళహస్తి గ్రామాల అభివృద్ధికి రూ.10కోట్లు మంజూరు

**తొట్టంబేడు,అక్టోబర్ 17 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి డెప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ రూ.పది కోట్లు మంజూరు చేసారు.దాతో గ్రామాల్లో అభివృద్ధి సంబరాలు చోటు చేసుకున్నాయి.ఐదేళ్ళ పాటుపంచాయతీల్లో అభివృద్ధి ఊసే లేదు.పంచాయతీ,ఎంపిటిసి,జడ్‌పిటిసి ఎన్నికలను వ్యాపారంగా మార్చారు. తరువాత కకేంద్రం నుంచి పంచాయతీలకు వచ్చిన నిధుల్ని కూడా విద్యుత్ బకాయిలంటూ సర్దుబాటు చేసుకున్నారు.దాంతో గ్రామాల్లో సర్పంచ్‌లు దిష్టిబొమ్మలుగా మారారు. ఉమ్మడి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారు.పంచాయతీరాజ్ శాఖా మాత్యులుగా పవన్ కళ్యాణ్ మొదటి ప్రాధాన్యతగా నిధులను మంజూరు చేసారు.ఈ నేపథ్యంలో గ్రామాల్లో సిమెంటు రోడ్లు,మురుగునీటి కాలువల నిర్మాణానికి టెండర్ల హంగామా చోటు చేసుకుంది. నాలుగు మండలాల్లో రూ.10కోట్లు మంజూరు: శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రేణిగుంట,ఏర్పేడు,శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లోని పంచాయతీల్లో అభివృద్ధికి రూ.10కోట్లు నిధులు మంజూరు అయ్యింది.ఈ నేపథ్యంలో తొట్టంబేడు మండలంలోని 27 పంచాయతీలకు రూ.1.95కోట్లు మంజూరు కాగా ఈ నిధులతో 12 పంచాయతీల్లో 34 పనులను మంజూరు చేసారు. చియ్యవరం, సాంబయ్య పాళెం,పెద్ద కనపర్తి,చిట్టత్తూరు, పొయ్య,కొత్త కండ్రిగ గ్రామాల్లో ఒక్కక్క పని మంజూరు చేయగా చిన్నసింగమాల,గుండెలు గుంటలో రెండేసి పనులు మంజూరు చేసారు. అయితే తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచిన పంచాయతీలకు మాత్రం నిదుల కేటాయింపులో అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. బోనువల్లిలో 3,బసవయ్యపాళెం6 పెద్ద కన్నలిలో 7,తాటిపర్తిలో 9 పనులు మంజూరు చేసారు. ఎన్నికలకు ముందు ఎంపిటిసి తెలుగుదేశం తీర్థం పుచ్చు కున్నారు.కాబట్టి ఆ పంచాయతీలో 9 పనులు మంజూరు చేసి తమకు పంచాయతీల మీద గల గుర్తింపును చాటుకున్నారు. ఇందులో 24 సిసి రోడ్లు, 10మురుగునీటి కాలువలను నిర్మించుటకు నిర్ణయించారు. శ్రీకాళహస్తి మండలంలో 24 గ్రామాల్లో 67 పనులు: ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి మండలంలోని 47 పంచాయతీల్లో 24 గ్రామాలకు పనులు మంజూరు చేసారు. ఇక్కడ 67 పనులను చేపట్టుటకు టెండర్లు పిలిచారు. గ్రామాల్లో మూలపడ్డ పరిపాలనకు జవసత్తాలు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు.అయితే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అండగానిలిచిన పంచాయతీల్లో మొదటి విడత నిధుల్లో ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి మండలంలోని బి.వెంకటాపురం ఎస్‌టి కాలనీలో 3 పనులు,పెద్దమిట్టకండ్రిగ వేడాం పంచాయతీలో 4 పనులు, సుబ్బానాయుడు కండ్రిగలో 2 పనులకు మంగళవారం ఎంఎల్‌ఏ బొజ్జల సుధీర్‌రెడ్డి



గ్రామాల్లో అధ్వాన్నంగా ఉన్న రోడ్లు దృశ్యం

ప్రారంభించనున్నారు. కాగా కాపుగున్నేరి 5 పనులు, అబ్బాబట్ల పల్లిలో 1 చెర్లోపల్లిలో నాలుగు, చుక్కల నిడిగల్లు దళిత వాడ 1 గుంట కింద పల్లి 1,ఎంపెడు దళితవాడ, గ్రామంలో 3 ఇనగలూరులో 1పోలి పంచాయతీలో 3 పనులు, రామానుజపల్లిలో 2, యార్లపూడిలో ఒరెండు,గంగల పూడిలో 3 కలవగుంటలో మూడు, ఒరెడ్డిపల్లిలో 1పనిని మంజూరుచేసారు. ఏలవేడులో 4,మంగళపురిలో 7,ముచ్చివోలు 3, ఉడమలపాడులో 1 ఎగువవీధిలో 1, తొండమనాడులో 6, రామా పురంలో 1,కమ్మ కొత్తురులో 4 పనులు చేపట్టుటకు తీర్మానం చేసారు. ఆయా గ్రామాల్లో సిమెంటు రోడ్లు, మురుగునీటి కాలువలను నిర్మించ నున్నారు. కాగా రేణిగుంట మండలంలోని 21 పంచాయతీల్లో 19 పంచాయతీలలో 78పనులను చేపట్టుటకు తీర్మానించారు. ఏర్పేడు మండలంలోని 40పంచాయతీల్లో కకూడా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.

# అమరావతి అభివృద్ధి పనులకు డిసెంబరు మాసానికల్లా టెండర్లు

## పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రాజధాని అమరావతిలో పలు అభివృద్ధి పనులకు సంబంధించిన అసెంబ్లీ హైకోర్టు నిర్మాణాలు మినహా మిగిలిన అన్ని పనులకు టెండర్లను డిశంబరు మాసాంతానికల్లా పిలువనున్నామని రాష్ట్ర పురపాలక మరియు పట్టనాభివృద్ధి శాఖ మంత్రిపొంగూరు నారాయణ తెలిపారు. ఈ పనులు అన్నీ ఏడాది నుండి రెండున్నరేళ్లలోపు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. బుదవారం రాష్ట్ర సచివాలయంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 38వ సీఆర్డిఏ సమావేశం నేడు సచివాలయంలో జరిగిందని ఈ సమావేశంలో రాజధాని అమరావతి అభివృద్ధికి సంబంధించి పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. 2014-19 మధ్య కాలంలో అమరావతి రాజధాని ప్రాంతంలో దాదాపు 3600 అపార్టుమెంట్లను కట్టడం జరిగిందన్నారు. వాటిలోశాసన సభ్యులు శాసన మండలి సభ్యులు మరియు ఐ.ఏ.ఎస్ అధికారులు నివాసానికి సంబంధించి 432 ప్లాట్లతో కూడిన 18 టవర్ల నిర్మాణాలను గతంలో



చేపట్టి దాదాపు పూర్తి చేయడమైందన్నారు. అయితే సివరేజ్ ప్లాంట్ త్రాగునీటి సరఫరా క్లబ్ హౌస్ నిర్మాణ పనులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని రూ.524 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టేందుకు నేటి సమావేశంలో క్లియరెన్సు ఇచ్చిన నేపథ్యంలో రెండు మూడు రోజుల్లో వాటిని సంబంధించిన టెండర్లను పిలిచి 20 రోజుల్లో ఈ పనులను ప్రారంభించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. సీఆర్డిఏ కార్యాలయం కోసం గతంలో తమ ప్రభుత్వం జి 7 ని భవన నిర్మాణాన్ని చేపట్టి స్ట్రక్చర్ పూర్తిచేయడం జరిగిందని, అయితే గత ప్రభుత్వం దాని నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగిందన్నారు. రూ.160 కోట్లతో దాన్ని పూర్తి చేసేందుకు నేటి సమావేశంలో ఆమోదం తెల్పడం జరిగిందని, గతంలోనే ఈ పనులకు సంబంధించిన టెండర్లు ఖరారు అయిన నేపథ్యంలో వీటి పనులను నాలుగు ఐదు రోజుల్లో ప్రారంభించడం జరుగుతుందన్నారు. సీఆర్‌డీఏ, ఏడీసీ, మెప్మా, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మునిసిపల్ ఆఫీసు తదితర కార్యాలయాన్ని ఈ భవనంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. 2014-19 మధ్య కాలంలో అమరావతి డెవల్మెంట్ కార్పొరేషన్ దాదాపు 360 కి.మి మేర ట్రంక్ రోడ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందని అవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. అయితే వాటి కాలపరిధి పూర్తి అయిన నేపథ్యంలో డిశంబరు మాసాంతానికల్లా తిరిగి టెండర్లను పిలువనున్నామన్నారు.

రాజధాని ప్రాంతం ఎటు వంటి వరదలకు ముంపుకు గురి అయ్యే అవకాశం లేకుండా ఉండేందుకై కొండవీటివాగు, పాలవాగు, గ్రామీటి కెనాల్ డిజైన్లనను రూపొందించే పనిని నెథర్లాండ్ వారికి అప్పగించడం జరిగిందన్నారు.


అమరావతి డెవలెప్మంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్ పర్సన్ లక్ష్మీ పార్థసారది ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అప్పలకుప్ప చేసిన కెసిఆర్, కెటిఆర్

గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. వికా రాబాద్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ యస్.రాజేష్‌రెడ్డి ప్రమాణ స్వీకారోత్స కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాగుబోతు, తిరుగుబోతు తండ్రి ఉంటే సంసారం ఎలా దెబ్బతింటుందో.. గత పదేళ్ళలో తెలంగాణ రాష్ట్రం కేసీఆర్, కేటీఆర్ హయాంలో అదే తీరుగా నాశనమైందని దుయ్యబట్టారు. రూ.7 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊభిలోకి నెట్టారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రతి నెల రూ. 7 వేల కోటులన వడ్డీ చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన పాత అప్పులు కట్టడానికి ఎంతో ఇబ్బందులు పడుతున్నామని, అప్పు లేని పక్షంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఇప్పటికే అమలు చేసేవారమని అన్నారు. 2017 లోబీఆర్ఎస్ ప్రభుత్వం జీఓ నెంబర్ 44 ద్వారా పూడూరు మండలం దామగుండంలో నేవీ రాడర్ స్టేషన్ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చారని, నేడు కేటీఆర్ వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన ఎస్.రాజేష్‌రెడ్డికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్ రాజేష్‌రెడ్డి ఆద్వర్యంలో గ్రంధాలయాలు అభివృద్ధి పథంలో పయనిస్తూ గ్రామాలలోని ప్రజలకు చేరువ కావాలని తెలిపారు. వికారాబాద్ జిల్లా గ్రంధాలయానికి గతంలో గొప్ప వ్యక్తులు చైర్మన్ బాధ్యతలు నిర్వ హించారని, వారి మార్గంలో రాజేష్‌రెడ్డి పనిచేసి గ్రంధాలయాలను గ్రామాలకు విస్తరించేందుకు కృషి చేయాలన్నారు.

# పాక్‌నుంచి ఆయుధాలు, 25 లక్షల క్యాష్‌డీల్

## బాలీవుడ్ నటుడు సల్మాన్‌ను హత్యచేసేందుకు లారెన్స్ బిష్ణోయ్ పథకం



**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌ను హత్యచేసేందుకు 25 లక్షలు సుపారీ కాంట్రాక్టు తీసుకున్నారని నవీముంబయి పోలీసులు తమ ఛార్జిషీట్‌లో చెప్పారు. మహారాష్ట్రలోని పన్వేల్‌లో ఉన్న ఫామ్ హౌస్‌లోనే సల్మాన్‌ను కాల్చిచంపాలని దుండగులు రెక్కీ కూడా నిర్వహించినట్లు ఛార్జిషీటులో వివరించారు. ఇందులో ఐదుగురి పేర్లు ఉన్నాయి. 25 లక్షల క్యాష్‌తోపాటు పాక్‌నుంచి రప్పించిన ఎకె 47, ఎకె 92, ఎం16 రైఫిళ్లు కూడా సమకూర్చుకున్నట్లు వివరించారు. టర్కిష్ తయారీ జిగానా ఆయుధం కూడా వీరికి ఇచ్చినట్లు తెలుస్తోంది. పంజాబి గాయకుడు సిద్దూ మూసేవాలాను చంపినట్లే ఫామ్‌హౌస్‌లో సల్మాన్‌ను కూడా హత్య చేయాలని నిర్ణయించినట్లు పోలీసులు తమ ఛార్జిషీటులో వివరించారు. 18 ఏళ్లలోపు వారినే లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్ ఇందుకోసం నియమించిందని వీరంతాకూడా పూణె, రాయ్‌గఢ్, నవీముంబయి, థాణె, గుజరాత్ ప్రాంతాల్లో నక్కి ఉన్నట్లు పోలీసులు వివరించారు. సల్మాన్‌ఖాన్ కదలికలు మొత్తం 60 నుంచి 70 మంది నిఘాలో ఉంచారని, ప్రత్యేకించి బాంద్రా ఇల్లు, పన్వేల్ ఫామ్ హౌస్, గోరేగాంవ్ ఫిలిమ్ సిటీ ఈ మూడుచోట్ల ఎక్కువ నిఘా పెట్టారన్నారు. 2023 ఆగస్టు, 2024 ఏప్రిల్ మధ్య కాలంలోనే ఈకుట్రకు పథకరచన జరిగిందని ఛార్జిషీటులో వివరించారు.

హర్యానాలోని పానిపట్‌నుంచి అరెస్టుచేసిన సుక్కా అనే నిందితుడు మొత్తం కుట్రవివరాలు వెల్లడించారు. అజయ్ కశ్యప్ అలియాస్ ఎకె మరో నలుగురు ఈ కుట్రలో భాగం అయ్యారని, ఇందుకు సంబంధించి కశ్యప్ టీమ్ రెక్కీ కూడా చేసిందని తేలింది. అయితే సల్మాన్‌కు ఉన్న టైట్ సెక్యూరిటీ, ఆత్యాధునిక ఆయుధాలతో గార్డులు ఉండటంతో ఆతడిని అంతంచేయాలంటే అత్యాధునిక ఆయుధాలు అవసరం అవుతాయని అన్నారు. ఇందుకోసం సుక్కా పాకిస్తాన్ ఆయుధ వ్యాపారి డోగార్‌ను విడియోకాల్‌లో సంప్రదించి ఎకె 47 మరికొన్ని అత్యాధునిక ఆయుధాలు కావాలనికోరారు.

డీల్ కుదిరిందని, డోగార్ ఆయుధాలు సమకూర్చినట్లు వెల్లడించారు. 50శాతం అడ్వాన్సు చెల్లింపులు మిగిలిన మొత్తం ఆయుధాలు భారత్‌లో డెలివరీ అయిన తర్వాత ఇస్తామన్న ఒప్పందం కూడా చేసుకున్నారు. అయితే కెనడాలో ఉన్న గోల్డీబ్రార్‌నుంచి సంకేతాలకోసం ఎదురుచూస్తున్నారు. అలాగే లారెన్స్ బిష్ణోయ్ సోదరుడు అన్మోల్ బిష్ణోయ్ నుంచి కూడా ఆదేశాలు అందాల్సి ఉంది. కన్యాకుమారిలో ఈషూటర్లు సమావేశం అయి 48 ఏళ్ల నటుడిని చంపేందుకు నిర్ణయించారు. కన్యాకుమారినుంచి పడవలో శ్రీలంకకు వెళ్లి అక్కడినుంచి దర్యాప్తు అధికారులు రాలేని దేశానికి చేరుకోవాలని నిర్ణయించుకున్నారు.

బాంద్రాలో తన ఇంటిముందు కాల్పులుజరిగిన సంఘటనపై దర్యాప్తుచేస్తున్న పోలీసులకు పన్వేల్ ఫామ్ హౌస్ సంఘటన తెలిపింది. దీనితో సల్మాన్‌కు భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు. ఇపుడు సల్మాన్ మిత్రుడు ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీహత్యతో సల్మాన్‌కు బందోబస్తును మరింత పటిష్టం చేసారు. సిద్దికీ ఎన్సీపి అజిత్‌పవార్ వర్గం నాయకుడు. బాంద్రాలోని నిర్మల్‌నగర్‌లోనే ఆయన్ను బిష్ణోయ్ అనుచరులు కాల్చి చంపిన సంగతితెలిసిందే. ఇపుడు ఆయన కుమారుడు కూడా తమకు టార్గెట్ అయినట్లు చెప్పారు.

## మలావితో దౌత్యబంధంలో మొదటి దేశం భారత్

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**లిలాంగ్వే(మలావి), అక్టోబరు 17:** భారత్ మలావి రెండుదేశాలమధ్య ఎంతో స్నేహపూర్వక ద్వైపాక్షిక సంబంధాలు కొనసాగుతున్నాయని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. మలావి రాజధాని లిలాంగ్వేలో మలావి బిజినెస్ మీట్‌లో ఆమె పాల్గొని ప్రసంగించారు. 1964లో మలావికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే భారత్ మొట్టమొదటి దేశంగా మలావితో దౌత్యసంబంధాలు ఏర్పాటుచేసుకున్నదని అన్నారు. దౌత్య బంధంతో పాటు ఆర్థికబంధంకూడా రెండుదేశాల మధ్య పటిష్టంగాఉందన్నారు. మలావికి భారత్ నాలుగో అతిపెద్ద వాణిజ్యభాగస్వామి అని భారత్‌పరంగా మలావిలో అత్యధిక పెట్టుబడులు పెడుతున్న దేశం అని ద్రౌపది ముర్ము వెల్లడించారు. విభిన్నరంగంల్లో రెండుదేశాలు పరస్పర సహకారంతో ముందుకు పోతున్నాయని అన్నారు. రెండుదేశాల్లోని వాణిజ్యసంస్థలు, అధిపతులు మంచి ఆర్థికసంబంధాలు కొనసాగే విధంగా రెండువైపులా కృషిచేయాలని కోరారు. అంతకుముందు రాష్ట్రపతి తన వారం రోజుల విదేశీ పర్యటనలో చివరిదేశంగా పర్యటిస్తున్న మలావి ఎయిర్‌పోర్టుకు రాగానే ముర్ముకు సాదర స్వాగతం పలికింది. భారత రాష్ట్రపతి మొదటిసారిగా మలావి పర్యటన చేసినట్లు ఆదేశ ప్రభుత్వం ప్రకటించింది. దేశ అత్యున్నత నాయకత్వంతో ద్వైపాక్షిక భేటీ నిర్వహించిన రాష్ట్రపతి తదనంతరం భారతసంతతికి చెందిన వారిని కలుసుకుని వారితో ముచ్చటించారు. అనంతరం మలావి బిజినెస్‌మీట్‌లో పాల్గొని భారత్‌లో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను వారికి వివరించారు.

మలావి ఉపాధ్యక్షుడు మేఖేల్ ఊసి ఆమెకు సాదర స్వాగతం పలికారు. రహదారి పొడవునా చిన్నారులు మహిళలు ఆదేశ సాంప్రదాయ దుస్తుల్లో కనిపించి ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ముర్ము గౌరవార్థం ఆదేశ సాంస్కృతిక ప్రదర్శనలు కూడా నిర్వహించారు. ఈనెల 19వ తేదీవరకూ రాష్ట్రపతి మలావిలోనే ఉంటారు. మలావి అధ్యక్షుడు డాక్టర్ లాజరస్ మెక్‌కార్తీ చక్వేరాతో ఆమె భేటీ అవుతారు. ఇప్పటికే అల్జీరియా, మారుటేనియాల్లో పర్యటించిన రాష్ట్రపతి ఆదేశ పాలకులతో జరిపిన చర్చలు సత్ఫలితాలిచ్చాయి, మారుటేనియాలో భారత సంతతినుద్దేశించి మాట్లాడుతూ 2047కల్లా భారత్ అభివృద్ధిచెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉద్బోధించారు.

## హర్యానా ఫలితాలు మహారాష్ట్రను ప్రభావితం చేయవు: శరద్ పవార్



**పుణే, అక్టోబరు 17:** హర్యానా ఎన్నికల ఫలితాలు మహారాష్ట్రలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను ప్రభావితం చేయలేవని ఎన్‌సిపి (ఎస్‌పి) ఛీఫ్ శరద్ పవార్ ప్రకటించారు. ఇటీవల జరిగిన హర్యానా ఎన్నికలలో కాంగ్రెస్‌ను ఓడించి, బిజెపి తన అధికారాన్ని నిలబెట్టుకున్న సంగతి తెలిసిందే. సతారా జిల్లాలోని కరాడ్‌లో మీడియాతో మాట్లాడుతూ, "జమ్మూ కశ్మీర్‌లో ఎన్నికల ప్రాముఖ్యతను వివరిస్తూ, మహారాష్ట్ర ఎన్నికలపై హర్యానా ఎన్నికలు ఎటువంటి ప్రభావం చూపించవని భావిస్తున్నాను. జమ్మూ కశ్మీర్ పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నంత వరకు యావత్ ప్రపంచం దృష్టి దీని పైనే దృష్టి సారిస్తూ ఉంటుంది. జమ్మూ కశ్మీర్ ఎన్నికల ఫలితాలు మనదేశానికి చాలా ముఖ్యమైనవి" అని పేర్కొన్నారు. 288 సభ్యులు గల మహారాష్ట్ర అసెంబ్లీకి నవంబరు 20న ఎన్నికలు జరగనున్నాయి. నవంబరు 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి. అక్టోబరు 5న జరిగిన హర్యానా ఎన్నికలలో, బిజెపి అనూహ్యంగా ముచ్చటగా మూడోసారి విజయ పరంపర కొనసాగించింది. నయాబ్ సింగ్ సైనీ నూతన ముఖ్య మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.

## అధ్యక్షురాలిగా తొలి సంతకం

# వలస వ్యవస్థ సవరణ బిల్లుపైనే!

### యుఎస్ ఉపాధ్యక్షురాలు కమలాహారిస్



**వాషింగ్టన్, అక్టోబరు 17:** అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారాలు చేస్తున్నారు. ఈ క్రమంలో అమెరికాలోని వలసల వ్యవస్థపై ఉపాధ్యక్షురాలు రిపబ్లికన్ అభ్యర్థి కమలా హారిస్ కీలక వ్యాఖ్యలు చేశారు. అధ్యక్షురాలిగా ఎన్నికైతే వలసల వ్యవస్థను సవరించే బిల్లుపై తొలి సంతకం చేస్తానని పేర్కొన్నారు. ఈ మేరకు ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. 'అమెరికాలో వలసల సమస్య ప్రధానమైనది. ఈ సమస్య పరిష్కారంపై మేం దృష్టి సారించాం.

అధ్యక్షురాలిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ఈ వలసల వ్యవస్థను సరిచేసే బిల్లుపై సంతకం చేస్తాను. ఈ బిల్లులో వలసల సమస్య పరిష్కారానికి వనరులు పెంచడం, ఎక్కువమంది న్యాయమూర్తులను నియమిం చడం, జరిమానాలు కఠినతరం చేయడం వంటి అంశాలు ఉంటాయి. సరిహద్దులను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్‌లోని సంప్రదాయ సభ్యులతో పాటు ద్వైపాక్షిక ప్రయత్నానికి మద్దతుగా 1,500 మంది సరిహద్దు ఏజెంట్లను నియమిస్తాం. ఇది అక్రమ వలసలను నియంత్రించడం తోపాటు, సరిహద్దుల వెంబడి దేశంలోకి వస్తున్న మాదకద్రవ్యాలను నిరోధించేందుకు ఉపయోగపడుతుంది. మరో 20 రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో ఈ సమస్యను పరిష్కరించగలిగే అధ్యక్షుడు ఎవరనేది ప్రజలు నిర్ణయిస్తారు' అని హారిస్ పేర్కొన్నారు.

ఇటీవల కమలాహారిస్ యుఎస్-మెక్సికో సరిహద్దు ప్రాంతాన్ని సందర్శించారు. ఆ సమయంలో అక్రమ వలసలను నివారించేందుకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తానని ఆమె వ్యాఖ్యానించారు. అయితే హారిస్ వ్యాఖ్యలపై డొనాల్డ్ ట్రంప్ విరుచుకుపడ్డారు. నాలుగేళ్లుగా సరిహద్దు వద్దకు వెళ్లని హారిస్‌కు ఎన్నికల వేళ అక్రమ వలసల సమస్య గుర్తొచ్చిందా అని ఎద్దేవా చేశారు. హింసాత్మక మూకలు అమెరికాలో ప్రవేశించి ఇక్కడ హత్యలు, అత్యాచారాలు చేస్తున్నా పదవిలో ఉండి పట్టించుకోలేదని మండిపడ్డారు. చిన్న పట్టణాలను ఆమె శరణార్థి శిబిరాలుగా మార్చేశారంటూ ఆరోపించారు.

## మహారాష్ట్రలో భారీ స్కాం దర్యాప్తులో ఫోర్జరీ

### ఐపిఎస్ అధికారిణిపై సిబిఐ కేసు



**ముంబై, అక్టోబరు 17:** భారీ కుంభకోణం కేసు దర్యాప్తులో ఫోర్జరీ, నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు ఐపిఎస్ అధికారిణిపై ఆరోపణలు వచ్చాయి. సిఐడి దర్యాప్తులో ఇది వెలుగు చూసింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) ఆమెపై కేసు నమోదు చేసింది. మహారాష్ట్రలోని జల్గావ్‌లో ఉన్న భైచంద్ హీరాచంద్ రైసోని క్రెడిట్ సొసైటీలో రూ. 1,200కోట్ల కుంభకోణంవెలుగు చూసింది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధికవడ్డీ పేరుతో వందలాది వ్యక్తులను ఆ సంస్థ మోసంచేసినట్లు ఆరోపణలు వచ్చాయి. కాగా, 2020 నుంచి 2022 వరకు ఆర్థిక నేరవిభాగం డిసిపిగా ఉన్న ఐపిఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్‌టేక్ ఈ స్కామ్‌పై ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)కు నేతృత్వం వహించారు.

అయితే ఒకేరోజు ఒకే నేరంకింద మూడు కేసులు నమోదు చేయడం, ఫిర్యాదు దారులు హాజరుకాకుండానే వారి సంతకాలను ఫోర్జరీ చేయడం, తప్పుడు పత్రాలు సృష్టించ డంలో ఆమె ప్రమేయంఉన్నట్లు సిఐడి విచార ణలో వెల్లడైంది. దీంతో సిఐడి నివేదిక ఆధా రంగా ఈ వ్యవహారంపై కేసు నమోదుచేయాలని పుణె పోలీసులను మహారాష్ట్ర హోంశాఖ ఆదేశించింది. మరోవైపు 2020లో ఈ కుంభకోణం కేసును సిబిఐకి బదలీ చేశారు.

దీంతో 12 బ్యాంకులను మోసం చేసినందుకు ఢిల్లీకి చెందిన కంపెనీ డైరెక్టర్లపై అవినీతి, మోసం కేసు నమోదైంది. అలాగే ఈ స్కామ్‌పై దర్యాప్తులో ఫోర్జరీ, తప్పుడు పత్రాలు సృష్టించడం వంటి నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు ఆరోపణలున్న ఐపిఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్‌టేక్‌పై కేసు నమోదు చేసినట్లు సిబిఐ గురువారం ప్రకటించింది. భారత శిక్షాస్మృతిలోని 120-బి, 466, 474, 201 సెక్షన్లకు సంబంధించి ఆమెపై అభియోగాలు మోపినట్లు పేర్కొంది.

# నేరస్తుల అప్పగింతపై కెనడా స్పందన నిల్

### భారత విదేశాంగ ప్రతినిధి ధ్వజం



**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** వ్యవస్థీకృత నేరగాళ్లకు భారత్ ఆశ్రయం కల్పిస్తోందని భారత విదేశాంగ శాఖ ఆరోపించింది. రణధీర్‌జైస్వాల్‌మాట్లాడుతూ కెనడా ఇప్పటికీ తాము కోరిన వ్యక్తులను అప్పగించేందుకు ఎలాంటి స్పందన చూపించడం లేదని ఆరోపించారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రముఖ మాఫియా డాన్ గ్యాంగ్ అని వారం దరూ కెనడానుంచే నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే కెనడా ప్రభుత్వం వద్ద తాము పంపిన 26 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, పదేళ్లకుపైగా పెండింగ్‌లో ఉంచిందని ఆరోపించారు. ఇప్పటికే పలు పర్యాయాలు విజ్ఞప్తులుచేసినా కెనడా పెడచెవిన పెట్టిందన్నారు. 2023 సెప్టెంబరునుంచి కూడా భారత్ కెనడాలమధ్య దౌత్యబంధాలు బెడిసికొట్టాయి. ఖలిస్తానీ ఉగ్రవాద గ్రూప్ సభ్యుడు హర్‌దీప్ సింగ్ నిజ్జర్ కెనడాలోనే హత్యకు గురయినప్పటి నుంచి ఈ వివాదం మరింత ముదిరింది. ఇప్పటికీ కూడా కెనడా నిజ్జర్ హత్యలో భారత్ ఏజెన్సీల పాత్ర ఉందని వెల్లడించారు. అంతేకాకుండా దౌత్య అధికారుల ప్రమేయం కూడా లేకపోలేదని కెనడా దర్యాప్తుసంస్థలుతేల్చాయని కెనడా ప్రధాని జస్టిన్‌ట్రూడో వెల్లడించారు. ఇదిలా ఉండగా అమెరికా జస్టిస్ డిపార్టుమెంట్ (డిఒజె)' పరిశోధన విశ్లేషణ విభాగం (రా') మాజీ అధికారి సిసివన్ అని వెల్లడించడం పట్ల భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. గురుపత్వంత్ సింగ్ ఫన్ను హత్యకు విఫల యత్నం చేసినట్లు తెలిపారు. అయితే భారత్ ఘాటుగా స్పందించింది.

ఆతడు ఎంతమాత్రం భారత ప్రభుత్వ ఉద్యోగి కానేకాదనివెల్లడించింది. అయితే ట్రూడో కూడా భారత్ ఏజెన్సీలపాత్రపై ఆధారాలు ఇప్పటికీ అన్వేషిస్తున్నట్లు తెలిపారు. జి20 సదస్సులోనే తాను ప్రధానితో తన వాదనలు వినిపించానన్నారు. భారత్‌కు సంక్లిష్టంగామారిన వ్యక్తులు కొందరు కెనడాలో తిష్టవేసారని, వారితీరు భారత్‌కు ఆందోళనగా ఉందని, వెంటనే వారిని అరెస్టుచేయాలని కూడా చెప్పారనిట్రూడో చెప్పారు.

## పౌరసత్వ చట్టం 1953 సెక్షన్ 6ఎ'ను


## సమర్థించిన రాజ్యాంగ ధర్మాసనం



**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** పౌరసత్వ చట్టం 1955లోని సెక్షన్6ఎ రాజ్యాంగబద్ధతను సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం నేడు సమర్థించింది. సిజెఐ డివై చంద్రచూడ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ జెబి పార్ధీవాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాలతో కూడిన ధర్మాసనం నేడు 4:1 మెజార్టితో తీర్పును వెలువరించింది. న్యాయమూర్తుల్లో జస్టిస్ పార్ధీవాలా మాత్రమే ఇది రాజ్యాంగ విరుద్ధమంటూ భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రచూడ్ మాట్లాడుతూ అక్రమ వలసలకు అస్సాం అకార్డ్ ఓ రాజకీయ పరిష్కారం. అదే సమయంలో సెక్షన్ 6ఎ అనేది చట్టబద్ధమైన మార్గం. ఈ నిబంధనలు రూపొందించడంతో పాటు స్థానికుల ప్రయోజనాలను కాపాడే సమతౌల్యత ఈ సెక్షన్‌కు ఉంది. ఇక దీనిలోని కటాఫ్ డేట్‌గా నిర్ణయించిన 1971 మార్చి 25 అనేది సరైనదే. ఎందుకంటే అప్పటికే బంగ్లాదేశ్ యుద్ధం ముగిసింది. బంగ్లాదేశ్ యుద్ధం నేపథ్యంలోనే ఈ సెక్షన్ తీసుకొచ్చిన విషయాన్ని ఇది చెబుతోంది. ఈ సెక్షన్లు అంత ఎక్కువగా జనాభాను కలుపుకోలేదు. మరీ తక్కువగానూ విలీనం చేసుకోలేదు అని పేర్కొన్నారు. పౌరసత్వ చట్టం 1955 సెక్షన్ 6ఎ ప్రకారం 1966 జనవరినుంచి 1971 మార్చి 25లోపు అస్సాంకు వచ్చిన వలసదారులు పౌరసత్వం కోరవచ్చు. ఈ నిబంధనను 1985లో అస్సాం అకార్డ్ తర్వాత తీసుకొచ్చారు.

అస్సాంలోకి బంగ్లాదేశ్ వలసలపై ఉద్యమించిన వారితో కేంద్ర ప్రభుత్వం చేసుకొన్న ఒప్పందమే ఇది. దీనిచట్టబద్ధతపై అస్సాంలోని కొన్ని స్థానిక గ్రూపులు న్యాయస్థానంలో సవాలు చేశాయి. ఇది రాజ్యాంగ పీఠికకు విరుద్ధమని, పౌరహక్కుల ఉల్లంఘనగా పేర్కొంటూ రాజకీయ హక్కులను హరించడమేనని వాదించాయి.

## పట్టాలు తప్పిన లోకమాన్యతిలక్ ఎక్స్‌ప్రెస్



**గువాహతి, అక్టోబరు 17:** త్రిపురలోని అగర్తలనుంచి ముంబయికి వెళుతున్న లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ అస్సాంలోని దిబోలాంగ్ స్టేషన్‌వద్ద పట్టాలు తప్పింది. ఇంజన్‌తోపాటు మరో ఏడు బోగీలు పట్టాలు తప్పాయి. ఇప్పటివరకూ ఎవ్వరికీ ప్రాణహాని లేదని, అలాగే తీవ్రస్థాయిలో గాయాలు కూడా కాలేదని రైల్వేశాఖ వెల్లడించింది. ఈరైలుకు ఉన్న పవర్‌కార్ కూడా పట్టాలు తప్పింది. 12520 నెంబరుతో వచ్చే అగర్తలా లోకమాన్య తిలక్ టెర్మినస్ ఎక్స్‌ప్రెస్ అగర్తలా నుంచి గురువారం ఉదయం బయలుదేరింది. అస్సాంలోని కొండ ప్రాంతం అయిన లందింగ్, బదార్‌పూర్ ప్రాంతంలో ఈప్రమాదం జరిగిందని రైల్వే అధికారులు ప్రకటించారు. యాక్సిడెంట్ రిలీఫ్ రైలును వెంటనే ఆప్రాంతానికి పంపించారు. ఈ రైలుతోపాటు మెడికల్ బోగీలు కూడా అక్కడకు చేరుకున్నట్లు రైల్వే అధికారులుత ఎలిపారు. లందింగ్ బదార్‌పూర్ సెక్షన్‌లో రైళ్ల రాకపోకలన్నింటినీ సస్పెండ్‌చేసినట్లు ఈశాన్య ప్రాంటియర్ రైల్వే ప్రకటించింది. ఈరూటు సింగల్‌లైన్ రూట్ కావడంతో ఇతరత్రా రాకపోకలన్నింటినీ బంద్ చేసి ప్రమాద బాధితులకోసం రైల్వే హెల్ప్‌లైన్లు కూడా ప్రారంభించినట్లుఈ శాన్యప్రాంటియర్ రైల్వే సిపిఆర్ఓ వెల్లడించారు.

# బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాపై అరెస్టు వారంట్



**ఢాకా, అక్టోబరు 17:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాన మంత్రి షేక్ హసీనాపై అరెస్టు వారంట్ జారీ అయింది. బంగ్లాదేశ్‌కు చెందిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ (ఐసిటి) అరెస్టు వారంట్‌ను జారీ చేసింది. నవంబరు 18 లోపు షేక్ హసీనాను నిర్బంధించి, తమ ఎదుట హాజరు పరచమని ఐసిటి చీఫ్ ప్రాసిక్యూటర్ మహమ్మద్ తజుల్ ఇస్లాం ఆదేశించారు. రిజర్వేషన్ల గురించి విద్యార్థుల హింసాత్మక నిరసనలు వెల్లువెత్తటంతో షేక్ హసీనా ప్రధాని పదవి నుంచి వైదొలగటం విదితమే. ఆ తర్వాత హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. జులై 15 నుంచి ఆగస్టు 5 వరకు చెలరేగిన దారుణ మారణహోమంతో పాటు ఇతర ఆరోపణలు ఎదుర్కొన్న హసీనాపై 60 వ్యతిరేక ఫిర్యాదులు ఐసిటికి వచ్చాయి. ఇటీవల ట్రిబ్యునల్ దర్యాప్తు చేయటం ఆరంభించింది. భారత్‌లో తలదాచుకొన్న ఆమెను బంగ్లాదేశ్‌కు ఎలాగైనా తిరిగి రప్పిస్తామని ఐసిటి కొత్త ప్రాసిక్యూటర్ గతంలో పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌కు హసీనాను రప్పించటానికి తగిన చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. షేక్ హసీనా పాలనలో అసంతృప్తి చెందిన విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఆందోళనలు జరిపి, ఆమె భారత్‌లో ఆశ్రయం పొందటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. చట్టబద్ధంగా బంగ్లాదేశ్‌కు హసీనాను అప్పగించమంటూ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) భారత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావటం తెలిసిన విషయమే. ఈ క్రమంలోనే ఆమె దౌత్య పాస్‌పోర్టు రద్దయింది. ఆమె పాలనలో ఎంపీలకు జారీ చేసిన దౌత్య పాస్‌పోర్టులను రద్దు చేసినట్లు బంగ్లాదేశ్ హోంమంత్రిత్వశాఖ ప్రకటించింది. ఇటువంటి పాస్‌పోర్టు కలిగి ఉన్నవారు కొన్ని పరిమిత దేశాలు వీసా లేకుండానే ప్రయాణించటానికి అవకాశం ఉంటుంది. ప్రధాని పదవినుండి వైదొలగి, భారత్‌లో ఆశ్రయం పొందుతున్న హసీనా ఎక్కడా బాహాటంగా కనిపించలేదు. కాగా, బంగ్లాదేశ్‌కు హసీనాను రప్పించేందుకు యూనస్ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని, హసీనాను అప్పగించటంపై నిర్ణయం తీసుకోవలసిన బాధ్యత భారత ప్రభుత్వం పైనే ఉందని బంగ్లాదేశ్ విదేశీ వ్యవహారాల శాఖ పేర్కొన్నది.

## ఎస్టీగురుకుల పాఠశాలలకు మహర్షి వాల్మీకి పేరు

### కర్ణాటకప్రభుత్వం కీలక నిర్ణయం

**బెంగళూరు, అక్టోబరు 17:** వాల్మీకి జయంతి సందర్భంగా కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. రాష్ట్రంలోఉన్న ఎస్టీ గురుకుల పాఠశాలలన్నింటికీ కూడా మహర్షి వాల్మీకి గురుకుల విద్యాసంస్థలుగా పేరు మార్చినట్లు ఉత్తర్వులు జారీచేసింది. అదనంగా రాయ్‌చూర్ యూనివర్సిటీకికూడా మహర్షి వాల్మీకి విశ్వవిద్యాలయంగా పేరును మార్చినట్లు కర్ణాటకలోని సిద్ధరామయ్య ప్రభుత్వం ప్రకటించింది. విశిష్టకవి మహర్షి వాల్మీకి జయంతిని గురువారం పర్వదినంగా భావిస్తున్న సంగతి తెలిసిందే. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కూడా తన సోషల్‌మీడియా ఖాతాలో ఇదేఅంశాన్ని ప్రకటించారు. దళిత జీనియస్, ఆదికవివాల్మీకి మహోన్నత రామాయణాన్ని రచించారని, జన్మతహా వచ్చిన అత్యంత విలువైన గుణంగా భావించామన్నారు. క్షేత్రస్థాయినుంచి అనేకమంది భావితరం ప్రతిభావంతులకు ఆయన స్ఫూర్తిదాయకంగా నిలిచారని, ఆయన జన్మదినం సందర్భంగా అందరికీ నాదబంధాస్ అని ప్రకటించారు. విధాన సౌధకు ఎదురుగా ఉన్న వాల్మీకి విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఉత్తరప్రదేశ్‌లోని స్కూళ్లు, కళాశాలలు కూడా వాల్మీకి జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవు ఇవ్వడంతో మూతపడ్డాయి.

## సుప్రీంకోర్టులో న్యాయదేవత కొత్త విగ్రహం



**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** సుప్రీంకోర్టులో కొన్ని మార్పులతో కొత్త న్యాయదేవత (లేడీ ఆఫ్ జస్టిస్) విగ్రహం దర్శనమిచ్చింది. చట్టం గుడ్డిది కాదన్న సందేశాన్నిచ్చేలా న్యాయదేవత కళ్లకు కట్టి ఉండే నల్ల రిబ్బన్‌ను తొలగించడంతో పాటు అన్యాయాన్ని శిక్షించడంలో ప్రతీకగా నిలిచే చేతిలోని ఖడ్గం స్థానంలో రాజ్యాంగాన్ని కొత్త విగ్రహంలోచేర్చారు. న్యాయదేవత మరో చేతిలో కనిపించే త్రాసును అలాగే ఉంచారు. సుప్రీంకోర్టులోని న్యాయమూర్తుల గ్రంథాలయంలో ఈ కొత్త విగ్రహం కనిపించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ ఆదేశాల మేరకు న్యాయదేవత విగ్రహంలో మార్పులు చేసినట్లు సమాచారం. బ్రిటిష్ వలసవాద చట్టాలకు స్వస్తి పలుకుతూ కొత్త చట్టాలను అమల్లోకి తెచ్చిన నేపథ్యంలో న్యాయదేవత విగ్రహంలోనూ మార్పులు చేయాలని గతంలోనే జస్టిస్ చంద్రచూడ్ సూచించారు. న్యాయదేవత కళ్లకు గంతలు అవసరం లేదు. చట్టం ఎప్పుడు గుడ్డిది కాదు. అది అందరినీ సమానంగా చూస్తుంది.

## అరకులోయలో గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

### అరకు గృహనిర్మాణ శాఖ డిఈఈ రాజుబాబు



అరకులోయ, అక్టోబర్ 16, ప్రభాతవార్త

అరకులోయ మండలంలో ప్రధాన మంత్రి జన్మన్ యోజన పథకం కింద జరుగుతున్న గృహ నిర్మాణం పనులు వేగవంతం చేయాలని గృహ నిర్మాణ శాఖ డిఈఈ రాజుబాబు అన్నారు. గురువారం మండలంలో పర్యటించిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని సుంకరమెట్ట పంచాయతీలో సంఘం వలస, దాబుగుడ, పెద్ద గంగగుడ, పిరిబంద గ్రామాలను సందర్శించి లబ్ధిదారులకు గృహ నిర్మాణం వేగవంతం చేయాలని తెలిపినట్లు చెప్పారు. సందర్భంలో భాగంగా గృహ నిర్మాణ లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నా మని, గృహ నిర్మాణం పనులు వేగంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. అరకులోయ మండల వ్యాప్తంగా నూతనంగా 2166 గృహాలు మంజూరయ్యాయని, మొదటి విడత లో 1404 గృహాలు నిర్మాణాలు చేపట్టదలుచుకున్నామని, అలాగే రెండవ విడత గా 762 గృహ నిర్మాణాలు చొప్పున నిర్మాణాలు చేపడతామని ఆయన తెలిపారు. నిరుపేద గిరిజనులకు ప్రభుత్వం ప్రధానమంత్రి జన్మన్ యోజన పథకం ప్రవేశపెట్టిందని, ఒక గృహ నిర్మాణానికి 2లక్ష 39 వేల చొప్పున ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని, గృహ నిర్మాణం చేపట్టిన మొదటి వారం రోజుల్లోనే బిల్లులు ప్రభుత్వం చెల్లిస్తుందని, మంజూరైన ప్రతి ఒక లబ్ధిదారులు నూతన గృహ నిర్మాణాలు ప్రారంభించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పివిటిజీలకు ప్రభుత్వం ప్రధానమంత్రి జన్మన్ యోజన పథకం గృహ నిర్మాణాలు మంజూరు చేస్తుందని, మంజూరైన గృహాలకు నిర్మాణం అవకాశాలను ఉపయోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ శెట్టి కాంతి, సుంకర్ మెట్ట సర్పంచ్ చిన్నబాబు, గ్రామస్తులు గృహ నిర్మాణ వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.

## కించవానిపాలెం, కొయ్యూరులో పొలం పిలుస్తుంది...!



### రైతులకు పంటలపై అవగాహన : ఏవో ఉమాదేవి

కొయ్యూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త

మండలంలోని కించవానిపాలెం కొయ్యూరు రైతు సేవ కేంద్రాల్లో గురువారం మండలవ్యవసాయ అధికారిని ఉమాదేవి పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రైతులను ఉద్దేశించి ఏవో ఉమాదేవి మాట్లాడుతూ వరి పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి బ్యాక్టీరియల్ ఎండు తెగులు, దోమపోటు గమనించడం జరిగింది. ఎండు తగులు సోకిన పుడు మొక్కలు వర్షంలోనికి మారి ఎండిపోవడం జరుగుతుంది నివారణకు యూరియా వాడకూడదని సూచించడం జరిగింది వెయ్యాలని సూచించడం జరిగింది దోమ నివారణకు ఇమిడక్లోప్రిడ్ 0.25 ఎం ఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేసి తగు నివారణ చర్యలు చేపట్టాలని రైతులకి సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ రాజేష్, గొర్రె పశువులకు సంబంధించిన వాటి వ్యాధుల గురించి వివరించడం జరిగింది రైతులు గ్రామ సర్పంచులను వచ్చేనెల 15వ తారీకు కల్లా ఇలాంటి కొత్త క్యాంపులు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారని ఆమె వివరించారు ఈ కార్యక్రమంలో సంబంధిత మండ గ్రామ సర్పంచులు శ్రీకాంత్ మూర్తి పడల్, మాజీ ఎంపీటీసీ శివరామరాజు రైతులను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. రైతు సేవా కేంద్ర సిబ్బంది విహెచ్ఏలు ప్రభాకర్, విపిఏ రాజు పాల్గొనడం జరిగింది.

## మధ్యాహ్న భోజనం తనిఖీ సంతృప్తి..



నక్కపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపీటీసీ సభ్యులు ఆకస్మికంగా తనిఖీ చేశారు.టీడీపి నాయకులతో కలిసి తయారు చేసిన భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. స్కూల్ కమిటీ చైర్మన్ కమిటీ బాబూరావు, టీడీపి నాయకులు పల్లా రాంబాబు, నాగరాజు తదితరులు ఉన్నారు.

## సామినేని ఉదయభాను సత్కరించిన "బోడపాటి"



నక్కపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త

ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులుగా సామినేని ఉదయభాను పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియమించిన సందర్భంగా రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి బోడపాటి శివ దత్తు గురువారం మర్యాదపూర్వకంగాకలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన పలు విషయాలు సామినేని ఉదయభానుతో మాట్లాడారు.

## కారణజన్ములు వాల్మీకి మహర్షి : జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్



అనకాపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త

రాముని జీవితాన్ని కావ్యరూపంలో అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. మహర్షి "వాల్మీకి" జయంతి వేడుకలు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టరు విజయకృష్ణన్, జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవితో కలిసి వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ శ్రీరామకథను రామాయణ మహాకావ్యంగా రచించిన వాల్మీకి మహర్షి కారణజన్ముడని తెలిపారు. రామాయణంలోని రాముని జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రామాయణ కావ్యం ప్రేమానురాగాలకు ప్రతీక అని, రాముడు నేర్పిన విలువలను మన భావితరాలకు అందించాలని తెలిపారు. రామాయణంలోని సంఘటనలు మనిషి జీవితంలో ప్రతి దశలోను కనిపిస్తాయని తెలిపారు.ఎటువంటి మాటపడకుండా, మచ్చలేకుండా రాముడు పరిపాలించి తన ఆదర్శంగా నిలిచారని, వారి స్ఫూర్తిగా ప్రతి ఉద్యోగి కూడా నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవి మాట్లాడుతూ బోయిడిగా జీవనాన్ని సాగించిన కృషినాను సప్తర్షుల ఆశీస్సులతో మహర్షి వాల్మీకిగా మారి రామాయణ కావ్యాన్ని మధురమైన సంస్కృత భాషలో నిర్మించారని తెలిపారు. రామాయణ కావ్యంలో ఏదైనా సాధించవచ్చని వాల్మీకి మహర్షి నిరూపించారని, వారి స్ఫూర్తితో ప్రతి వ్యక్తి సాధన చేసి వారి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, ఎస్ డిసి సుబ్బలక్ష్మి,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఆర్.రాజేశ్వరి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పాడేరు పట్టణంలో ప్రారంభం అయిన కొత్త మద్యం షాపులు వ్యాపారం

### ఒకే చోట మూడు మద్యం షాపులు



పాడేరు,అక్టోబర్17,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలో నూతనంగా రెండు మద్యం షాపులు గురువారం ఆయా షాపులు వ్యాపారం ప్రారంభించారు.పాడేరు పట్టణంలో నాలుగు మద్యం షాపులకు గాను కాంప్లెక్స్ రోడ్డులో ఎదురెదురుగా కొత్త మద్యం షాపులను ప్రారంభించారు. అయితే పూర్తి స్థాయిలో సరుకు లేకపోయినా లాంఛనంగా ఉన్న కొద్దిపాటి సరుకుతో మద్యం వ్యాపారం ప్రారంభించారు.మరో రెండు మద్యం షాపులను శుక్రవారం ప్రారంభించేందుకు లైసెన్స్ దారులు సన్నాహాలు చేస్తున్నారు. పాడేరు పట్టణంలో నాలుగు షాపులకు అనుమతులు ఉండగా కాంప్లెక్సు రోడ్డు లో ఒకే చోట మూడు మద్యం షాపులు ఏర్పాటు చేస్తుండగా ఒక వైన్ షాపు శ్రీనివాస లాడ్జి ఎదురుగా గతంలో ప్రభుత్వ వైన్ షాపు ఉన్న భవనంలో నేడు ప్రారంభించేందుకు నిర్వాహకులు సిద్ధం చేస్తున్నారు.

## కార్యాలయాల్లో నాయకుల చిత్రపటాలు..



నక్కపల్లి, అక్టోబర్ 17,ప్రభాతవార్త

ఎస్. రాయవరం మండలం పెట్టు గొల్లపల్లి సచివాలయంలో సర్పంచ్ అల్లు నరసింహామూర్తి ఆధ్వర్యంలో గురువారం పలువురు నాయకులు చిత్రపటాలను ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, పీఎం మోదీ, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ఫోటోలను ఏర్పాటు చేశారు.

## గ్రామాల్లో పారిశుధ్య సమస్య రాకుండా పనిచేయాలి : ఎంపీడీఓ

రాజవొమ్మంగి, అక్టోబరు 17, ప్రభాతవార్త



గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు రాకుండా అందరూ ఐక్యంగా పనిచేయాలని పంచాయితీ కార్యదర్శులు, సచివాలయాల ఉద్యోగులకు ఎంపీడీఓ యాదగిరేశ్వర రావు సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్య కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్, ఇంజనీరింగ్ అసి స్టెంట్స్‌తో సమావేశం జరిగింది. వీధులు, పబ్లిక్ రోడ్లు శుభ్రత, స్మశానవాటికలు శుభ్రం చేయటం, క్లాప్ మిత్రలను ఏర్పాటు చేసుకోవటం, డస్ట్ బిన్స్ వాడకంతో బాటు పలు అంశాలపై చర్చించారు. పంచాయితీ కార్యదర్శులు కోటేశ్వరరావు, కిషోర్, సూరిబాబు, వంశీ, శిరీష, బాలురెడ్డి, నాగూర్ వల్లీ, పావని, రాంబాబు, శ్రీనివాస్, రాంబాబు, హేమశ్రీ, కృష్ణమూర్తి, డిజిటల్ అసిస్టెంట్స్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.



## మహాన్నదన వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మన్యాల

విశాఖపట్నం అక్టోబర్ 17, ప్రభాతవార్త

దసరా ఉత్సవాల్లో భాగంగా గురువారం 29వ వార్డు రామజోగిపేట, శ్రీసాయి దుర్గా ఆటోస్టాండ్ డ్రైవర్లు ఆధ్వర్యంలో ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా మహాన్నదనం కార్యక్రమం చేపట్టారు. జనసేన నాయులు మన్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ భక్తులకు భగవంతునికి సేవ చేస్తే చాలా సంతృప్తి ఉంటుందని ఆధ్యాత్మిక దైవచింతన అలవాటు చేసుకుని ప్రతి ఒక్కరికీ సేవా చేసే గుణాన్ని అలవరుచుకోవాలని భక్తులందరికీ మహాన్నప్రసాదం వితరణ కార్యక్రమంలో తనని భాగస్వామ్యం చేయడం చాలా ఆనందంగా ఉంది అని ఖచ్చితంగా భగవంతునికి సేవకు సంబందించిన ఏ విషయం లోనైనా తన సహాయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటుంది అని తెలిపారు.

## భూసమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి : నూతన తహసిల్దార్ కుమారస్వామి



కొయ్యూరు అక్టోబర్ 17 ప్రభాతవార్త

గత కొన్నేళ్లుగా పేరుకుపోయిన భూ సమస్యలను పరిష్క రించేందుకు తన స్థాయిలో తనవంతు కృషి చేస్తానని నూతన తహసిల్దార్ కుమారస్వామి స్పష్టం చేశారు. గురు వారం ఆయన స్థానిక విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ రెవెన్యూ గ్రామ సభల్లో భూముల రీసర్వే పై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తానని, మండలంలోని 33 పంచాయతీల రైతుల నుండి వినతులు స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు తన వంతు పాత్ర పోషిస్తానన్నారు. విద్యార్థులకు వివిధ ధృవపత్రాల నిమిత్తం ఎటువంటి జాప్యం జరగకుండా చూస్తానన్నారు. అ కార్యక్రమంలో ఆర్ ఐ దొర, పలువురు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ఏపీఐఐసీ గ్రామసభలు..

నక్కపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భూసేకరణ జరిగిన గ్రామాల్లో రైతుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ఏర్పాటు చేసిన గ్రామసభలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని డిఎల్ పురం, అమలాపురం శివారు మూలపర్ర గ్రామాల్లో తాసిల్దార్ ఆర్. నరసింహామూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు రైతులు భూ సేకరణ విషయంలో ఇచ్చిన హామీలు ప్రకారం నిర్వాసితులకు చెందాల్సిన ప్యాకేజీ మిగతా రాయితీలు చెల్లించాలని కోరారు. కొంతమేరకు రావలసిన పరిహారం అందలేదని పలువురు నిర్వాసితులు సభలో విన్నవించుకున్నారు. ఇదిలా ఉండగా మూలపుర గ్రామంలో ఉపసర్పంచ్ గంట నరసింగరావు, సర్పంచ్ పెదపూడి శంకర్రావు తో పలువురు రైతులు తాసిల్దార్ ఆర్ నరసింహామూర్తికి వినతి పత్రం అందజేశారు. ఆర్‌ఆర్ ప్యాకేజీ విషయంలో రీ-సర్వే చేయాలని గ్రామ కంఠం, దారిబాటలకు సంబంధించిన ప్యాకేజీ ఇవ్వాలని కటాఫ్ డేట్ పెంచాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో పరిశీలించి జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తాసిల్దార్ చెప్పారు. భూ సేకరణ జరుగుతున్న గ్రామాల్లో తాసిల్దార్ ఆర్. నరసింహామూర్తి నిర్వాసితులతో చర్చిస్తున్న విషయాలు సంతృప్తి కలిగిస్తున్నాయని, పలువురు రైతులు వాపోయారు ఏపీఐఐసీ అధికారులు రవికుమార్, ఉపతాహసిల్దార్ అన్నాజీ రావు, ఆర్ఐ కన్నబాబు, వీఆర్వోలు తదితరులు ఉన్నారు.

## మత్స్య గెడ్డలో నాటు పడవ మునక యువకుడు గల్లంతు..

### సంఘటన స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు, రెవెన్యూ సిబ్బంది..

### -లభ్యం కానీ యువకుడి మృతదేహం -ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలను పంపనున్న జిల్లా కలెక్టర్

ముంచంగిపుట్టు అక్టోబర్ 17, ప్రభాతవార్త



మత్స్య గెడ్డలో గురువారం ప్రమాదవశాత్తు నాటు పడవ మునిగిన ఘటనలో యువకుడు కొర్ర వేణుగోపాల స్వామి అనే యువకుడు గల్లంతయ్యాడు.వివరాల్లోకి వెళితే, అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం సీ తగుంట పంచాయతీ రోగులపేట గ్రామానికి చెందిన గిరిజన యువ వివాహితుడు కొర్ర వేణుగోపాల స్వామి 25 గురువారం ఉదయం రోగులపేట.గ్రామం నుండి ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయతీ పెద్దపేట గ్రామం లో వ్యవసాయ పనిముట్లు సానపట్టిం చడానికి నాటుపడవపై పెద్ద పేట గ్రామానికి బయలు దేరాడు. పెద్దపేట గ్రామ సమీపంలో 50 మీటర్ల.దూరంలో ఉండగా నాటుపడవకు రంధ్రం ఉండడంతో నీరు పూర్తిగా రంధ్రం ద్వారా పడవలోకి ప్రవేశించడంతో నాటు పడవ మునిగిపోవడంతో పడవతోపాటు యువకుడు వేణుగోపాల్ సైతం మచ్చగడ్డలో మునిగిపోయాడు. సమీపంలో చేపల వేటకు వెళ్ళిన కొంతమంది గమనించి సమీప గ్రామాల వారికి సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, వీఆర్వో శ్రేణులు ముంచంగిపుట్టు ఎస్సై కే రవీంద్రకు, తాసిల్దార్ నరసమ్మకు సమాచారం అందించడంతో వీరంతా కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం గల్లంతైన వేణుగోపాలస్వామి కోసం స్థానిక యువకులు గజ ఈత గాళ్ళ సహాయంతో మత్స్యగెడ్డ లో సాయంత్రం 6 గంటల వరకు గాలింపు చర్యలు చేపట్టారు. అయినప్పటికీ వేణుగోపాల స్వామి ఆచూకీలభ్యం కాకపోవడంతో తాసిల్దార్ నర్సమ్మ ఈ విషయాన్ని అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌కు తెలియజేయడంతో స్పందించిన జిల్లా కలెక్టర్ శుక్రవారం ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలను పంపనున్నట్లు తాసిల్దార్ నర్సమ్మ తెలిపారు. మత్స్య గెడ్డలో గల్లంతయి వ్యక్తి సీతగుంట పంచాయతీ రోగులపేట గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. సంఘటన విషయాన్ని తెలుసుకున్న సీతగుంట పంచాయతీ సర్పంచ్ పి మాధవరావు సంఘటన స్థలంలో చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మత్స్యగెడ్డలో గల్లంతయిన యువకునికి భార్య ఉన్నారు. ఉన్నత అధికారులు స్పందించి విశాఖ పట్నం నుండి గజ ఈతగాళ్లను రప్పించి గెడ్డలో గల్లంతయిన వేణుగోపాల స్వామి ఆచూకీని కనుగొనాలని కుటుంబసభ్యులు కోరుతున్నారు.

## తహశీల్దార్‌ను సన్మానించిన కాంట్రాక్ట్ సేల్స్ మెన్లు

కొయ్యూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త



గురువారం తహశీల్దార్ కార్యాలయంలో కాంట్రాక్ట్ సేల్స్ మెన్లు, డీలర్లతో తాసిల్దార్ కుమారస్వామి సమావేశం నిర్వహించారు. ప్రతి నెల జరుగుతున్న పంపిణీ పై వివరాలు ఆరా తీశారు. కాంట్రాక్ట్ సేల్స్ మెన్లు, డీలర్ల సమస్యలను, ఇబ్బందులు అడిగి తెలుసుకున్న తహసిల్దార్ వాటి పరిష్కారానికి తన వంతు చర్యలు తీసుకుంటానన్నారు. ఈ సమావేశం అనంతరం తాసిల్దార్ కుమారస్వామిని కాంట్రాక్ట్ సేల్స్ మేన్లు, డీలర్లు ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేరేళ్లబంధ రంగారావు, బాలారేవుల సూరబోయిన చిన్నిబాబు, అంతాడ గంగరాజు, సురేంద్రపాలెం లోవకుమార్,చీడిపల్లి రాజు, మంప అనసూయ,డౌనూరు బోనంగి సత్యవతి, సింహాచలం,శ్రీనివాస్, రవణమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే సుందరపు..

ఎలమంచిలి, అక్టోబర్ 17, ప్రభాతవార్త

కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మర్యాదపూర్వకంగా కలిసిన ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. నియోజవర్గంలోని స్థానిక పరిశ్రమంలో గల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు దీనిపై పరిష్కారం పై సహకరించవలసిందిగా కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సుభాష్. సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌తో పాటు మనోపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు..

నక్కపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రారంభించిన రెవె న్యూ సదస్సులు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మం డలంలోని తహశీల్దార్ ఆర్.నరసింహామూర్తి ఆధ్వ ర్యంలో గురువారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని రమణయ్యపేట గ్రామంలో ఈ సదస్సు నిర్వహించగా తాసిల్దార్ ఆర్.నరసింహామూర్తి రెవెన్యూ సదస్సుల ప్రాధాన్యతను వివరించారు. అనంతరం రీసర్వేకి సంబంధించిన పలు ఆంతర్యాలను వినతి పత్రాల రూపంలో రైతులు అందజేశారు. తాసిల్దార్ ఆర్.నరసింహామూర్తి మాట్లాడుతూ రీ- సర్వేలో అభ్యంతరాలు ఉన్నాయని 16 మంది రైతులు వినతి పత్రాలు అందజేశారని, మరో ముగ్గురు రైతులు భూములకు సంబంధించిన పలు అభ్యంతరాలు ఉన్నాయని తెలియజేశారని చెప్పారు. ఉప తాసిల్దార్ అన్నాజీ రావు, వీఆర్వోతోపాటు గ్రామసభలో సర్పంచ్ కర్రీ శ్రీను, గ్రామస్తులు కర్రీ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## పల్లె పండుగ కార్యక్రమంలో లక్ష రూపాయలు అభివృద్ధి -కోటి 50 లక్షలు పనులకు శంకుస్థాపన

మాకవరపాలెం సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



మాకవరపాలెం మండలంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పైడిపాల పాపయ్యపాలెం ముసిడిపాలెం చామంతిపురం పెద్దిపాలెం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మండలపార్టీ అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు మాట్లాడుతూ పైడిపాల గ్రామానికి రూ.30 లక్షల పాపయ్య పాలానికి రూ.30లక్షలు చామంతిపురం పంచాయితీకి రూ.30 లక్షలు పెద్దిపాలెం పంచాయతీకి రూ.30 లక్షలు అభివృద్ధి కు మంజూరు చేసినట్లు ఆర్ వై పాత్రుడు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు అల్లు రామునాయుడు పైడిపాల టిడిపి నాయకులు సిద్ధపత్తుల శీను వబ్బల రెడ్డి వరబాబు ఎర్ర తాతబాబు రుత్తల రమణమ లగుడు శ్రీనివాసరావు పోతల అర్జున్ రావు వంటాకుల శ్రీరామ్ బోలం సన్నీ బాబు రుత్తల నానాజీ పైలా సత్తిబాబు ఎంపీడీవో సీతామహాలక్ష్మి ఏపీవో వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపాలెంలో రెవెన్యూ సదస్సు





గొలుగొండ అక్టోబర్ 17, ప్రభాతవార్త

రీ సర్వే జరిగిన గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు గురువారం తహశీల్దార్ శ్రీనివాసరావు ప్రారంభించారు. కొత్తపాలెం రెవెన్యూ గ్రామం లో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతుల నుండి వినతులు స్వీకరించారు గత ప్రభుత్వం లో జరిగిన రీ సర్వేలో నమోదైన భూముల వివరాల పై ఏవైనా సందేహాలు ఉంటే దరఖాస్తు ద్వారా తెలియజేయాలని సూచించారు. 22 గ్రామాల్లో రీ సర్వే జరిగిందని నేటి నుంచి ప్రారం భించిన రెవెన్యూ సదస్సులు 22 గ్రామాల్లోని అన్నారు. రైతుకు అందించిన పట్టాదార్ పాస్ పుస్తకంలో ఏవైనా తప్పిదాలు ఉంటే దరఖాస్తులు అందించవచ్చు అన్నారు. వివరాలను నమోదు కాకపోయినా ఈ సదస్సులో తెలియజేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి, గెద్దం ఆనంద్, డిప్యూటీ తాహశీల్దార్ చైన్లు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దనే నేత్ర సంరక్షణా సేవలు



ఆరిలోవ, అక్టోబర్ 17, ప్రభాతవార్త

రోగులకు ఇంటి వద్దనే సమగ్ర నేత్ర సంరక్షణను ప్రత్యే క్షంగా అందించాలనే ఆలోచనతో ఎల్వీప్రసాద్ నేత్ర వైద్య మరియు స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంక్ భాగస్వామ్యంతో ఎల్విపిఇఐ హోమ్ అనే నేత్ర సంరక్షణ సేవలు ప్రారంభించారు. ముఖ్యం గా వృద్ధులు, చలన సంబంధిత సమస్యలు ఉన్న వారికి నాణ్యమైన కంటి ఆరోగ్య సంరక్షణ అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సేవలు సంస్థకు ఒక ఫోన్ కాల్ ద్వారా షెడ్యూల్ చేసుకోవచ్చు. దాని తరువాత శిక్షణ పొందిన ఒక విజన్ టెక్నీషియన్ లేదా ఆప్టోమెట్రిస్ట్ రోగి ఇంటిని వద్దకు వచ్చి కంటి పరీక్ష చేస్తారు. స్టాండర్డ్ ఛార్టర్డ్ సస్టైనబిలిటీ అధిపతి కరుణా భాటియా మాట్లాడుతూ నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అందరికీ అందుబాటులో ఉంచడం, నేత్ర సంరక్షణా రంగంలో సామర్థ్యాన్ని వ్యూహాత్మకంగా నిర్మిస్తు న్నా మన్నారు. నేత్ర సంరక్షణను ప్రజల ఇంటివద్దకు తీసుకువెళ్లాడానికి ఎల్విపిఇఐ వ్యూహాత్మక చొరవతో ఎల్విపిఇఐ హోమ్ సమాంతరంగా ఉందన్నారు. ముఖ్యంగా దృష్టి హాని కలిగించే వ్యాధులున్న వృద్ధ రోగుకులు, సంరక్షణ కొనసాగింపును నిర్ధారించడానికి ప్రయోగాత్మకంగా మొదటి సారి చేయబడిందన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ మాధవ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన వైద్య ఆరోగ్య శాఖ

విశాఖపట్నం, అక్టోబర్ 17, ప్రభాతవార్త



రాష్ట్ర బిజెపీ నాయకులు మాజీ ఎమ్మెల్సీ మాధవ్ ని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది కలిసారు. 2002డిఎస్సీ ద్వారా నియమించబడి కాంట్రాక్ట్ విధానంలో పనిచేయు చున్న ఎంపీహెచ్‌ఏ మెల్ లకు ఆర్‌పిఎస్-2022 ప్రకారం 100శాతం గ్రాస్ శాలరీ (పే ప్లస్ డిఏ ప్లస్ హెచ్‌ఆర్‌ఏ) వర్తింపజేస్తూ హెచ్‌ఎం అండ్ ఎఫ్‌డబ్ల్యూ (ఐ2) ఇచ్చిన జీవో ఎంఎస్.నెం 167 సెప్టెంబర్ 14వ తారీఖున అమలు పరుచుట గురించి విన్నవించుకోవడం జరిగింది. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు. ఈకార్యక్రమంలో మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్లో హెల్త్ అసిస్టెంట్లు శ్రీనివాస్ రెడ్డి, గణేష్ కరణ్ సత్యనారాయణ, పి రామకృష్ణ షేషు బాబు, జి సత్యనారాయణ శ్యామ్, సాయి కిరణ్ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కోసం మెటా సేఫ్టీ క్యాంపెయిన్

ఆరిలోవ, అక్టోబర్ 17, ప్రభాతవార్త

రోజు రోజుకి పెరుగుతున్న ఆన్లైన్ మోసాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకుగాను మెటా తన సేఫ్టీ క్యాంపెయిన్ 'స్కామ్స్ సే బచో' ను ప్రారంభించింది. ఆన్‌లైన్ సా ౦మ్‌ల నుండి ఎలా సురక్షితంగా ఉండాలో, సురక్షితమైన డిజిటల్ పద్ధతులను ఎలా ప్రచారం చేయాలో ప్రజలకు తెలియజేయడానికి బాలీవుడ్ స్టార్ ఆయుష్మాన్ ఖురానాతో భాగస్వామ్యం చేసుకుంది. ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ, ఇండియన్ సైబర్ క్రైమ్ కో ఆర్డినేషన్ సెంటర్, ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ మంత్రిత్వశాఖ సహకారంతో ప్రారంభించబడిన మెటా ప్రచారం దేశంలో పెరుగుతున్న స్కామ్‌లు, సైబర్ మోసాల కేసులను ఎదుర్కోవడానికి ప్రభుత్వ లక్ష్యానికి మద్దతునిస్తూ ఆన్‌లైన్‌లో ప్రజలను రక్షించడానికి కంపెనీ నిబద్ధతను తెలియజేస్తుంది. ఇది వినియోగదారులకు వారి ఆన్‌లైన్ భద్రతను నియంత్రించే గొప్ప అవకాశాన్ని అందిస్తుంది.

## ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయలకు ఘన నివాళులర్పించిన ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ

అగనంపూడి, అక్టోబర్ 17, ప్రభాతవార్త

జీవీఎంసీ 85వ వార్డు గొన్నవానిపాలెంలో ఉన్న కృష్ణదేవరాయలు విగ్రహానికి ఆయన వర్ధంతి సందర్భంగా బలిరెడ్డి సత్యనారాయణ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దక్షిణ భారతదేశం పరిపాలలించిన మహావీరుడు శ్రీకృష్ణ దేవరాయలని ఆయన కృషి తో తెలుగు భాష కు ప్రాచీన హోదా వచ్చిందని రైతుల సంక్షేమం గురించి చెరువులు నేలబావులు తవ్వించిన ఘనత ఆయనదే అనిదే తిరుపతి సింహాచలం దేవాలయాలను ఆయన సందర్శించి విలువైన ఆభరణాలు బహూకరించడం జరిగిందని కాపు జాతి ముద్దుబిడ్డ అయినా శ్రీకృష్ణదేవారాయలు పేరుపై ప్రభుత్వం పథకాలను నామకరణ చేయాలని దానికి ప్రభుత్వం చొరవు తీసుకోవాలని కోరారు. వికాస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి డా. కరణం జోగినాయుడు సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలోలో గొన్న అప్పారావు సిహెచ్ అప్పలరాజు పి గురునాధ్‌రావు వైజానికిరామ్ ఈ సూర్యనారాయణ డిఎం నాయుడు పాల్గొన్నారు.

## ఆరిలోవ సీఐగా మల్లేశ్వరరావు బాధ్యతలు స్వీకరణ

ఆరిలోవ, అక్టోబర్ 17, ప్రభాతవార్త



ఆరిలోవ లాండ్ అండ్ అర్డర్ సీఐగా హెచ్. మల్లేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో డిసిఆర్‌బి గా విధులు నిర్వహించిన ఆయన ఆరిలోవ స్టేషన్‌కు సీఐగా బదిలీపై వచ్చారు. గతంలో ఆరిలోవలో సీఐగా పని చేసిన జీ. గోవిందరావు రెంజ్ విఆర్‌కు బదిలీపై వెళ్ళారు. సీఐ మల్లేశ్వరరావుకు స్టేషన్ సిబ్బంది పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం సేషన్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన పెండింగ్ కేసు వివరాలు తెలుసుకున్నారు. నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి సిబ్బందిని సమన్వయ పరుస్తూ ముందుకు వెళ్తామన్నారు. రౌడీషీటర్ల ఆగడాలకు చెక్ పెడుతూ, నేరాల నివారణకు కృషి చేస్తామని తెలిపారు.

## జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్ 2

ఆరిలోవ, అక్టోబర్ 17, ప్రభాతవార్త

జీ తెలుగు ఛానల్ నటీనటులను ప్రోత్సహించేందుకు ప్రతి ఏడాదిలాగే 2024 సంవ త్సరానికి గానూ ప్రతిష్టాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డ్సులను ఘనంగా నిర్వహించినట్లు టాలీవుడ్ ప్రముఖులు, జీ తెలుగు తారల సందడితో కోలాహలంగా జరిగిన ఈ కార్యక్రమం మొదటి భాగం ఇప్పటికే ప్రసారం కాగా, రెండో భాగాన్ని ప్రసారం చేసేందుకు సిద్ధమైందని మీడియా ప్రతినిధి తెలిపారు. ఈ మెగా ఈవెంట్ పార్ట్-2 ను ఈ శనివారం మీముందుకు తెచ్చేందుకు సిద్ధమైందని అలరించే ప్రదర్శనలు, హృదయాన్ని హత్తుకునే క్షణాలు, మరపురాని అనుభవాలతో తెలుగు టెలివిజన్ స్ఫూరిని ప్రతిబింబించే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్-2 ఈ నెల 19 సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానుందన్నారు.


**పంజాబ్ నేషనల్ బ్యాంక్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
... విశ్వాసానికి మరో పేరు !

రికవరీ డిపార్ట్‌మెంట్, సర్కిల్ ఆఫీస్ : ఎం.వి.ఆర్. వినాయగర్ ట్రేడ్ సెంటర్, 8వ అంతస్తు, డి.నెం.9-1-45/2/9/1, విఐపి రోడ్డు, సిబిఎమ్ కాంపౌండ్, విశాఖపట్నం-530003 (ఆంధ్రప్రదేశ్).

**డిమాండ్ నోటీసు**
(ఋణగ్రహీత/హామీదారుకు 60 రోజుల నోటీసు)

టు: తేది.01-10-2024

**శ్రీ మొగిలి వెంకటరావు,** తండ్రి : సింహాచలం, ఫ్లాట్ నెం.203, మొదటి అంతస్తు, ఫార్చ్యూన్ ఈస్ట్, డోర్ నెం.3-33/8, బక్కన్నపాలెం గ్రామం, పిఎమ్ పాలెం, విశాఖపట్నం - 530048. **శ్రీమతి మొగిలి జ్యోతి కుమారి,** భర్త: ఎమ్.వెంకట రావు, ఫ్లాట్ నెం.203, మొదటి అంతస్తు, ఫార్చ్యూన్ ఈస్ట్, డోర్ నెం.3-33/8, బక్కన్నపాలెం గ్రామం, పిఎమ్ పాలెం, విశాఖపట్నం - 530048.

డియర్ సర్,

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI) యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు.

విషయం: మీరు హౌసింగ్ లోన్ (ఖాతా నెం.18866011000212) మా అనకాపల్లి బ్రాంచ్ (188610) నుండి లోన్ పొందియున్నారు.

మా పంజాబ్ నేషనల్ బ్యాంక్, అనకాపల్లి బ్రాంచ్ (188610) నుండి మీరు దిగువ పేర్కొన్న ఋణసౌకర్యములు పొందియున్నారు.

| వ.నెం | సౌకర్యం | పరిధి (రూ.) | 01-10-2024 నాటికి మొత్తం బకాయి (రూ.) |
|---|---|---|---|
| 1 | హౌసింగ్ లోన్ (18866011000212) | రూ. 24,60,000/- | రూ. 25,19,068.48 పై |

రిజర్వు బ్యాంకు వారి మార్గదర్శకాల ప్రకారం సదరు బకాయి వాయిదాలు/వడ్డీ/అసలు చెల్లించుటలో విఫలమైనందున సదరు ఖాతాను **తేది.30.09.2024**న నిరర్ధక ఖాతాగా వర్గీకరించడమైనది. ఈ కారణం వలన పై ఖాతాలను కొనసాగించలేము. అందుచే మేము సదరు బకాయిలు చెల్లించవలెనని కోరుచున్నాము.

**తేది.01-10-2024** నాటికి బకాయి మొత్తము **రూ.25,19,068.48 పై** (అక్షరాల ఇరవై ఐదు లక్షల పంతొమ్మిది వేల అరవై ఎనిమిది రూపాయల నలభై ఎనిమిది పైసలు మాత్రమే) + **తేది.02.10.2024** నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. పై సౌకర్యాల యొక్క బకాయి సెక్యూర్డ్ అయ్యేందుకు మీరు దిగువ ఆస్తులు/ఎసెట్స్ తనఖా ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఏర్పరచినారు.

**ఆస్తి వివరములు:**

**శ్రీ మొగిలి వెంకటరావు & శ్రీమతి మొగిలి జ్యోతి కుమారి గార్ల పేరున గల ఆస్తి :** విశాఖపట్నం - 530041, మధురవాడ, జివిఎమ్‌సి సబ్ రిజిష్టర్డు ఆఫీస్ పరిధిలో, బక్కన్నపాలెం గ్రామం సర్వే నెం.56/D, 56/4A,F, 56/1,56/1A,56/8, 56/6A,56/6C,56/6H,56/4B,C,D,E,55/71,K.T.55/7B,H,L,55/7A,N,S,55/7R, 55/7D,P,U,55/7C,F,G 56/9,56/2 లోని వుడా ఆమోదం పొందిన లే అవుట్ యొక్క వుడా ఎల్.పి.నెం.42/2004, తేది. 04.09.2004 ప్రకారం ప్లాట్ నెం.లు 77, 78, 79 & 80 లోని 1176.19 చ॥గ॥లు లేదా 983.294 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 45 చ॥గ॥లు లేదా 37.62 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల "ఫార్చ్యూన్ ఈస్ట్" మొదటి అంతస్తు నందు 1100 చ॥అ॥లు (కామన్ ఏరియాలతో సహా) ఫ్లింత్ ఏరియా మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 60 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో, కొత్త అసెస్మెంట్ నెం.1086028719, పాత అసెస్మెంట్ నెం.100009/11954, డోర్ నెం.3-33/8తో గల నివాస ఫ్లాట్ నెం.203. **ఫ్లాట్ నెం. 77,78&79లోని 900 చ॥గ॥ల విస్తీర్ణంకు హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.80, **దక్షిణం :** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర :** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం.76. **ఫ్లాట్ నెం. 80లోని 276.19 చ॥గ॥ల విస్తీర్ణంకు హద్దులు : తూర్పు :** ఇతరుల భూమి, **దక్షిణం :** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం.79, **ఉత్తరం :** ఈ లే అవుట్ లోని మిగిలిన భూమి. **మొదటి అంతస్తు నందు 1100 చ॥అ॥ల విస్తీర్ణంతో గల ఫ్లాట్ నెం.203కు హద్దులు : తూర్పు :** లిఫ్ట్ & ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర :** మెట్లు & ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** కామన్ కారిడార్.

మేము మీకు **SARFAESI** (యాక్టు 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం ఈ నోటీసు జారీచేయుచూ మిమ్ములను మొత్తం బకాయి **రూ.25,19,068.48 పై** (అక్షరాల ఇరవై ఐదు లక్షల పంతొమ్మిది వేల అరవై ఎనిమిది రూపాయల నలభై ఎనిమిది పైసలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ & ఇతర ఛార్జీలు పూర్తి చెల్లింపు తేదీ వరకు లెక్కించి ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలెనని కోరుచున్నాము. అట్లు చేయక విఫలమేనచో చట్టబద్దంగా బ్యాంకుకు గల ఇతర అధికారములు ఉపయోగించుటతో పాటు SARFAESI యాక్టులో సెక్షన్ 13(4) లోని ఏదైనా లేదా అన్ని హక్కులు ఉపయోగించుటకు బ్యాంకు వారు నిర్ణయించినారు.

**సెక్యూర్డు బకాయి చెల్లించనట్లయిన బ్యాంకువారు చర్యలు తీసుకొనుటకు నిర్ణయించిన ఆస్తులు వివరములు పైన తెలుపబడినవి.**

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

దయచేసి గమనించవలసినది ఏమనగా సెక్షన్ 13(13) లోని నియమాల ప్రకారం మీరు నోటీసు స్వీకరించిన తదుపరి పై సెక్యూర్డు ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరములు గా బదిలీచేయరాదు. అట్లు చేయుటకు బ్యాంకు అనుమతి తప్పనిసరి, దీనికి వ్యతిరేకంగా వ్యవహరించినచో సదరు యాక్టు ప్రకారం స్టాట్యూటరీ ఇంజంక్షన్/రిస్ట్రైయింట్ ఉపయోగించబడును.

ఏదైనా కారణంగా సెక్యూర్డు ఆస్తులను సాధారణ వ్యాపారం కాక వేరే విధంగా అమ్మిన / లీజుకి ఇచ్చిన దానివల్ల పొందిన సొమ్మును లేదా ఆదాయాలను బ్యాంకు డిపాజిట్/చెల్లింపులు చేయవలెను. అట్లు రాబట్టే సొమ్ములను ప్రత్యేకంగా ఖాతా నిర్వహించవలెను.

*** మాకు ఇతర సెక్యూర్డు ఆస్తుల పైకూడా చర్య తీసికొను హక్కు కలదు.**

*** దయచేసి ఈ నోటీసులోని డిమాండ్ ప్రకారం అనుసరించి మీకు ఇబ్బందిలేకుండా చూసుకోవలెను.** ఒకవేళ మీరు దీనికి వ్యతిరేకంగా వ్యవహరించినచో, తగిన చర్యలు తీసికొని మీ వద్ద నుండి బకాయి మొత్తం ఖర్చులు అయిన ఛార్జీలు అన్నీ రాబట్టుకొనబడును. దీనికి మీరు బాధ్యులు. ఈ నోటీసును ఎటువంటి పక్షపాతం లేకుండా, బ్యాంకువారు డిఆర్‌టి/కోర్టు వారి ఎదుట చట్టబద్దంగా చర్యలు తీసుకొనుటకు గల హక్కులకు భంగం లేకుండాను జారీచేయబడినది.

తేది : 17-10-2024
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్



# మత్స్యగెడ్డలో నాటు పడవ మునక యువకుడు గల్లంతు.....



సంఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు, రెవెన్యూ సిబ్బంది..

లభ్యం కానీ యువకుడి మృతదేహం......

ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలను పంపనున్న జిల్లా కలెక్టర్...

దారెల పంచాయితీ పెద్ద పేట గ్రామ సమీపంలో చోటు చేసుకున్న ఘటన...

8 లో..

## వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు గోల్డ్ మెడల్స్ స్పాన్సర్



నర్సీపట్నం అక్టోబర్, 17 ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లా వెయిట్ లిఫ్టింగ్ మరియు పవర్ లిఫ్టింగ్ పోటీలు సెలెక్షన్లు ఆదివారం 20వ తేదీన నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించనున్నారు. ఇందులో పాల్గొని గెలిచిన వారికి గోల్డ్ మెడల్స్ను స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు స్పాన్సర్ చేశారు. గురువారం ఆ మెడల్స్ను శెట్టిపల్లి జడ్పీహెచ్ఎస్ పీడీ జి. దేవి, నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆర్. శ్రీనివాస్ నాయుడుకు అందజేశారు. ఈ సందర్భంగా పీడీ జి. దేవి మాట్లాడుతూ, బాల బాలికలకు వెయిట్ లిఫ్టింగ్ మరియు అండర్ 17 కేటగిరీలకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఇందులో విజేతలుగా సెలెక్ట్ అయిన వారికి స్టేట్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు తెనాలిలో జరిగే పోటీలలో పాల్గొనే అవకాశం కలుగుతుందని అన్నారు.

# విశాఖలో బయటపడ్డ భారీ స్కామ్



- బిజినెస్ ముసుగులో అమాయకులను ట్రాప్
- విశాఖ కేంద్రంగా ఆరు నెలలుగా నడుపుతున్న ఆర్గనైజ్డ్ సైబర్ ముఠా
- ముఠాకు చైనాతో లింకులు
- నలుగురు యువతులు సహా ఏడుగురు అరెస్ట్
- 699 చెక్ బుక్కులు, 9 ల్యాప్టాప్‌లు, 8మానిటర్లు, భారీగా సిమ్ కార్డులు, కారు, ద్విచక్ర వాహనం స్వాధీనం
- సైబర్ క్రైమ్ పోలీసులను అభినందించిన సీపీ శంఖాబ్రత బాగ్చి

వివరాలు 8లో..



## కల్వర్టు నిర్మించండి..!

మూడు గ్రామాల ప్రజలు వేడుకోలు...

8 లో..









### మత్స్యకారులకు అండగా నిలిచిన హోంమంత్రి అనిత

వివరాలు 8లో..



### ఎలుగుబంటి దాడిలో ఇద్దరికీ తీవ్ర గాయాలు

మిగతా 8 లో..



### జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సుందరపు

- మిగతా 2లో..

## ఘనంగా ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి

-శ్రీరాముని చరిత్రను మానవాళికి అందించిన మహాకవి వాల్మీకి మహర్షి : ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



వివరాలు 8లో..

## హయగ్రీవ భూముల కేసులో మాజీ ఎంపీ ఎంవీవీకి ఊరట..

ముందస్తు బెయిల్ మంజూరు



విశాఖ క్రైం, అక్టోబర్, 17, ప్రభాతవార్త

హయగ్రీవ భూముల కేసులో విశాఖ వైసీపీ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణకు ఊరట లభించింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న బిల్డర్ గద్దె బ్రహ్మాజీ, సీఏ జి.వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణకు కోర్టు షరతులతో కూడిన

8 లో..

## అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటా..

ఉపాధి హామీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గంటా



వివరాలు 8లో..

# ఘనంగా ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి

### శ్రీరాముని చరిత్రను మానవాళికి అందించిన మహాకవి వాల్మీకి మహర్షి

### -ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక, అక్టోబర్, 17, ప్రభాతవార్త

గాజువాక జోన్-6 జివిఎంసి కార్యాలయంలో ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు హాజరయ్యారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్యాద పురుషోత్తముడు శ్రీరాముని దివ్య చరిత్రను మానవాళికి అందించిన గొప్ప ఆదికవి వాల్మీకి మహర్షి అని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కరణంరెడ్డి నరసింగరావు ,గడసాల అప్పారావు,జివిఎంసి జోనల్ కమీషనర్ శేషాద్రి, కార్పొరేటర్లు రాజాన రామారావు, గంధం శ్రీనివాసరావు,చిరంజీవి శ్రీను , ప్రసాదుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిచేసి రుణం తీర్చుకుంటా..

### ఉపాధి హామీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గంటా

భీమిలి, అక్టోబర్, 17, ప్రభాతవార్త

రికార్డు స్థాయి మెజారిటీతో గెలిపించిన అమనాం సహా ఇతర గ్రామాలను అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఉపాధి హామీ పథకం కింద దాకమర్రి, బోడమెట్లపాలెం, అమనాంలలో రూ.77 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేసిన అనంతరం అమనాంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో రాష్ట్రంలోనే రెండో అతి పెద్ద మెజారిటీ ఇచ్చిన నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యమిస్తున్నాయని చెప్పారు. రోడ్లు, డ్రెయిన్లు తదితర పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికీ కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. కూటమి నాయకులు కోరాడ రాజబాబు, రామానాయుడు, గాడు వెంకటప్పుడు, డి.ఎ.ఎన్.రాజు, గంటా నూకరాజు, ఎంపీడీఓ హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

### జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో

# అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సుందరపు



ఎలమంచిలి, అక్టోబర్, 17, ప్రభాతవార్త

విజయవాడ జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన జనవరి కార్యక్రమానికి ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గురువారం హాజరయ్యారు ఈ సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల కష్టాలను ఆయన తెలుసుకుని అర్జీలు సేకరించారు వీటి పరిష్కారానికి ఆయా విభాగాల అధికారులు చర్యలు చేపట్టవలసిందిగా కోరారు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కోటమి ప్రభుత్వంలోని పాలకులంతా పనిచేస్తున్నారని ఆయన వివరించారు

# ఎలుగుబంటి దాడిలో ఇద్దరికి తీవ్రగాయాలు

దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 17, ప్రభాతవార్త

మండలంలోని పిత్తగుడ గ్రామంలో జరిగిన ఎలుగుబంటి దాడిలో ఇద్దరు గిరిజనులకు తీవ్ర గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించి వివరాలు ఆ గ్రామానికి చెందిన కిల్లో లక్ష్మి , కీల్లో కేశవరావు గ్రామానికి సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలోని కాపీ తోటల పనుల నిమిత్తం గురువారం ఉదయం వెల్లారు. అకస్మాత్తుగా ఎలుగుబంటి దాడి చేయడంతో వారిద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న వారి కుటుంబీకులు హుటాహుటిన అంబులెన్స్ లో దుంబ్రిగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ ప్రాథమిక వైద్య సేవలు అందించి అరకులోయ ప్రాంతీయ హాస్పిటల్ కు తరలించినట్లు బాధిత కుటుంబీకులు తెలిపారు.

# కల్వర్టు నిర్మించండి..!

### మూడు గ్రామాల ప్రజలు వేడుకోలు...

ఎలమంచిలి, అక్టోబర్, 17, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని రామారాయుడుపాలెం జంపపాలెం తురంగలపాలెం గ్రామాల ప్రధాన రహదారిలో రామారాయుడుపాలెం సమీపంలో కల్వర్టు శిథిలావస్థలో చేరుకొంది దీని ప్రదేశంలో మినీ బ్రిడ్జి నిర్మించాలని సిఐటియు ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి చింతకాయల శివాజీ మాట్లాడుతూ రామారాయుడుపాలెం సమీపంలో ఉన్నటువంటి కల్వర్టు గత కొన్ని సంవత్సరాలుగా శిథిలావస్థలో ఉన్నది కొండగడ్డ ప్రవహిస్తూ ఉండటం వలన పై రోడ్డు మొత్తం పూర్తిగా పోయిందని అందువల్ల గురువారం ఉదయం కురిసిన వర్షం నీరు కల్వర్టుపై నుంచి వెళ్లడంతో ఈ రోడ్డుపై వేసిన మట్టి కూడా కొట్టుకుపోవడంతో వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయని విద్యార్థులు ప్రజలు నడుచుకుంటూ వెళ్లవలసిన పరిస్థితి వచ్చిందని గతంలో కూడా తరంగలపాలెం గ్రామానికి చెందిన మారిశెట్టి శంకర్ ఎప్పటిలాగే వర్షపు నీరు ప్రభావంలో ఆ కలవరిపై నడిచి వెళుతుండగా ఆ కల్వర్టు శిథిలావస్థలో ఉన్న కారణంగా ప్రమాదవశాస్తూ జారిపడి కల్వర్టు కింద భాగంలో ఉన్న గ్రంథంలో పడి మరణించారని ఇక్కడ మినీ బ్రిడ్జి నిర్మించకపోతే భవిష్యత్తులో ఇంకా ఎన్నో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు ప్రాణాలు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం స్పందించి అక్కడ మినీ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రామారాయుడుపాలెం , తురంగలపాలెం, జంపపాలెం గ్రామాల ప్రజలు మణికంఠ ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు

# మత్స్యకారులకు అండగా నిలిచిన హోంమంత్రి అనిత

నక్కపల్లి, అక్టోబర్, 17, ప్రభాతవార్త

తూర్పుగోదావరి జిల్లాలో పలు ప్రాంతాలకు వేట కోసం వెళ్ళిన మత్స్యకార కుటుంబాల పరిస్థితులు తుఫాను కారణంగా సర్వం కోల్పోవడంతో ఈ విషయం మండలంలోని రాజయ్యపేట గ్రామానికి చెందిన మత్స్యకార నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఆ ప్రాంతం అధికారులతో మాట్లాడి తక్షణ సహాయం అందుచేయమని ఆదేశించారు మండలంలోని రాజయ్యపేట గ్రామం కి చెందిన 50 మత్స్యకార కుటుంబాలు సముద్రపు కోసం తూర్పుగోదావరి జిల్లా నక్క రామేశ్వరం, వాసాల తిప్ప, నేల రేపు , గ్రామాలకు వెళ్లారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మత్స్యకారులకు చాలా ఆర్థికంగా నష్టం జరిగిందని అక్కడ మత్స్యకారుల ద్వారా తెలిసింది.! ఈ విషయాన్ని రాష్ట్ర హెూమ్ మంత్రి వంగలపూడి అనిత దృష్టికి ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు బ్లా కలసి ఫోన్ ద్వారా సమాచారం అందజేయడంతో హుటాహుటిన అక్కడున్న మత్యకారు అధికారులతో ఆమె మాట్లాడి సహాయ చర్యలు ఏర్పాటు చేశారు స్పందించిన మంత్రి అనిత తీరు పట్ల ఆనందం వ్యక్తం చేశారు .

# మాతృ, శిశు మరణాలను తగ్గించండి..



మధురవాడ, అక్టోబర్, 17, ప్రభాతవార్త

ఈ రోజు అనగా తేది. 16.10.2024 న జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన వారి ఛాంబర్ నందు విశాఖపట్నం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వైద్యాధికారి డా.పి.జగదీశ్వర రావు వారు, ప్రోగ్రాం అధికారులను మరియు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి వారిని వైద్య ఆరోగ్య శాఖ కు సంబందించిన అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల సేవలపై వివరంగా సమీక్ష చేశారు. ముఖ్యంగా మాతా, శిశు ఆరోగ్య సేవలు మరియు మాతృ మరణాలు, శిశు మరణాల పై వివరంగా సమీక్ష చేశారు. విశాఖ జిల్లాలో వర్షాలు అధికంగా కురుస్తున్నాయని ప్రాథమిక మరియు పట్టణ ఆరోగ్య కేంద్రములలో సిబ్బంది అందరూ వారి వారి హెడ్ క్వార్టర్ల నందు అందుబాటులో ఉండాలని మరియు త్రాగునీటికి సంబందించిన వనరులను క్లోరినేషన్ చేయించాలని మరియు నీటి నిల్వలు లేకుండా, దోమలు ప్రబలకుండా వైద్య అవగాహన సదస్సులు నిర్వహించాలని మరియు అడల్ట్ బిసిజి వాక్సిన్ అర్హులైన వారందరికి అందేటట్లు చూడాలని అభ ఐడి క్రియేషన్ శతశాతం అయ్యేలా చూడాలని మరియు వ్యాధి నిరోధక టీకాలు అర్హులైన వారందరికీ అందేలా చూడాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశం వద్ద జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు వారు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.గౌరీ శంకర్ వారు, డిఎఎల్‌టిఒ డా.పూర్ణేంద్రబాబు, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.ఎస్.జీవనరాణి, సిఎంఓహెచ్ డా.నరేష్ కుమార్, డా.బి.ఉమావతి, డిపిఎంఒ, ఆరోగ్య శ్రీ సమన్వయ కర్త డా.అప్పారావు, ఆర్‌బిఎస్‌కె సమన్వయకర్త డా.ఎన్.వి.సమత, జిల్లా మలేరియా అధికారి తులసి, శ్రీ నాగభూషణం ఎంపిహెచ్ఇఒ పాల్గొన్నారు.

# విశాఖలో బయటపడ్డ భారీ స్కామ్

విశాఖ క్రైం, అక్టోబర్, 17, ప్రభాతవార్త


అంతర్జాతీయ స్థాయి ఆన్‌లైన్ స్కామ్‌ను విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు బయటపెట్టారు. విశాఖ కేంద్రంగా బిజినెస్ ముసుగులో అలాగే కాస్మొటిక్స్ ముసుగులో అమాయకులను ట్రాప్ చేస్తున్న ఆర్గనైజ్డ్ ముఠాను అరెస్టు చేశారు.ఈ ముఠా ఇప్పటివరకు రూ. 9 కోట్ల అక్రమ లావాదేవీలు జరిపినట్టు గుర్తించారు.. అలాగే ఈ ముఠాకు చైనాతో కూడా లింకులు ఉన్నట్టు గుర్తించారు.దీనికి సంబంధించిన వివరాలను గురువారం మధ్యాహ్నం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు.. ఈ కేసులో ప్రధాన నిందితుడు సాయిరామ్, తైవాన్ లో నివాసం ఉంటున్న అతని స్నేహితుడు సూర్య మోహన్ , వియథాన్‌తో కలిసి ఆర్‌బిఐ అనుమతి లేకుండా పేమెంట్ గేట్‌వే నిర్వహించి, రిజిస్టర్ కాని సిమ్ కార్డులు మరియు మ్యూల్ ఖాతాలను గుర్తుతెలియని మూలాలు నుండి చైనా వ్యక్తుల నుండి కొరియర్ ద్వారా పంపిస్తుండేవారనీ తెలిపారు. ఈ చైనీస్ వ్యక్తులు అందించిన ఖాతాలలో మొత్తాలను క్రెడిట్ చేయడానికి పీస్ పే, గోగు బెట్, గంగా7 వంటి యాప్ ల ద్వారా గ్రూప్ ని ఏర్పాటు చేసి సభ్యులుగా ఆన్ లైన్ ద్వారా గ్రూప్ లోకి వచ్చిన వ్యక్తులకు బెట్టింగ్ యాప్ లు, ఆఫర్లు అంటూ లింక్ లు పంపి డబ్బులు కాజేస్తుంటారన్నారు. సాయిరామ్‌కి సన్నిహితుడైన గిరీష్ అనే వ్యక్తి అనేక మంది యువతులతో ఆన్‌లైన్ బెట్టింగ్ ప్రమోషన్‌ల కోసం కాల్ సెంటర్‌ను నిర్వహించాడనీ దీనికి సాయిరామ్ కి సూర్య మోహన్ మద్దతు ఇచ్చాడన్నారు. ఇరువురు లక్కీ కిస్మత్ బెట్టింగ్ యాప్ బృందం నుండి సిమ్‌లను ఈ మోసాలలో సహాయం చేయడానికి ఇతర బెట్టింగ్ యాప్‌లలో పాల్గొన్న చైనీస్ వ్యక్తులతో పరిచయాలను ఏర్పరచుకున్నారనీ సీపీ చెప్పారు..

సాయిరాం కొంతమంది యువతులకు ప్రతి నెలా 25 వేల రూపాయలు జీతంగా ఇచ్చి స్కామ్‌లో చైనీస్ ఆపరేటర్లు భారతీయ పౌరులను భారీ లాభాల వాగ్దానాలతో ప్రలోభపెట్టడం ద్వారా కోట్లాది రూపాయలను మోసం చేశారు. తద్వారా అమాయక బాధితులను దోపిడీ చేశారు. భారతదేశం అంతటా సిమ్ కార్డులతో అనుబంధించబడిన అనేక మ్యూల్ ఖాతాలు టాస్క్ ఫోర్స్ గుర్తించింది. ఈ చైనీస్ వ్యక్తులు వ్యవస్థీకృత నేరాలకు సంబంధించిన ముఖ్యమైన మనీలాండరింగ్ నేరాలను చేస్తున్నారన్నారు. టి.ఆర్.ఎక్స్ ఆటోమేషింతో పాటు ఈ స్కామ్‌ల కోసం ఉపయోగించిన అనేక మ్యూల్ బ్యాంకు ఖాతాలను ధృవీకరించడం వలన కేసులో నిందితుల ఆధారాలు లభించలేదు. వీటి ద్వారా చైనీయులు, ఇతర ప్రధాన వ్యక్తుల సమాచారం ఎప్పటికప్పుడు పొందేందుకు, ప్రస్తుతం సేకరించిన సమాచారాన్ని %×%4సీ అధికారులతో భాగస్వామ్యం చేసుకుంటూ చైన్ పద్ధతిలో నిందితులను పట్టుకుంటునట్టు తెలిపారు. ఈ కేసులో ఇంకా కొంతమంది నేరస్తులను పట్టుకోవాల్సి వుందని అన్నారు. ప్రజలు మాత్రం ఇటువంటి విషయాలపై పోలీసులు కల్పిస్తున్న అవగాహన సదస్సులు, ప్రచారాన్ని గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కేసులో నలుగురు యువతులుతో సహా ఏడుగురిని అరెస్ట్ చేశామన్నారు. వీరి వద్ద నుండి 699 చెక్ బుక్కులు, 9 ల్యాప్టాప్‌లు, 8 మానిటర్లు, భారీగా సిమ్ కార్డులు, కారు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని విచారణ కొనసాగిస్తున్నట్టు తెలిపారు. ఈ కేసు విషయంలో సైబర్ క్రైమ్ పోలీసులను సిపి శంఖాబ్రత బాగ్చి అభినందించారు.









### మత్స్యగెడ్డలో

# నాటు పడవ మునక

### యువకుడు గల్లంతు.....





ముంచంగిపుట్టు అక్టోబర్ 17, ప్రభాతవార్త::

మత్స్య గెడ్డ లో గురువారం ప్రమాదవశాత్తు నాటు పడవ మునిగిన ఘటనలో యువకుడు కొర్ర వేణుగోపాల స్వామి అనే యువకుడు గల్లంతయ్యాడు.వివరాల్లోకి వెళితే, అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం సీ తగుంట పంచాయతీ రోగులపేట గ్రామానికి చెందిన గిరిజన యువ వివాహితుడు కొర్ర వేణుగోపాల స్వామి 25 గురువారం ఉదయం రోగులపేట.గ్రామం నుండి . ముంచంగిపుట్టు మండలం దా రెల పంచాయతీ పెద్దపేట గ్రామం లో వ్యవసాయ పనిముట్లు సానపట్టిం చడానికి నాటుపడవ పై పెద్ద పేట గ్రామానికి బయలు దేరాడు. పెద్ద పేట గ్రా మ సమీపంలో 50 మీటర్ల.దూరంలో ఉండగా నాటుపడవకు రంధ్రం ఉండడంతో నీరు పూర్తిగా రంధ్రం ద్వారా పడవలోకి ప్రవేశించడం తో నాటు పడవ మునిగిపోవడంతో పడవతోపాటు యువకుడు వేణుగోపాల్ సైతం మచ్చగడ్డలో మునిగిపోయాడు. సమీపంలో చేపల వేటకు వెళ్ళిన కొంతమంది గమనించి సమీప గ్రామాల వారికి సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, వీఆర్వో శ్రేణులు ముంచంగిపుట్టు ఎస్సై కే రవీంద్రకు, తాసిల్దార్ నరసమ్మకు సమాచారం అందించడంతో వీరంతా కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం గల్లంతైన వేణుగోపాలస్వామి కోసం స్థానిక యువకులు గజ ఈత గాళ్ళ సహాయంతో మత్స్యగెడ్డ లో సాయంత్రం 6 గంటల వరకు గాలింపు చర్యలు చేపట్టారు. అయినప్పటికీ వేణుగోపాల స్వామి ఆచూకీలభ్యం కాకపోవడంతో తాసిల్దార్ నర్సమ్మ ఈ విషయాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు తెలియజేయడంతో స్పందించిన జిల్లా కలెక్టర్ శుక్రవారం ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలను పంపనున్నట్లు తాసిల్దార్ నర్సమ్మ తెలిపారు. మత్స్య గెడ్డలో గల్లంతయి వ్యక్తి సీతగుంట పంచాయతీ రోగులపేట గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. సంఘటన విషయాన్ని తెలుసుకున్న సీతగుంట పంచాయతీ సర్పంచ్ పి మాధవరావు సంఘటన స్థలంలో చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. , మత్స్య గెడ్డలో గల్లంతయిన యువకునికి భార్య ఉన్నారు. ఉన్నత అధికారులు స్పందించి విశాఖ పట్నం నుండి గజ ఈతగాళ్లు ను రప్పించి గెడ్డలో గల్లంతయిన వేణుగోపాల స్వామి ఆచూకీని కనుగొనాలని కుటుంబసభ్యులు కోరుతున్నారు.

### అదుపు తప్పి పంట పొలాల్లోకి

# దూసుకుపోయిన కారు...

### చికిత్స పొందుతూ డ్రైవర్ మృతి..... ముగ్గురికి స్వల్ప గాయాలు.....



ముంచంగిపుట్టు, అక్టోబర్, 17 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో వను గుమ్మ పంచాయతీ అసరాడ గ్రామ సమీపంలో గురువారం కారు అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకుపోయింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. అందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఒడిశా రాష్ట్రం కొరాపుట్ జిల్లా బోయపరిగూడ గ్రామానికి చెందిన నలుగురు ఆంధ్రాలోని జోలాపూర్ పంచాయతీ పోలిపుట్టు గ్రామానికి వచ్చి తిరుగు ప్రయాణంలో ఒడిశా వెళుతుండగా వనుగుమ్మ పంచాయతీ అస్సలాడ మలుపు వద్ద కారు అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకుపోయి బోల్తా పడింది. ఈ ఘటనలో కారు నడుపుతున్న డ్రైవర్ ఉమా శంకర్ బయా కు మరో యువకుడు సిద్ధాంతికి తీవ్ర గాయాలయ్యాయి. కారు వెనకాల కూర్చున్న మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. సంఘటనను గమనించిన అసరాడ , తొర్రగూడ గ్రామాల గిరిజనులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయాలతో ఉన్న వారిని కారు నుండి బయటకు తీసి ప్రైవేటు వాహనంలో ఒడిశాలోని లమతా పుట్టు ఆశాకిరణ్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఒడిశాబొయిపరుగూడ గ్రామానికి చెందిన డ్రైవర్ ఉమా శంకర్ బయా (35) మృతి చెందగా మిగిలిన ముగ్గురి పరిస్థితి నిలకడగనే ఉంది. కారు బ్రేక్ ఫెయిల్ కావడంతో ఘటన జరిగినట్లు తెలిసింది.

### హయగ్రీవ భూముల కేసులో

### మాజీ ఎంపీ ఎంవీవీకి ఊరట

# ముందస్తు బెయిల్ మంజూరు

(మొదటి పేజీ నుంచి)

ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.విశాఖ జిల్లా ఎండాడ గ్రామంలో 12.5 ఎకరాల భూమిని 2008లో నాటి ప్రభుత్వం వృద్ధుల కోసం ఇచ్చింది.ఆ భూమిని హయగ్రీవ ప్రాజెక్టుకు కేటాయించింది. 15 సంవత్సరాలుగా ఈ ప్రాజెక్టుకు అడుగు కూడా ముందుకు కదల్లేదు. కట్ చేస్తే.. ప్రభుత్వం తమ ప్రాజెక్టుకు ఇచ్చిన భూమిని వైసీపీ నేతలు బలవంతంగా లాక్కున్నారని హయగ్రీవ ఇన్ఫ్రాటెక్ ఎండీ సీహెచ్ జగదీశ్వరుడు ఇటీవలే సెల్ఫీ వీడియో విడుదల చేశారు. ఇది సంచలనానికి దారితీసింది. మాజీఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఆడిటర్ జీవీ, మరొకరిపై ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎంఓయూ పేరుతో పేపర్లపై సంతకాలు తీసుకుని.. తమ విలువైన భూముల్ని కాజేశారని హయగ్రీవ సంస్థ ఆరోపించింది. అయితే.. తమపై నమోదు చేసిన కేసులో వాస్తవం లేదని, దానిని కొట్టివేయాలని కోరుతూ ఎంవీవీ హైకోర్టును ఆశ్రయించారు. ఇది సివిల్ కేసు అని, క్రిమినల్ కేసుగా మార్చలేమని కోర్టు తేల్చి చెప్పింది.కేసు ఎఫ్ఎఆర్ దశలో ఉండటంతో మధ్యంతర ఉత్తర్వులు కూడా ఇవ్వలేమని జూన్ లో చెప్పింది. అప్పటి నుంచి కేసు వాయిదాలు పడుతూ వచ్చింది. అరెస్ట్ నుంచి రక్షణ ఇవ్వలేమన్న కోర్టు.. కావాలంటే ముందస్తు బెయిల్కు అప్లై చేసుకోవచ్చని సూచించింది. తాజాగా ఈ కేసులో ఎంవీవీకి కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.

### ఎయిర్‌పోర్టులో ప్రీ పెయిడ్

# టాక్సీ కౌంటర్‌ను ప్రారంభించిన సీపీ బాగ్చి




విశాఖ క్రైం, అక్టోబర్, 17, ప్రభాతవార్త




విశాఖ నగర ఎయిర్ పోర్టు లో గురువారం పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ప్రీ పెయిడ్ టాక్సీ కౌంటర్ ను ప్రారంభించారు. ప్రజల నుండి నుండి వచ్చిన విన్నతుల మేరకు అలాగే ప్రయాణికులు సురక్షితముగా విమానాశ్రయం నుండి వారి గమ్యం స్థానం చేరేందుకు గానూ ఈ ప్రీ పెయిడ్ టాక్సీ కౌంటర్ ఏర్పాటు చేసినట్టు సిపి తెలిపారు. ఈ ప్రీ పెయిడ్ టాక్సీ కౌంటర్ నందు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ కా బ డి న అసోసిషన్ ను నందు సభ్యులగు డ్రైవర్ లను



నియమించడంతో పాటుగా సదరు టాక్సీ డ్రైవర్ , యాజమానుల వివరాలు పూర్తి పోలీసు వెరిఫికేషన్ చేయబడ్డాయన్నారు..అదే విధముగా ప్రయాణికులు వారి గమ్య స్థానం చేరేవరకు ఈ జి.పి.ఎస్ ద్వారా ఎయిర్ పోర్టు వద్ద గల పోలీసు వారి ప్రీ పెయిడ్ టాక్సీ కౌంటర్ నుండి పర్యవేక్షణ చేయబడుతుందన్నారు. .ప్రయాణికుల శ్రేయస్సు , నగరంలో నేరాల నియంత్రణలో భాగముగా సిపి గారు ఎయిర్ పోర్టు అధికారులు , ఇతర అధికారుల సమన్వయం తో ఏర్పాటు చేసిన ఈ ప్రీ పెయిడ్ టాక్సీ కౌంటర్ పట్ల ప్రజలు తమ హర్షం తెలియజేశారు.






emtpy file:Layout 1 1/1/02 8:46 AM Page 1



## కొయ్యూరు, రాజేంద్రపాలెంలో పల్లె పండుగ

కొయ్యూరు అక్టోబర్ 17 ప్రభాతవార్త



గురువారం మండలంలోని కొయ్యూరు, రాజేంద్రపాలెం గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. కొయ్యూరు గ్రామంలో సాగిన జోగులు రైతు పొలంలో పల్లె పండుగ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమంలో కొయ్యూరు సర్పంచ్ మాకాడ బాలరాజు, మొట్టడం వీరయ్యదొర, బీజేపీ నాయకులు మేడిబోయిన చక్రరావు, కూటమి నాయకులు అనిశెట్టి నాగేశ్వరావు, దుమంతి కిరణ్, ఉబ్బల రాజేష్, సచివాలయం సిబ్బంది పాల్గొని ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పనులను ప్రారంభించారు. రాజేంద్రపాలెంలో ఎంపీపీ బడుగు రమేష్, సర్పంచ్ పీట సింహాచలం, కూటమి నేతలు ఖాన్, వరహాలుబాబు, గూడెం లక్ష్మణ్, భావన సాయి జయంతి, సుధీర్, కార్యదర్శి మౌనిక కమల, వి ఆర్పి బల్లప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొని రూ.9లక్షలతో స్మశాన వాటిక సీసీ రోడ్, గ్రామంలో మరొక సిసి రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపనాలు చేశారు. కూటమి నాయకులు మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామాలు అభివృద్ధిపదాన నడుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## గిరిజన కాఫీ ఘుమఘుమలు అద్భుతం

### మన్య తోరణం ఎఫ్‌పిఓ సందర్శన -కాఫీ పొడి తయారి పరిశీలన: జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

పాడేరు,అక్టోబరు17, ,ప్రభాతవార్త



గిరిజన కాఫీ ఘుమ ఘుమలు అద్భుతంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ ఎ. ఎన్. దినేష్ కుమార్ అన్నారు. మండలంలోని గెడ్డం పుట్టు గ్రామంలో ఉన్న మన్య తోరణం రైతు ఉత్పత్తి దారుల కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ను గురువారం సందర్శించారు. కాఫీ పళ్ల సేకరణ, పల్పింగ్, క్యూరింగ్, రోస్టింగ్, గ్రైండింగ్, కాఫీ పొడరు తయారీ, కాఫీ డికాక్షన్ తయారు, కాఫీ కలుపుకునే విధానాన్ని పరిశీలించారు. అనంతరం కాఫీ కమ్మదనాన్ని రుచి చూసి తయారీ దారులను అభినందించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల కార్యక్రమాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాఫీ మార్కెటింగ్ విస్తరణకు మంచి అవకాశా లు ఉన్నాయన్నారు. అంతర్జాతీయ స్థాయిలో గిరిజన కాఫీని విస్తరించడానికి ప్రమోట్ చేయడానికి 50 మంది గిరిజన యువకులకు శిక్షణ అందించాలని అన్నారు. కాఫీ ఉత్పత్తదారులకు ప్రభుత్వ పరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేస్తామని అన్నారు. కాఫీ రైతుల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. గిరిజన రైతులు పూర్తిగా పక్వానికి వచ్చిన కాఫీ పళ్లను మాత్రమే సేకరించాలని అన్నారు. కాఫీ బోర్డు ఉప సంచాలకులు సమాల రమేష్ మన్యతోరణం రైతు ఉత్పత్తిదారుల సంఘం ప్రతినిధి దూరు వెంకట రమణ, తుంపాద, గెద్దంపుట్టు సర్పంచులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



అనకాపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త

వాల్మీకి మహర్షి రచించిన రామాయణం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శ భావాలను పెంపొందించుకోవాలని జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవప్రసాద్ ఆకాంక్షించారు. జిల్లా పోలీస్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. అదనపు ఎస్పీ మాట్లాడుతూ మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శ భావాలను బోధించే మధుర కావ్యం రామాయణం అని అన్నారు. యుగాలు మారినా కూడా ఆదర్శంగా నిలిచే విధంగా వాల్మీకి మహర్షి సమాజానికి అందించడం గొప్ప విషయమన్నారు. ఇన్స్పెక్టర్లు ఎస్.బాల సూర్యరావు, ఎస్.రమేష్, ఎస్సై బి.సురేష్ బాబు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారి శత జయంతి ఉత్సవాలు



అనకాపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త

పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి ఉత్స వాలు గురువారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని నగర సంకీర్తన అమ్మవారి నామ సంకీర్తనలతో పట్టణ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహిం చారు. అమ్మవారికి మూల విరాట్‌కు పంచామృత అభిషేకం, నీరాజన మంత్ర పుష్పములు నిర్వహిం చారు. రేజేటి రామానాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ మండపంలో అమ్మవారికి అష్టోత్తర108 కలశముల తో పూజలు నిర్వహించారు. నవదుర్గలతో పూజ, మూలమంత్రం, అమ్మవారికి పంచామృత అభిషేకాలు, చండిహోమం ఘనంగా జరిగాయి. కడిమిశెట్టి మధురీ నవీన్ ఆధ్వర్యంలో శ్రీమన్నారాయణీ సత్సంగ్ బృందం చే సంపూర్ణ నారాయణీయం పారాయణం భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రతిష్ట శత జయంతి ఉత్సవముల చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ పుప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## అధికారుల పనితీరుపై టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్‌కి ఫిర్యాదు



మాకవరపాలెం సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

కేంద్ర కమిటీ సభ్యులను తప్పు తోవా పట్టించేలా అధికారులు వ్యవహరించారని నారాయణ రాజుపేట మాజీ సర్పంచ్ దుబాశ వెంకటగిరి రాష్ట్రటిడిపి ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గురువారం మాకవరపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులతో చింతకాయల విజయ్ సమస్యలపై చర్చించారు.మండలంలో దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను ఎన్నికల ముందు తమ దృష్టికి తీసుకొచ్చినట్లు విజయ్ తెలిపారు. దీనిపై మండల నాయకులు దృష్టి చారించి సమస్యల పరిష్కారానికి విజయ్ కోరారు. కార్యక్రమంలో భాగంగా నారాయణ రాజుపేట మాజీ సర్పంచ్ వెంకటగిరి మాట్లాడుతూ ప్రభుత్వం మారిన అధికారులు పనితీరు లో మార్పు రాలేదని విజయ దృష్టికి సమస్య తీసుకొచ్చారు. ఇటీవల కేంద్ర నిధులతో జరిగిన అభివృద్ధి పనులు పరిశీలించేందుకు కేంద్ర ప్రత్యేక కమిటీ మండలంలో రెండు పంచాయతీలు పర్యటించినట్లు తెలిపారు. నారాయణరాజుపేట రామన్నపాలెం గ్రామాల్లో అభివృద్ధి అంతంత మాత్రమే జరిగిన ఉపాధిహామీపథకం స్వయం సహాయక సంఘాల పని పనితీరుపై వచ్చిన కేంద్రా కమిటీకి మండల స్థాయి అధికారులు తప్పుడు సమాచారం అందించారు అంటూ వెంకటగిరి ఆరోపించారు. దీనిపై విజయ్ స్పందిస్తూ కేంద్ర కమిటీ సభ్యులకు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై స్పష్టత ఇవ్వకుంటే జరగవలసిన అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ బయ్యవరం పంచాయతీ నారాయణరాజు గజపతిఅగ్రహారం(గుదేపాలెం ) గ్రామాలు చెందిన భూముల సమస్యలపై మండల టిడిపి నాయకులతో విజయ్ చర్చించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు మండల టిడిపి సీనియర్ నాయకులు సెట్టిపాలెం రామునాయుడు టిడిపి నాయకులు సబ్బవరం వెంకటరమణ లాలం వెంకటరమణ సిద్ధబత్తుల శ్రీను సబ్బవరపు వెంకటరమణ లగుడు శ్రీను వంటకుల శ్రీరామ్మూర్తి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలి

అనకాపల్లి, అక్టోబరు 17, ప్రభాతవార్త

వ్యవసాయ సిబ్బంది ఎల్లప్పుడూ రైతులకు అందు బాటులో ఉండాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ తెలిపారు. గురువారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పొలంబడి, పొలం పిలుస్తోంది, పి.ఎం.కిసాన్, ప్రకృతి వ్యవసాయం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టరు మాట్లాడు తూ వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని, రైతులకు కావలసిన సమాచారం, సహాయం వెంటనే అందించాలన్నారు. వ్యవసాయ ప్రయోగాలు వలన ఉపయోగాలను రైతులకు తెలియ జేయాలని తెలి పారు. రైతుల రిజిస్ట్రేషను, ఇకెవైసీ నూరు శాతం పూర్తి చేయాలన్నారు. పొలంబడి, పొలం పిలుస్తోంది కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలని, రైతులను భాగస్వామ్యులను చేసి, నూతన సాగు పద్ధతులపై అవగాహన, ఆశక్తి కల్పించాలని తెలిపారు. వరి పంట మినహా మిగిలిన పం టల లక్ష్యాలు పూర్తికావడం లేదని, పప్పుధాన్యాలు, సిరిధాన్యాల సాగు విస్తీర్ణం పెంచేలా చర్యలు తీసుకో వాలని తెలిపారు. ప్రస్తుతం ఖరీఫ్ పంట సాగుదశలో ఉందని తదుపరి సాగుచేసే రబీ పంటకు కావల సిన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. రసాయన ఎరువులు వాడకం తగ్గించాలని, ప్రకృతి వ్యవసాయంపై ప్రచారం కల్పించాలని, ఆయా ఉత్పత్తులకు మార్కెటింగు కల్పించాలన్నారు. పిఎం కిసాన్ లబ్ధిదారుల పరిశీలన, సిసిఆర్ సి కార్డులు పంపిణీ లక్ష్యాలను పూర్తిచేయాలని, మండల స్థాయి నివేదికను రూపొందించి తరువాత సమావేశానికి అందించాలని ఆదేశించారు. చివరగా ప్రకృతి వ్యవసాయంపై సమాచారం అందించే పుస్తకాన్ని విడుదల చేసారు. జిల్లా వ్యవసాయ అధికారి బి. మోహనరావు, ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రోజెక్టు మేనేజరు సిహెచ్.లచ్చన్న, వ్యవసాయశాఖ ఎడిఎ, మండలఎఒలు పాల్గొన్నారు.



"కొప్పిశెట్టి"ని

## ఉల్లాస్ పథకంపై ప్రచారం ద్వారా అవగాహన కల్పించాలి : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



అనకాపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ఉల్లాస్" కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ తెలిపారు. ఉల్లాస్ కార్యక్రమంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉదయం కలెక్టర్ చాంబరులో జరిగింది. ఈ సమావేశంలో జిల్లాకలెక్టరు మాట్లాడుతూ ఉల్లాస్ పథకంపై ప్రచారం ద్వారా అవగాహన కల్పించాలని, జిల్లాకు ఇచ్చిన లక్ష్యాలను పూర్తిచేయాలని తెలిపారు. 2024-25 సంవత్సరానికి 11900 మందికి వయోజన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అక్షరాస్యత శాతం తక్కువగా గల మండలాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు పంచాయతీరాజ్, గ్రామసచివాలయం, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమం, విద్యాశాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. అంగన్వాడిలు, పాఠశాలలలో పనిచేస్తున్న క్రిందిస్థాయి సిబ్బంది, స్వయం సహాయక సంఘాలు, ఉపాధిహామీ కూలీలలో నిరక్షరాస్యులైన వారిని గుర్తించి ఆ సమాచారాన్ని వయోజనవిద్య అధికారులకు అందించాలని, వారిని ఈ పథకం ద్వారా అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. గ్రామాలలో అంగన్ వాడీ సెంటర్లను అక్షరాస్యతా కేంద్రాలుగా వినియోగించుకోవాలని తెలిపారు. ప్రతి వాలంటరీ టీచరు కనీసం పదిమందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేలా చూడాలన్నారు. సచివాలయ స్థాయిలో సంక్షేమ సహాయకులు, విద్యా సహాయకులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని, నిరక్షరాస్యులను గుర్తించి సమాచారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా సేవలందించే టీచర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ పథకానికి సంబంధించి సరఫరాచేసిన పుస్తకాలలోని పాఠాలను నిరక్షరాస్యులకు బోధించి, ప్రాథమిక అవగాహన పెంచాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో వయోజన విద్య ఉపసంచాలకులు వి.ఎస్. సుబ్రమణ్యవర్మ, సహాయ సంచాలకులు డి. చిన్నికృష్ణ, కమిటీ సభ్యులు జిల్లా పంచాయతీ అధికారి ఆర్. శిరీషారాణి, డిఆర్డిఎ పిడి కె.శశిదేవి, డిఐపిఆర్ఒ కె.ఇంద్రావతి, శిశుసంక్షేమశాఖ పిడి కె.అనంతలక్ష్మి, జిల్లా గ్రామ వార్డుసచివాలయ అధికారి ఎస్. మంజులవాణి పాల్గొన్నారు.

## బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ వ్యాపార ప్రగతి రూ.12 వేల కోట్లు..

రాజవొమ్మంగి, అక్టోబరు 17, ప్రభాతవార్త



విశాఖపట్నం జోనల్ కార్యాలయం పరిదిలో గల 76 బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ల ద్వారా వ్యాపార ప్రగతి రూ 12 వేల కోట్లు కు చేరిందని డిప్యూటీ జోనల్ మేనేజర్ సీతారామ్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం .జడ్డంగి గ్రామంలో నూతన భవనంలో ఏర్పాటు చేసిన బ్రాంచ్ ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ బ్రాంచ్ లో బంగారు రుణ సౌకర్యం తీసుకొనే సౌకర్యం ఉందని అన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవల పై మాట్లాడుతూ రాష్ట్రంలో విశాఖపట్నం జోన్ రూ.12 వేల కోట్ల వ్యాపార ప్రగతితో ప్రధమ స్థానంలో ఉందని అన్నారు. రూ.3 వేల కోట్లు బంగారు రుణాలను ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. జోన్ పరిధిలో పార్వతీపురం, నరసన్నపేట, భోగాపురం, జగ్గంపేట బ్రాంచ్‌లు ప్రారంబిస్తున్నట్లు తెలిపారు.ఇండియాలో గల 5,500 బ్రాంచ్‌లు ద్వారా గత మూడు నెలల్లో రూ.1,760 కోట్లు ఆదాయం వచ్చిందని అన్నారు. విశాఖపట్నం జోన్ పరిధిలో 92 ఏ.టి.ఎం.లు పనిచేస్తున్నట్లు తెలిపారు. 10శాతం మార్జిన్ మనీ ద్వారా బ్యాంక్ గ్యారెంటీ ఇచ్చే సౌలభ్యం ఉందని అన్నారు. బ్యాంకు వినియోగదారులు సమావేశంలో మాట్లాడుతూ బ్యాంక్ కామధేనువు లాంటిదని, బ్యాంక్ అభివృద్ధి మీఅందరి సహకారంతో ముందుకు వెళుతుందని అన్నారు. జడ్డంగిలో బ్రాంచ్‌ను 43 సం. క్రితం ప్రారంభించడం జరిగిందని అన్నారు. 40 గిరిజన గ్రామాల ప్రజలకు బ్యాంక్ అఫ్ ఇండియా సేవలను అందిస్తున్నదన్నారు. ఈ ఏడాది జడ్డంగి బ్రాంచ్ ద్వారా రూ.60 లక్షలు పంటరుణాలు, రూ.3 కోట్లు మహిళా సంఘ రుణాలను ఇచ్చామని ఆయన అన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్, ఎల్.ఐ.సి, టర్మ్ పాలసీ వంటి సేవలు కూడా అందిస్తున్నట్లు తెలిపారు. డిప్యూటీ జోనల్ మేనేజర్ సీతారామ్, సెక్యూరిటీ ఆఫీసర్, జగదీష్, జనరల్ ఆపరేషన్స్, సీనియర్ మేనేజర్ అజారుద్దీన్, యూనియన్ మెంబెర్స్ స్వామి, అప్పారావు, మేనేజర్ కె.అరుణ్‌కుమార్, టి.సునీల్, కె.నూకరాజు, కె.అప్పన్నబాబు, సర్పంచ్ కె.మురళీకృష్ణ, ఎంపిటిసి కె.అచ్చియ్యమ్మ, జి.సి.సి.మేనేజర్ విజయలక్ష్మి, మాజీ సొసైటీ అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ, గణజాల తాతారావు, మండల కో-ఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సింగిరెడ్డి రవి, వాసంశెట్టి గంగాధర్, తోట సూరిబాబు, ఊర కామేశ్వరరావు, ఊర పాపారావు, ఊర తాతాజీ, ఊర సూరిబాబు, చెక్కా పండుబాబు, గణజాల నాగేశ్వరరావు, కొప్పిశెట్టి దుర్గాబాబు, అడపా వెంకటరమణ, మహిళా సంఘ సభ్యులు పద్మసుందరి, చిన్ని, భూదేవి, పాల్గొన్నారు.

## సంఘాలన్నీ ఏ గ్రేడ్‌లో ఉంటే సకాలంలో ప్రభుత్వ రుణాలు

రాజవొమ్మంగి, అక్టోబరు 17, ప్రభాతవార్త



మహిళా సంఘాలన్నీ ఏ గ్రేడ్‌లో ఉంటే సకాలంలో ప్రభుత్వ రుణాలు వస్తాయని ఏ.పి.ఎం.రామాంజ నేయులు అన్నారు. బుధవారం మండల మహిళా సమైఖ్య సమావేశం మండల అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ అధ్యక్షతన సమావేశం జరిగింది. అన్ని రకాల అప్పులు రికవరీ, యూనిఫామ్, గ్రామ చిన్న సంఘాలు గ్రేడింగ్‌పై చర్చించారు. ఆరోగ్యం, పోషణపై సీసీ లింగమ్మ వివరించారు. ఏ.పి.ఎం.రామాంజ నేయులు మండల సమైఖ్య అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ, సెక్రటరీ సాగిన దేవి, ట్రెజరర్ కోసూరి లక్ష్మి, సీసీలు, కె.లక్ష్మి నారాయణ, సుధాకర్, ఎల్.రామకృష్ణ, ఎల్.లింగమ్మ, రాజశేఖర్, విజయ్‌రాజ్, 59మంది వి.ఓలీడర్లు పాల్గొన్నారు.

## ప్రతి ఏడాది పర్యాటక వారోత్సవాలు - రెండు, మూడు రోజులపాటు ఉత్సవాలు

### ముఖ్యమైన 15 పర్యాటక కేంద్రాలు గుర్తించి అన్ని మౌలిక సదుపాయాలు -గమ్య నిర్వహణకు ప్రణాళికలు- అమలుకు కమిటీలు : జిల్లా కలెక్టర్, పర్యాటక చైర్మన్ ఎఎస్ దినేష్ కుమార్




పాడేరు,అక్టోబర్17, ప్రభాతవార్త

పాడేరు, రంపచోడవరం డివిజన్లలో రానున్న పర్యాటక సీజన్‌లో ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలలో పర్యాటక వారోత్సవాల పేరుతో రెండు మూడు రోజులు ఉత్సవాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. తద్వారా ఏజన్సీలోని, ఇతర రాష్ట్రాల గిరిజన సంస్కృతీ సంప్రదాయాలు, వివిధ వస్తువల అమ్మకాల స్టాల్స్, వినోద కార్యక్రమాలు, అడ్వంచర్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డిసెంబర్ మొదటి వారంలో ముందుగా అరకు ఫెస్టివల్ నిర్వహణకు ముఖ్యమంత్రికి ప్రతిపాదనలు సమర్పించాలని కోరారు. ఈ ఉత్సవాల ద్వారా ప్రపంచ దృష్టిని ఆకర్షించాలని, రానున్న పదేళ్లలో జాతీయ స్థాయి ఉత్సవాలుగా అభివృద్ధి జరగాలని సూచించారు. గురువారం కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన జిల్లా టూరిజం కౌన్సిల్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, పాడేరు డివిజన్లో పది, రంపచోడవరం డివిజన్లో ఐదు ముఖ్యమైన పర్యాటక కేంద్రాలు గుర్తించి అన్ని మౌలిక సదుపాయాలూ కల్పించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పర్యాటకుల వాహనాల పార్కింగ్, వసతి, రవాణా సౌకర్యం, ఆహార పదార్థాల స్టాల్స్, త్రాగు నీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్య నిర్వహణ లాంటి ఇతర సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రంపచోడవరం డివిజన్లో గల గుడిసె పర్యాటక కేంద్రం చెత్త చెదారాలతో నిండి పర్యాటకులకు అనువుగా లేకుండా పాడైపోయిందని రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి, అటవీ శాఖాధికారి పరిశీలించి నివేదిక అందజేయాలని ఆదేశించారు. అదేవిధంగా వంజంగి ప్రాంతాన్ని పాడేరు ఐటిడిఎ పిఒ పరిశీలించాలని ఆదేశించారు. గమ్య నిర్వహణ ప్రణాళిక కమిటీ ఏర్పాటు కావాలని, ఐటిడిఎ, ఫారెస్ట్, టిడిసి, స్థానిక సంఘాలతో కలసి విడి విడిగా కానీ సామూహికంగా గాని గమ్య నిర్వహణ ప్రణాళిక తయారు చేయాలని ఆదేశించారు. అందులో రవాణా, వసతి, ఇతర మౌలిక సదుపాయాలలో గ్యాప్స్, చేపట్టవలసిన పనులు తదితర అంశాలు ఉండాలన్నారు. సామాజిక, పర్యావరణ ప్రభావాలను అధ్యయనం చేసి వాటిని విశ్లేసిస్తూ నివేదిక అందించాలన్నారు. అదేవిధంగా పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన పెట్టుబడి, తద్వారా వచ్చే ఆదాయం, ఖర్చు తదిర అంశాలు పొందు పరచాలన్నారు. అందులో భాగంగా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్‌గా సంయుక్త కలెక్టర్, లీగల్ కమిటీ చైర్మన్ గా పాడేరు సబ్ కలెక్టర్ వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. పర్యాటక కేంద్రాలు సందర్శించే పర్యాటకులకు నాణ్యమైన వ్యవస్థీకృత పర్యాటక అనుభూతి కలిగేలా తీర్చిదిద్దాలని సూచించారు.

### ప్రైవేట్ వాహనాల దందాకు చెక్..

గుడిస, కటిక జలపాతం, తదితర కొన్ని పర్యాటక ప్రాంతాలకు స్వంత వాహనాలను అనుమతించకుండా వారు ఏర్పాటు చేసిన వాహనాలలోనే వెళ్లాలని సమస్యలు శ్రుష్టిస్తూ అధిక వసూళ్లు చేపడుతున్నారని, దానిని కట్టడి చేయాల్సి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. అటువంటి ప్రైవేట్ వాహనాలకు చెక్ పెట్టేవిదంగా కమిటీ నిర్ణీత రుసుమును స్థిరీకరించి ఆ రుసుముకే పర్యాటకులను తీసుకు వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.సంయుక్త కలెక్టర్ డా.ఎం.జే అభిషేక్ గౌడ్, పాడేరు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్, రంపచోడవరం డి.ఎఫ్.ఓ, రవీంద్ర దామ, జిల్లా పర్యాటక అధికారి జి. దాసు, గిరిజన మ్యూజియం క్యూరేటర్ మురళి కృష్ణ, పాల్గొనగా, రంపచోడవరం నుండి ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి, విశాఖపట్నం నుండి రీజనల్ డైరెక్టర్ శ్రీనివాస్ పాణి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## డివిజన్ హ్యూమన్ రైట్స్ మిషన్ కమిటీ ఏర్పాటు



అరకులోయ అక్టోబర్ 16 ప్రభాతవార్త

అల్లూరి జిల్లాలో హ్యూమన్ రైట్స్ మిషన్ కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆ కమిటీ డివిజనల్ కార్యదర్శి తడబారిక ముత్యాలమ్మ తెలిపారు. గురువారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ నూతన డివిజన్ కమిటీ అల్లూరి జిల్లా హ్యూమన్ రైట్స్ మిషన్ కార్యదర్శి రూడీ రవణమ్మ ఆధ్వర్యంలో జరిగినట్లు తెలిపారు. ఈ కమిటీలో ప్రస్తుతం ఐదుగురు మహిళలు ఉన్నారని, త్వరలో మరో ఆరుగురు సభ్యులు చేరుతారని ఆమె చెప్పారు. తమ కమిటీ ద్వారా మహిళల సమస్యలు పరిష్కరిస్తామని ఈ సందర్భంగా నాయకులు తెలియజేశారు. కాగా డివిజన్ నూతన కమిటీలో సభ్యులుగా టి సరస్వతి, శెట్టి లక్ష్మి, బురిడీ లీలారాణి, జన్ని కుమారి, డి సన్నమ్మ ఉన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

### రెండో రోజు ఘనంగా జరిగిన పల్లె పండుగ..

నక్కపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని పలు పంచాయతీల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. నక్కపల్లి మండలంలోని సిహెచ్ బి.అగ్రహారం, న్యాయంపూడి, కాగిత, డిఎల్ పురం, చందనాడ పంచాయతీల్లో ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో సీసీ రోడ్లకు సంబంధించి శంకుస్థాపన కార్యక్రమాలు ఆయా పార్టీ నాయకులు నాయకత్వంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సారధ్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామీణ వ్యవస్థను బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాలకు మొట్టమొదటిగా శ్రీకారం చుట్టడం జరిగిందని, రానున్న కాలంలో పెద్ద ఎత్తున పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయనున్నారని ఆయన అన్నారు. ఇది చంద్రన్న పవన్ కళ్యాణ్ మార్కుని అన్నారు. నక్కపల్లి మండలం లో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఒక మోడల్ పంచాయతీలుగా భవిష్యత్తు కాలంలో తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని వెంకటేష్ అన్నారు. ఎండిఓ దెందుకూరు సీతారామరాజు మాట్లాడుతూ నక్కపల్లి మండలానికి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో రెండు కోట్ల 21 లక్షల రూపాయలు 47 పనులుగాను మంజూరు అయిందని చెప్పారు. పంచాయతీరాజ్ ఉపాధి హామీ పథకం అధికారులతో పాటు సర్పంచులు రెడ్డి వరహాలు ఎంపీటీసీ ఆకేటి గోవిందరావు, మాజీ జడ్పిటిసిలు కురుందాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు, పార్టీ జిల్లా నాయకులు కొప్పిశెట్టి బుజ్జి కొప్పిశెట్టి బుజ్జి, వెలగా శ్రీనివాసరావు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గింజల లక్ష్మణ్ రావు, గింజల శ్రీను, కొండ్ర కనకారావు, నానేపల్లి రాఘవ, వెదుళ్ళ పాపారావు, అడపా గణేష్, పుణ్యమంతుల బాబ్జి, ఆకేటి శాంతి మీగడ సత్యనారాయణమూర్తి, కర్రి వెంకట సత్యనారాయణ( కేవీ), పలువురు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ చట్టాలపై అవగాహన అవసరం : ఎంపీపీ రత్నం

నక్కపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త



పంచాయతీరాజ్ చట్టాలపై ఉప సర్పంచులకు, వార్డు మెంబర్లకు అవగాహన తప్పనిసరిగా ఉండాలని ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అన్నారు. గురువారం ఉదయం ఎంపిడిఒ దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో ఇంచార్జ్ ఈవో పిఆర్ డి మజ్జి శ్రీనివాసరావు పరివేక్షణలో ప్రారంభమైన శిక్షణ తరగతులను ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ మేరకు మేరకు నక్కపల్లి మండలానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులకు సంబంధించి పంచాయతీరాజ్ వ్యవస్థలో ఏ విధంగా నిర్ణయాలు ఉండాలి రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో చేపట్టే విషయాలు పై మాట్లాడారు. అనంతరం కోర్స్ డైరెక్టర్లు, మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉప సర్పంచ్ వార్డు మెంబర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. 1994 పంచాయతీరాజ్ చట్టం నిబంధనలు, సభ్యుల విధులు. అధికారాలను వారికి వివరించారు. గ్రామాలలో పారిశు ధ్యం, తాగునీటి సరఫరాపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండలానికి సంబంధించి ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.



## గ్రామ గ్రామాన వాల్మీకి జయంతి

రాజవొమ్మంగి, అక్టోబరు 17, ప్రభాతవార్త

గురువారం గ్రామగ్రామాన వాల్మీకి జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. రాజవొమ్మంగి గ్రామం వాల్మీకి నగర్ లో గిరిజన ప్రతిభ యువశక్తి ఆధ్వర్యంలో వజ్రపు చిన్నబ్బాయి అధ్యక్షతన వాల్మీకి జయంతిని నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజవొమ్మంగి ఎంపీడీ వో యాదగిరేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వజ్రపు అప్పారావు, వజ్రపు రాజబాబు, బొడారపు శ్రీను, బుడం బాబురావు, లవకుశల, రాంబాబు, నేతల అచ్చారావు, బొర్రా రమణ, పాపని మహేష్, మహిళలు, స్వరూప, సౌందర్య,వాల్మీకి పెద్దలు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

### జడ్డంగిలో

జడ్డంగి గ్రామ వాల్మీకినగర్‌లో గిరిసీమ యూత్ ఆధ్వర్యంలో గురువారం వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. వాల్మీకి విగ్రహానికి పాలాభిషేకం, జలాభిషేకాలను నిర్వహించారు. పూలమాలలు వేసి పూజలను చేశారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ మంగారి గణపతిరావు మాట్లాడుతూ వాల్మీకి రామాయణం అత్యంత ప్రాచీర్యం పొందిందని అన్నారు. వాల్మీకి. ఆదికవి, మహర్షి అని తెలిపారు. వాల్మీకి కులధ్రువపత్రాలు లేక చాలా మంది విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కోల్పోతున్నారని పులిమెట్ల వెంకటరమణ అన్నారు. అర్హత ఉన్న వాల్మీకులకు కులధ్రువపత్రాలను ఇవ్వాలని కోరుతున్నారు. మంగారి గణపతిరావు, బారంగి ప్రకాశరావు, మంగారి అమ్మన్న, మఠం సత్తిబాబు, పులిమెట్ల రమణ, పులిమెట్ల వెంకటరమణ, గుండుబిల్లి చంద్రకుమార్, కమలాబత్తుల రాధాకృష్ణ, గిరిసీమ యూత్ సభ్యులు పాల్గొన్నారు. వాతంగి గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా చేశారు. వాల్మీకి తెగలో పెద్దలు శెట్టి పల్లి చిన్నబ్బాయి దంపతులు, బండి నల్లబ్బాయి దంపతులు, పెయ్యల ఏలీయా దంపతులు. వనం వెంకటరత్నం, సుదీర్ఘ కాలంగా జెన్కో లో ఉద్యోగ విరమణ చేసిన బిత్తరి చంటిబాబు, పోస్ట్ రన్నర్ ఈమని సత్య నారాయణ లను సాలువాలనుకప్పి సత్కరించారు.వాల్మీకి తెగ పెద్దలు జుర్రాలక్ష్మయ్య, శెట్టిపల్లి.చిట్టిబాబు. మఠం శాంతిబాబు (టీచర్), జమితి పెద్దిరాజు అద్దేల్తి చిన్నయ్య, జిల్లా వాల్మీకి సంఘం సహాయ కార్యదర్శి రాళ్ళగడ్డ అర్జున్. తుంపాటి పెంటయ్య అద్దెల్తి బాబురావు. జుర్రా ఏసురత్నం. శేట్టిపల్లి రాజామణి, జమితి పుష్పలత, బొంకు అన్నపూర్ణ, బల్లుల కృష్ణ, లొసుల సుబాసు, చంద్రమౌళి, జాన్‌పాల్, చిన్ని బాబు, సునీల్, ఏసుబాబు గ్రామస్తులు, వాల్మీకి కులస్తులు పాల్గొన్నారు.


## అక్రమంగా అనధికారికంగా విద్యుత్ తీగలు అమార్చుట నేరం

### అడవి జంతువుల కోసం మనుషుల ప్రాణాలతో చెలగాటమొద్దు : ఎస్ఐ అప్పలసూరి

గూడెంకొత్తవీధి అక్టోబర్ 17 ప్రభాతవార్త :



అనధికారికంగా పంట పొలాలలో అటవీ శాఖ భూములలో అడవి జంతువుల కోసం విద్యుత్ తీగలు అమార్చుట నేరమని జీకేవీధి ఎస్ఐ అప్పలసూరి అన్నారు.అడవి జంతువుల విక్రయాల వ్యాపారమే లక్ష్యంగా ఇటీవల కాలంలో కొంతమంది అక్రమంగా వ్యవసాయ క్షేత్రాలలో అటవీ ప్రాంతాలలో విద్యుత్ తీగలు అమర్చి అడవి జంతువుల ప్రాణాలు బలిగొంటున్నారని ఇటువంటి కార్యకలాపాలు చట్టరీత్యా నేరమని ఇటువంటి ఘటనలకు పాల్పడిన వారికి చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. జంతువుల కోసం అమార్చిన కరెంటు తీగల కారణంగా చాలామంది కరెంట్ షాక్కు గురై మరణిస్తున్నారని మానవులకు హాని కలిగించే ఇటువంటి చట్టరీత్య కార్యకలాపాలను మానుకోవాలన్నారు. అక్రమంగా విద్యుత్ తీగలు అమర్చినట్లు సమాచారమొస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలను మానుకోవాలని సూచించారు.



## ఆరోగ్య భారతి ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ

చింతూరు అక్టోబర్ 17 ప్రభాతవార్త

ఎర్రంపేటలోని కస్తూరిబా ఆశ్రమ పాఠశాలలో గురువారం ఆరోగ్యభారతి సంస్థ ఆధ్వర్యంలో 80 మంది బాలికలకు నూతన దుస్తులు పంపిణీ చేశారు. అఖిలభారత ఆరోగ్య భారతి కార్యదర్శి డాక్టర్ మురళీకృష్ణ, ఆవుల సుబ్బారావు, సమరసతసేవా ఫౌండేషన్ పద్మావతి, చింతూరు సేవాభారతి వైద్యులు డా.గంగాధర్ ప్రసాద్ పాల్గొన్నారు.

## ఐటిడిఏ ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి




చింతూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త

చింతూరు ఐటిడిఏ పిఓ అపూర్వ భరత్ ఆధ్వర్యంలో గురు వారం వాల్మీకి మహర్షి జయంతి నీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిఒ వాల్మీకి చిత్రపటానికి పూలదండ వేసి అతను రచించిన రామాయణం విశిష్ఠత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఆటలు పోటీలకు చోద్యం విద్యార్థుల ఎంపిక

గొలుగొండ అక్టోబర్ 17, ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి ఆటలు పోటీలకు చోద్యం హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయులు పి శ్రీనివాసరావు తెలిపారు. దేవరపల్లి లో జిల్లా స్థాయిలో జరిగిన ఆటలు పోటీల్లో హై స్కూల్ నుండి ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారని అన్నారు. ఫుడ్ బాల్ పోటీలో పి గీతిక, సపాక్ కత్రాలో వై గాయత్రి, టి.మనోజ్ ఎంపికయ్యారని అన్నారు. హైస్కూల్లో గురువారం ఉపాధ్యాయులంతా వీరిని అభినందించారు. పిఈటి ఉపాధ్యాయులు కుందూరు నూకరాజు, చైర్మన్ పోతల సత్తిబాబు, ఉపాధ్యాయులు సిహెచ్ వి రమణ, దుర్గ ప్రసాద్, వాసు, నాగరాజు తోపాటు సహోపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు వేంపాడు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

నక్కపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గొడ్డిచెర్ల, నెల్లిపూడి ఫీడర్ నందు పలు అభివృద్ధి పనుల నిమిత్తం పలు గ్రామాలకు వెళ్లే ప్రదేశాల్లో మరమ్మతులు కారణంగా విద్యుత్తుకు కొంత స్వల్ప అంతరాయం ఏర్పడుతుందని డిఈ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏఈ కృష్ణ గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలు వేంపాడు, డియల్ పురం, నెల్లిపూడి, చిన్న దొడ్డిగల్లు, రేబాక , దొంకాడ, ముకుంద రాజుపేట, గునుపూడి గ్రామాలకు 1గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని ఇది వినియోగదారులు గమనించాలని కోరారు.

emtpy file:Layout 1 1/1/02 8:42 AM Page 1





## నేటి నుంచి రెవెన్యూ గ్రామ సభలు: తహశీల్దార్

నక్కపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 17వ తేదీ నుండి వచ్చే నెల 5వ తేదీ వరకు ప్రతిష్టాత్మంగా మండలంలో సర్వే చేసిన గ్రామాలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నా మని జయప్రదం చేయాలని తహశీల్దార్ ఆర్.నరసింహమూర్తి కోరారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్య క్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు అనుసరించి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తహశీల్దార్ అన్నారు. గ్రామాల్లో గల రైతులు అందరూ సమస్యలను దరఖాస్తు రూపంలో అందించిన యెడల క్షేత్ర స్థాయిలో విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ తెలిపారు. ఈ గ్రామ సభలను 17న రమణయ్య పేట, 18న చిట్టిపట్ల అగ్రహారం, 19న న్యాయంపూడి, 21న జి.జగన్నాథపురం, 22న రాజయ్యపేట, 23న బుచ్చి రాజుపేట, 24న చందనద, 25న నల్లమంటి పాళెం, 26న గునీపూడి, 28న ఎన్.నర్సాపురం, 29న గొడిచెర్ల, 30న ముకుంద రాజు పేట, నవంబర్ 1న పెద బోధిగళం, 2న దోసలపాడు, 4న కాగిత, 5న డొంకడా గ్రామంలో ఈ గ్రామ సభలు నిర్వహించనున్నామన్నారు. రైతులు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉప తాసిల్దార్ అన్నాజీ రావు, ఆర్ఐ కన్నబాబు ఉన్నారు.

## తహశీల్దార్ నరసింహమూర్తికి సత్కారం

నక్కపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త



నక్కపల్లి మండల తాసిల్దారుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్ నరసింహమూర్తిని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు ఈ సందర్భంగా మండలంలోని పలు విషయాలపై శివ దత్తు తాసిల్దార్‌తో చర్చించారు ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు కలిసిన సందర్భంలో తాసిల్దార్ నరసింహుమూర్తి అభినందనలు తెలిపారు. శివ దత్తుతోపాటు జనసేన పార్టీ అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు, సంయుక్త కార్యదర్శి కురమదాసు అప్పలరాజు, మండల కార్యదర్శి జగన్నాథరావు, ఉప్మాక పంచాయతీ అధ్యక్షుడు పాము గణేష్, పెద తీనర్ల పంచాయతీ అధ్యక్షుడు మైలపల్లి గిరీష్, వార్డు సభ్యుడు జగన్, దవరసింగ్ రాజా, రాజు బంగారి, పిక్కి గోవింద్, వెంకట రమణ, చిన్న తీనార్ల పంచాయతీ అధ్యక్షుడు కందాల నాగరాజు, పిక్కి మహేష్ తదితర నాయకులు సత్కరించిన వారిలో ఉన్నారు.

## నేడు ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు శిక్షణ :ఎండిఓ "దెందుకూరి"

నక్కపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త

పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పంచాయతీలకు సంబంధించిన ఉప సర్పంచ్ ,వార్డు సభ్యులకు అవసరమైన అభివృద్ధి విషయాలు భవిష్యత్తు ప్రణాళిక పై శిక్షణ తరగతులు గురువారం ప్రారంభం అవుతున్నాయని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు బుధవారం ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎండిఓ కార్యాలయ సమయస్ మందిరంలో ఈ శిక్షణా తరగతులను జడ్పీ సీఈఓ ,డిపిఓ శిరీష రాణి చేతుల మీదుగా ప్రారంభిస్తారని మండలంలోని అన్ని పంచాయతీల నుంచి పాల్గొనాలని కోరారు. ఆయనతోపాటు ఇన్చార్జి ఈవో పి ఆర్ డి మజ్జి శ్రీనివాసరావు ఉన్నారు.

## గ్రామ దేవతలను గౌరవించండి - మద్యం షాపులను దూరం పెట్టండి

వి.ఆర్.పురం, అక్టోబర్ 17, ప్రభాతవార్త



ఊరు మధ్యలో పెట్టాలని చూస్తున్న మద్యం షాపును దూరం పెట్టి, గ్రామ దేవతలను గౌరవించాలని, రేఖపల్లి గిరిజనులు గురువారం స్థానిక తాహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. వినతి పత్రాన్ని పరిశీలించిన రెవిన్యూ సిబ్బంది విషయాన్ని ఉన్నత స్థాయి అధికారులు దృష్టికి తీసుకుని వెళ్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ విషయమై స్థానిక యువకులు చిక్కాల బాలు, వీర్ల శ్రీను లు మాట్లాడారు. రేఖపల్లి టి టైం ప్రక్కన బేతి ఆదిలక్ష్మి ఇంటి వద్ద పెట్టనున్న మద్యం షాపు తమ ఆరాధ్య దేవతలైన చిన్న సార్లమ్మ, పెద్ద సార్లమ్మ, కుర్రాజులు దేవతల ఆలయానికి అతి సమీపంలో ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా ఆ ప్రాంతం బస్సులు,ఆటోలకు నిలయమన్నారు. దీంతో పాఠశాలలు, కళాశాలకు వెళ్ళే విద్యార్థులతోపాటు, వివిధ పనుల కోసం నిత్యం ఆ మార్గంలో తిరిగే మహిళల పై మద్యం షాపు దుష్ప్రభావం పడే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి, మద్యం షాపును అక్కడి నుండి మార్చాలని వారు కోరారు. కార్యక్రమంలో గ్రమ పెద్దలు వీర్ల.నాగేశ్వరావు, వెతకాని.రాములు, యువకులు కొట్టి కన్నంరాజులు, గ్రామ యువకులు గ్రాస్తులు కొట్టి.ముత్యాలరావు రాజులస్వామి పూజారి సారా పాండురాజు, చింతకాయల భవానిశంకర్, చిక్కాల.భద్రయ్య, గంగుల.నాగేవారావు,బేతి.వీరబాబు, పాల్గొన్నారు.

## తహసీల్దార్ సరస్వతిని మర్యాద పూర్వకంగా కలిసిన వైసిపి నేతలు

వి.ఆర్.పురం, అక్టోబర్ 17, ప్రభాతవార్త



వి.ఆర్.పురం తహసీల్దార్ వై.సరస్వతిని గురువారం చిన్నమట్టపల్లి సర్పంచ్, వైసిపి నాయకులు పిట్టా రామారావు, ఆ పార్టీ నాయకులు కోటం.జయారాజులు మర్యాద పూర్వకంగా కలిసిశారు. ఈ సంధర్భంగా తహసీల్దార్ చిన్నమట్టపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పరిస్థితులు, సమస్యలను రామారావును అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో రెవెన్యూ పరమైన సమస్యలు ఏవైనా ఉన్నట్లైతే,తన దృష్టికి నేరుగా తీసుకొని రావాలని తహసీల్దార్ వారిని కోరారు.

## రీ సర్వేపై జంపపాలెం గ్రామంలో గ్రామ సభ.. తహశీల్దారు వరహాలు

ఎలమంచిలి, అక్టోబర్ 17,ప్రభాతవార్త



మండలంలోని జంపపాలెం గ్రామంలో రీ సర్వే భూ సమస్యలపై గ్రామ సభను ఏర్పాటు చేశారు తాసిల్దార్ వరహాలు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ గ్రామ సభలో డిప్యూటీ తాసిల్దార్ సర్వేయర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా తాసిల్దార్ వరహాలు మాట్లాడుతూ ఈ సర్వే భూ సమస్యలపై ఏదైనా సమస్య ఉంటే భూ యజమానులు తమ దృష్టికి తీసుకురావాలని పరిష్కరిస్తామని తెలియజేశారు. రీ సర్వే సమయంలో భూ సమస్యలు ఏమైనా ఉంటే తెలియజేయాలని కోరారు ఈ కార్యక్రమాన్ని భూ యజమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ భాగంలోని అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## వాల్మీకి మహర్షికి ఘన నివాళులు

పాడేరు,అక్టోబర్17, ప్రభాతవార్త



ఆధ్యాత్మిక జ్ఞాని, తాత్వికుడు మహర్షి వాల్మీకి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. వాల్మీకి జయంతిని పుర స్కరించుకొని కలెక్టరేట్ మీటింగు హాలులో గురువారం వాల్మీకి మహర్షి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ డా. అభిషేక్ గౌడ్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డిఆర్ఓ బి. పద్మావతి పూలమల్లలు వేసి నివాళులర్పించారు. ఐటీడీఏ కార్యాలయంలో ఐటిడిఏపిఓ, వి.అభిషేక్, సహాయ ప్రాజెక్ట్ అధికారులు వి.ఎస్ ప్రభాకర్ రావు, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ డి.వి.ఆర్.ఎం రాజు మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహనీయుల జీవిత చరిత్రలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. మానవ జీవితానికి అనువైన విధంగా వాల్మీకి రామాయణాన్ని రచించి ఎన్నో విషయాలపై మహత్తర సందేశాన్ని అందించారని గుర్తు చేశారు. కారణ జన్ముడిగా నిలిచిన ఆయన రామాయణం నిలిచినంత కాలం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా జీవించే ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, ఐటీడీఏ అకౌంట్ అధికారి శ్రీనివాస్ కుమార్, ఐటిడిఎ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రపాలెం, వెలగలపాలెంలో వాల్మీకి జయంతి

కొయ్యూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త



గురువారం మండల కేంద్రంలోని రాజేంద్రపాలెం అంగన్వాడీ కేంద్రంలో వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి ప్రాధాన్యతను, ప్రాముఖ్యతను మరోసారి గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు కనకమహాలక్ష్మి, బాలమణి, కొండమ్మ, కార్యా లయ సిబ్బంది గుమ్మడి సోమశేఖర్, పంచాయతీ కార్యదర్శి మౌనిక కమల, ఏఎన్ఎం రాజి, మహిళా పోలీస్ భవాని, రాజేంద్రపాలెం అంగన్వాడీ కార్యకర్త పివి రమణమ్మ తదితరులు వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

### వెలగలపాలెంలో వాల్మీకి జయంతి ..

మండలంలోని వెలగలపాలెం గ్రామంలో సర్పంచ్ ఇరువాడ సత్యవేణి, వార్డు మెంబర్ సతీష్, రాంబాబు, కొండబాబు, సచివాలయ సిబ్బంది, సర్వేయర్ శివ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గణపతి, జిఎస్ఎస్ సభ్యుడు నగేష్ తదితరుల ఆధ్వర్యంలో వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## విద్యార్థులకు నవోదయ ఎంట్రన్స్ బుక్స్ అందజేత

ఎలమంచిలి, అక్టోబర్ 17,ప్రభాతవార్త



మండలం జంపపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐదో తరగతి విద్యార్థులకు నవోదయ ఎంట్రన్స్ బుక్స్ అందజేశారు ఈ పుస్తకాలను నిమ్మదల నాగేశ్వరరావు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా నవోదయ ఎంట్రన్స్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏవీ హెచ్ శాస్త్రి విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బొడ్డెడ సత్యనారాయణ, రమణ, అప్పలనాయుడు, నాగరాజు, సుధాకర్ షబ్బీర్ శివ చిట్టి రాజు పాల్గొన్నారు.

## వర్షపు నీటిలోనే జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల...

ఎలమంచిలి, అక్టోబర్ 17, ప్రభాతవార్త



మండలంలోని జంపపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వర్షపు నీటితో నిండి ఉన్నది గురువారం ఉదయం కురిసిన వర్షాలకు పాఠశాల ఆవరణలోకి వర్షపు నీరు చేరడంతో విద్యార్థులు స్కూలు తరగతుల్లోకి వెళ్లడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి వర్షపు నీరు అంతా ఉండడంతోటి ఆ వర్షపు నీటిలోనే తరగతుగదుల్లోకి వెళ్ళవలసిన పరిస్థితి నెలకొంది దీనిపై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఈ సమస్యపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలియజేశారు. జంపపాలెం గ్రామంలో నూతన పాఠశాలను నాడు నేడు పనుల్లో భాగంగా నిర్మిస్తున్నారని కానీ ఈ నిర్మాణం కొనసాగుతుందంటూ పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు ఎప్పటికైనా త్వరత గతన హైస్కూల్ నిర్మాణం పూర్తి చేసి విద్యార్థులకు ఉపయోగపడేలా చూడాలని కోరారు.

## ఇప్పటికీ మారని మధ్యాహ్నం భోజనం తీరు..

### కట్టెల పొయ్యి మీద తయారీ -గ్యాస్ స్టవ్ మీద తయారు చేయాలన్న పట్టించుకోని నిర్వాహకులు..

ఎలమంచిలి, అక్టోబర్ 17, ప్రభాతవార్త



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అందజేస్తు న్నారు. ఈ భోజన పథకం తయారీలో తప్పనిసరిగా గ్యాస్ స్టవ్ లను వాడాలని సూచిస్తున్నారు కానీ మధ్యాహ్న భోజన నిర్వాహకులు మాత్రం కట్టెల పొయ్యినే ఉపయోగిస్తున్నారు గతంలో దీనిపై ఉన్నతి అధికారులను అడగగా తప్పనిసరిగా గ్యాస్ స్టవ్‌లు వినియోగించాలని కట్టెల పొయ్య వాడరాదని తెలిపారు కానీ అధికారుల ఆదేశాలను ఎవరూ పట్టించుకునే స్థితిలో లేరు . నేడు ఒక పాఠశాలలో కర్రల పొయ్య మీద తయారు చేస్తున్నారు. ఇ ప్పటికైనా భోజన నిర్వాహకులు తప్పనిసరిగా గ్యాస్ స్టవ్‌లను వినియోగించే దిశగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు

## జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో అర్జీలు సేకరిస్తున్న ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్..

ఎలమంచిలి, అక్టోబర్ 17, ప్రభాతవార్త



విజయవాడ జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన జనవరి కార్యక్రమానికి ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గురువారం హాజరయ్యారు ఈ సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల కష్టాలను ఆయన తెలుసుకుని అర్జీలు సేకరించారు. వీటి పరిష్కారానికి ఆయా విభాగాల అధికారులు చర్యలు చేపట్టవలసిందిగా కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కోటమి ప్రభుత్వంలోని పాలకులంతా పనిచేస్తున్నారని ఆయన వివరించారు.

## విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ నేడు సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

వి.ఆర్.పురం, అక్టోబర్ 17, ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా, సిపిఎం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు, నేడు సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట నిరసన చేపట్టనున్నట్లు, సిపిఎం జిల్లా నాయకులు పూనెం.సత్యనారాయణ, ఆ పార్టీ మండల కార్యాదర్శి సోయం. చిన్నబాబులు పేర్కొన్నారు. గురువారం రేఖపల్లిలోని బొప్పిన భీమయ్య భవనంలో ఆ పార్టీ మండల కమిటి సమావేశం జరిగింది. సమావేశంలో సత్యనారాయణ ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు, అమల్లోకి తెస్తున్న స్మార్ట్ మీటర్లపై మాట్లాడారు. స్మార్ట్ మీటర్ల ప్రభావం మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి, నిరుపేదల పై మరింత ఆర్థిక ప్రభావం చూపే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. సిపిఎం చేపట్టే నిరసన కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు పలకాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు పిలుపు నిచ్చారు. సమావేశంలో సిపిఎం మండల నాయకులు పులి.సంతోష్ కుమార్, పంకు.సత్తిబాబు, కారం.సుందరయ్య, పూనెం.ప్రదీప్ కుమార్, గుండిపూడి.లక్ష్మణరావు, కమ్మచిచ్చు.సత్యనారాయణ, పోడియం.శ్రీరామ్మూర్తి, చీరపు.తాతబాబు, నాళ్ళారపు.ప్రకాష్ రావు, వేటగాని.సూరి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి మోనిటరింగ్ టీం సర్వే

### కొయ్యూరు, బూదరాళ్ల, మర్రివాడ సచివాలయాల్లో సమావేశాలు

కొయ్యూరు అక్టోబర్ 17 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు కాబడుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల తీరుతెన్నులను అధ్యయనం చేసేందుకు గురువారం మండలంలో జాతీయస్థాయి మోనటరింగ్ టీం సభ్యులు ప్రత్యేక సర్వే నిర్వహించారు. ఇందులో భాగంగా టీం లీడర్ సుధాకర్ నేతృత్వంలో ఏపీడి శ్రీనివాసరావు, చింతపల్లి ఏపీడి లోకేష్ మండలంలోని వెలుగు, ఎన్ఆర్ఇజిఎస్ అధికారులు సిబ్బందితో కలిసి కొయ్యూరు, మర్రివాడ, బూదరాళ్ల గ్రామ సచివాలయాల్లో డ్వాక్రా మహిళలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు సచివాలయాల్లో వేరువేరుగా నిర్వహించిన సమావేశాల్లో టీం లీడర్ సుధాకర్ మాట్లాడుతూ- కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఎన్ఆర్ఈజీఎస్, వెలుగు, వాటర్ షెడ్ ద్వారా అమలయ్యే వివిధ పథకాలను సద్వినియోగ పర్చుకోవాలన్నారు. గ్రామాలలో ఉన్న సమస్యలను అధికారులకు దృష్టికి తీసుకువచ్చేందుకు గ్రామ సభలను వేదికలుగా చేసుకోవాలని కోరారు. వెలుగు ద్వారా అందుతున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగపరుచుకుని డ్వాక్రా మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆయన కోరారు. అలాగే సచివాలయాల సిబ్బందితో ప్రత్యేక సమావేశమైన టీఎస్ సభ్యులు, ఈ పథకాల అమలుకు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవోలు శ్రీనివాస్, రాజు, వెలుగు ఏపిఎం గాంధీ, అలాగే ఎన్ఆర్ఈజీఎస్, వెలుగు, వాటర్ షెడ్ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, ఉపాధి కూలీలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## శివాలయంలో 30 మంది భక్తులు అయ్యప్ప స్వామి మాల ధారణ

అరకులోయ, అక్టోబర్ 17, ప్రభాతవార్త



అరకులోయ పట్టణంలో వెలసిన శివాలయంలో 30 మంది భక్తులు అయ్యప్ప స్వామి మాలధారణ చేపట్టారు. ఆశ్వీయజ చతుర్దశి, అయ్యప్ప స్వామికి ప్రీతికరమైన రోజున భక్తులు అయ్యప్ప స్వామి మాల ధరించారు. గురు స్వామి శ్రీను, 30 మంది భక్తులకు అయ్యప్ప మాలలు వేశారు. అయ్యప్ప మాల ధారణ సందర్భంగా అరకులోయ శివాలయం అయ్యప్ప స్వామి నామస్మరణతో మారు మ్రోగింది. మాల ధరించిన భక్తులు గురు స్వామి ఆశీస్సులతోపాటు.. శివాలయ పండితుల ఆశీస్సులను కూడా అందుకున్నారు. కాగా 30 మంది అయ్యప్ప స్వామి భక్తులు కఠోర దీక్షతో 42 రోజులు పాటు మాలధారణ చేపట్టనున్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పీజీ సీట్ల భర్తీపై స్పీకరుకు వినతి పత్రం అందజేత

నర్సీపట్నం, అక్టోబర్ 17,ప్రభాతవార్త



నర్సీపట్నంలో ఆంధ్ర యూనివర్సిటీకి సంబంధించిన పీజీ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు అందరికి కల్పించాలని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు గారిని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం సభ్యులు గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. నర్సీపట్నం అల్లూరి సీతారామరాజు డిగ్రీ కాలేజీ లో పీజీ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు ఇవ్వడం లేదని స్పీకర్ దృష్టికి తీసుకువెళ్లారు. మెరిట్ లేని వారిని ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్లు ఇవ్వడం లేదని, అయితే ప్రైవేట్ కళాశాలల్లో మెరిట్ లేకున్నా అడ్మిషన్లు ఇస్తున్నారని వివరించారు. ఈ అంశంపై స్పందించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌కి ఫోన్ చేసి, పీజీ సీట్లు భర్తీపై మాట్లాడారు. ప్రైవేట్ కళాశాలల్లో ఎటువంటి అర్హత లేకుండా అడ్మిషన్లు ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ విధానంతో ప్రభుత్వ కళాశాలల్లో పీజీ సీట్లు నింపకపోవడం వల్ల పేద విద్యార్థులు నష్టపోతున్నారని అన్నారు. "పీజీ కోర్సుల సీట్లు ఖాళీగా ఉంచితే ఎలాంటి ప్రయోజనం?" అని ప్రశ్నిస్తూ, ఈ సీట్లను స్పాట్ అడ్మిషన్ల ద్వారా నింపడం విద్యార్థులకు మేలు చేస్తుందని అభిప్రాయపడ్డారు. పీజీ సీట్ల విషయంలో ప్రైవేట్ కళాశాల యాజమాన్యం నిబంధనలు ఉల్లంఘనకు పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ విషయంపై విద్యార్థులకు న్యాయం జరిగేలా విద్యాశాఖ మంత్రితో మాట్లాడుతానని స్పీకర్ అయ్యన్న తెలిపారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టి బాగా చదువుకోవాలని ఆయన సూచనలు ఇచ్చారు.

## గ్రామ స్వరాజ్యం దిశగా గ్రామాలు అభివృద్ధి

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు

పాడేరు,అక్టోబర్17,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రవేశపెట్టిన పల్లె పండుగ కార్యక్రమంతో గిరిజన గ్రామాలు,పల్లెలు గాంధీజీ కన్న కలలు గ్రామ స్వరాజ్యం దిశగా గ్రామాలు అభివృద్ధి పథంలోపయనించనున్నాయనీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి,రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు పేర్కొన్నారు. పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా పాడేరు మండలం వంట్ల మామిడి పంచాయతీ, సలుగు పంచాయతీ, అయినాడ పంచాయతీ గ్రామాలలో జరిగిన పల్లె పండుగ కార్యక్రమాల్లో బొర్రా నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ఆయా పంచాయితీల్లో చేపట్టనున్న పలు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామాలన్నీ అభివృద్ధి చెందనున్నాయన్నారు. గ్రామాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించి కావాలని ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పార్టీ కార్యదర్శి మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు నాగరాజు పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో ఉన్న అన్ని గ్రామాలు అభివృద్దే లక్ష్యంగా రా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రాష్ట్ర ఐటి,విద్యాశాఖ మంత్రి, నారా లోకేష్ శ్రమిస్తున్నారని బొర్రా నాగరాజు అన్నారు.గత వైసిపి ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసి సర్పంచులను ఉత్సవ విగ్రహాలు చేసి రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధి కి నోచుకోకుండా పాలన చేసి పంచాయితీ నిధులు దారి మళ్లించి తీవ్ర అన్యాయం చేసిందన్నారు.పల్లె పండుగతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెల కొని ఉందన్నారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకు వెళుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్,లోకేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు బొర్రా నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంట్ల మామిడి ఎంపీటీసీ తోకలు ఈశ్వరరావు,సర్పంచ్ పాంగి రాంబాబు, సలుగు సర్పంచ్ గెమ్మెలి అప్పలకొండ, ఎంపీటీసీ దూసూరు మీనా, అయినాడ సూపర్ ఎంపీటీసీ గంగరాజు, మాజీ సర్పంచ్ సోంబే పోతురాజు, తెలుగుదేశం పార్టీ మాజీ వైస్ సర్పంచ్ ఎడ్ల అప్పారావు, యూనిట్ ఇన్చార్జి గిన్నిపల్లి కొండబాబు, తెలుగు యువత నాయకులు అల్లంగి సోముకేశ్వరరావు, వనుగు సురేంద్ర,దూసూరు గంగరాజు, ఎన్ఆర్ఈజీఎస్, ఆయా గ్రామ పంచాయతీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలి..!

### ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు శిక్షణలో ఎంపీపీ బడుగు రమేష్

కొయ్యూరు అక్టోబర్ 17 ప్రభాతవార్త



రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను, బాధ్యతలను సద్వినియోగపరుచుకోవడం ద్వారా గ్రామాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని వార్డు మెంబర్లు, ఉప సర్పంచులను ఉద్దేశించి ఎంపీపీ బడుగు రమేష్ బాబు ఉపదేశించారు. రెండు రోజుల శిక్షణ తరగతుల్లో భాగంగా గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లకు ఎంపీడీవో మేరీ రోజ్ నేతృత్వంలో శిక్షణా తరగతులు ప్రారంభించారు. దీనికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ రమేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి, ప్రజా సేవకు స్థానిక ప్రజాప్రతినిధులు అంకితభావంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. నిధులు విడుదల, వాటి ఖర్చు, పంచాయతీలలో సమస్యలు తదితరాలపై వార్డు మెంబర్లు, ఉప సర్పంచులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజల్లో, ప్రజలతో నిత్యం మమేకమై ఉండేందుకు వార్డు మెంబర్లు, సర్పంచులు ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రపాలెం సర్పంచ్ పీట సింహాచలం, పలువురు పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచులు,వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

### పంచాయతీ కార్యదర్శుల తీరుపై ఎంపీపీ ఆగ్రహం..

ఇదిలా ఉండగా గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రారంభమైన ఉప సర్పంచులు, వార్డు మెంబర్ల రెండు రోజుల శిక్షణ తరగతులకు తొలిరోజు వార్డు మెంబర్లు, ఉప సర్పంచ్లు ఆశించిన స్థాయిలో హాజరు కాకపోవడం పై ఎంపీపీ బడుగు రమేష్ అసహనం వ్యక్తం చేశారు. వార్డు మెంబర్లు, ఉప సర్పంచులు హాజరుకాని పంచాయతీలను గుర్తించి, ఆ పంచాయతీల కార్యదర్శులకు ప్రత్యేక సమావేశం నిర్వహించాలని ఎంపీడీవో మేరీ రోజ్ ను ఎంపీపీ బడుగు రమేష్ ఆదేశించారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఘనంగా వాల్మీకి జయంతి

పాడేరు,అక్టోబర్17,ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో రాష్ట్ర అధికారిక జయంతి దినంగా వాల్మీకి జయంతి సదస్సు ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ సదస్సు కళాశాల ప్రిన్సిపల్ డా.వి చిట్టబ్బాయి అధ్యక్షతన తెలుగు శాఖ అధిపతి డా.టి.ఎన్.రసూల్ ఆధ్వర్యంలో, ఈరోజు రాష్ట్ర అధికారిక జయంతిగా వాల్మీకి జయంతిని పురస్కరించుకొని కళాశాల అధ్యక్షులు, సభాధ్యక్షులు డాక్టర్ వి.చిట్టబ్బాయి బోయవాడు బోధకుడిగా పరిణితి చెందిన వైనాన్ని వివరించారు. ఈ సందర్భంగా, వాల్మీకి వృత్తాంతము, ఆయన రామాయణంలోని వ్యక్తిత్వ వికాసాన్ని గురించి తెలుగు శాఖ ఉపన్యాసకురాలు డా.డి.సునీతా దేవి వివరించారు. ఆది కావ్యం రామాయణం వైశిష్ట్యం గురించి సుందరకాండ ప్రాశస్త్యం గురించి తెలుగు శాఖ ఉపన్యాసకురాలు ఎం.రాధాకుమారి తెలియజేశారు. తరాలు మారినా తరతరాలకు రామాయణం చిరస్మరణీయమని గోవిందరాజులు పేర్కొన్నారు. ఈ సభకు ఆంగ్ల ఉపన్యాసకులు నిర్మల దేవి, హిందీ ఉపన్యాసకులు వారిజా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ గౌరీ శంకర్ పాల్గొన్నారు.

## ఒంబి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

డుంబ్రిగుడ, రూరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త



పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఖంద్రుమ్ పంచాయితీ ఓంబి గ్రామంలో డబ్ల్యుబిఎం రోడ్డు నిర్మాణ పనులను టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ఎస్.దోన్ను దొర గురువారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు సౌకర్యం లేని మారుమూల గ్రామంలో రోడ్డు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన చెప్పారు. మండల వైస్ ఎంపీపీ ఎస్ ఆనంద్, పార్టీ మండల అధ్యక్షుడు టి.సుబ్బారావు, టిఎన్టియుసి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎం.స్వామి, జనసేన టిడిపి నాయకులు పాల్గొన్నారు.


## పల్లె పండుగలో ప్రోటోకాల్ పాటించడం లేదు

డుంబ్రిగుడ,రూరల్, అక్టోబర్ 17 ప్రభాతవార్త

ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమంలో అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని ఖంద్రుమ్ పంచాయతీ సర్పంచ్, సర్పంచ్ పోరం మండల అధ్యక్షుడు కేహరి ఆరోపించారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆ పంచాయితీలోని ఒంబిలోహా డబ్ల్యుబిఎం రోడ్డును గురువారం అధికారులు, కూటమి నాయకులు ప్రారంభించారన్నారు. అయితే స్థానిక సర్పంచ్ కు ఆహ్వానించకుండా కూటమి నాయకులే ప్రారంభించుకున్నారని చెప్పారు. ఈ రోడ్డు నిర్మాణానికి వైయస్సార్ ప్రభుత్వం హయంలోనే డబ్ల్యుబిఎం రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని చెప్పారు. అధికారిక కార్యక్రమంలో కూటమి నాయకులే కాకుండా స్థానిక పంచాయతీ ప్రజాప్రతినిధులు కూడా గౌరవించి ఆహ్వానించాలని ఆయన కోరారు.

## తహశీల్దార్ నరసింహమూర్తికి సత్కారం

నక్కపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త



నక్కపల్లి మండల తాసిల్దారుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్ నరసింహమూర్తి ని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్తు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు ఈ సందర్భంగా మండలంలోని పలు విషయాలపై శివ దత్తు తాసిల్దార్ తో చర్చించారు ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు కలిసిన సందర్భంలో తాసిల్దార్ నరసింహుమూర్తి అభినందనలు తెలిపారు. శివ దత్తుతోపాటు జనసేన పార్టీ అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు, సంయుక్త కార్యదర్శి కురమదాసు అప్పలరాజు, మండల కార్యదర్శి జగన్నాథరావు, ఉప్మాక పంచాయతీ అధ్యక్షుడు పాము గణేష్, పెద తీనర్ల పంచాయతీ అధ్యక్షుడు మైలపల్లి గిరీష్, వార్డు సభ్యుడు జగన్, దవరసింగ్ రాజా, రాజు బంగారి, పిక్కి గోవింద్, వెంకట రమణ, చిన్న తీనార్ల పంచాయతీ అధ్యక్షుడు కందాల నాగరాజు, పిక్కి మహేష్ తదితర నాయకులు సత్కరించిన వారిలో ఉన్నారు.

## స్పీకర్ అయ్యన్నపాత్రుడుని కలిసిన నర్సీపట్నం టౌన్ ప్లానింగ్ అధికారి సత్యనారాయణ

నర్సీపట్నం, అక్టోబర్ 17,ప్రభాతవార్త



నర్సీపట్నం టౌన్ ప్లానింగ్ అధికారి సత్యనారాయణ ఇటీవల కొత్తగా బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలో గురువారం నాడు ఆయన గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడుని వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు నర్సీపట్నం పట్టణంలోని డ్రైనేజ్ సిస్టమ్ మెరుగుపరచాల్సిన అవసరాన్ని వివరించారు. వర్షాకాలంలో రోడ్లపైకి నీరు రాకుండా, సమర్థవంతమైన డ్రైనేజ్ వ్యవస్థను సక్రమంగా ఏర్పాటు చేయాలని సూచనలు ఇచ్చారు. అలాగే, ఖాళీగా ఉన్న ఇళ్ల స్థలాలలో వర్షపు నీరు నిల్వవుతున్న కారణంగా దోమలు, పందులు చేరి, పరిసర ప్రజలకు అంటురోగాల ప్రమాదం ఉన్నందున, ఆ స్థలాలను ఎత్తుగా మట్టి పోసి సరి చేసుకోవాలని, సంబంధిత స్థలం యజమానులకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు.

## జీవీఎంసీలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు




**విశాఖపట్నం, అక్టోబర్, 17, ప్రభాతవార్త**

మహా విశాఖ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకను గురువారం విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ జీవీఎంసీ అధికారులు ఉద్యోగులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయరు, జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు రాష్ట్ర వేడుకగా ఘనంగా జీవీఎంసీలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. మహర్షి వాల్మీకి బెంగాలీ నెల అశ్విన్‌లో శరదృతువు పౌర్ణమి రోజున బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారని, సంస్కృత సాహిత్యంలో పేరెన్నిక గల కవి అని, ప్రసిద్ధ హిందూ ఇతిహాసం రామాయణం వెనుక సూత్రధారి అని, సంస్కృత సాహిత్యంలో మొట్టమొదటి కవి 'ఆది కవి' అనే బిరుదును కలిగి ఉన్నారన్నారు. వాల్మీకి మహర్షి శ్లోకమనే నిర్మాణ ప్రక్రియను కనుగొన్న మహా మహర్షి అని వారు కొనియాడారు. జీవీఎంసీలో వారి జయంతి వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బిపిన్ జైన్, జివిఎంసి అదనపు కమిషనర్లు ఎస్.ఎస్.వర్మ, డి.వి.రమణమూర్తి, ఆర్.సోమనారాయణ, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఇ.వాసుదేవ రెడ్డి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ ప్రేమ ప్రసన్న వాణి, అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఆదినారాయణ, డిపిఓ ఎం.వి. డి.ఫణిరామ్, కార్యదర్శి బి.వి.రమణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అప్పలనాయుడు ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## రోడ్డు మధ్యలో కర్రల గోరి..! అది ప్రమాదాలకు బరి

### పట్టించుకోని అధికారులు



**ఆనందపురం, అక్టోబర్, 17, ప్రభాతవార్త**

ఆనందపురం నుంచి బోని వెళ్లే రూట్లో గొట్టిపల్లి కల్లాల వద్ద విచిత్ర పరిస్థితి నెలకొంది. ఎక్కడైనా రోడ్లు మరమత్తులకు గురైతే వెంటనే వాటిని సరిచేసి వాహన రాకపోకలు సాఫీగా సాగే విధంగా అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారు. కానీ గొట్టిపల్లి కళ్లాలు వద్ద రోడ్డు మధ్యలో పెద్ద గొయ్యి ఏర్పడితే మట్టితో కప్పేసి దాని చుట్టూ కర్రలతో గోరి మాదిరిగా కట్టేసి వదిలేసారు. దాని వలన రోడ్డు సగం వరకు మూసుకు పోవడంతో ఈ రూట్లో ప్రయాణించే వాహన చోదకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. 30 అడుగులు వెడల్పున గల రోడ్డు ఆరు అడుగులకు కుదించుకు పోయింది. ఈ రూట్లో ప్రయాణించే వాహనాలు ఎదురెదురుగా ఇక్కడకు చేరుకునే సరికి అతి కష్టం మీద తప్పుకుంటున్నాయి. ఈ రూట్లో వందలాది వాహనాలు రోజు ప్రయాణం సాగిస్తుంటాయి. ముఖ్యంగా రాత్రి వేల దగ్గరకు వచ్చే వరకూ గొయ్యి చుట్టూ ఏర్పాటు చేసిన కర్రల కానరాక పోవడంతో వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు పూర్తి స్థాయి లో మరమ్మతులు చేపట్టి వాహన రాక పోకలు సాఫీగా సాగే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## గంభీరం పాఠశాలలో వాల్మీకి జయంతి వేడుకలు

**ఆనందపురం, అక్టోబర్, 17, ప్రభాతవార్త**



మండలంలోని గంభీరం ప్రాథమిక పాఠశాలలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు యు వి వి ప్రసాద్ మాట్లాడుతూ రత్నాకరుడు అనే బోయవాడు దారి దోపిడీలు చేస్తూ జీవించేవాడని, భగవత్ సంకల్పంతో తపస్సు చేసి వాల్మీకి మహర్షిగా మారాడని వివరించారు. 24 వేల శ్లోకాలతో రామాయణ గ్రంధాన్ని రచించి మానవ జాతికి అందించిన మహర్షి అని స్మరించారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి పై వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు యు వి వి ప్రసాద్, ఉపాధ్యాయులు రామకృష్ణ, వరలక్ష్మి, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వర్షాలకు నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

### -గాజువాక వైకాపా పరిశీలకులు తిప్పల దేవన్ రెడ్డి



**గాజువాక, అక్టోబర్, 17, ప్రభాతవార్త**

వర్షాల కారణంగా నష్టపోయిన వారికి,పునరావాసం కల్పించాలని,ఆర్థికంగా అన్నివిధాలుగా కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని గాజువాక వైకాపా పరిశీలకులు తిప్పల దేవన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. పెదగంట్యాడ మండలం జీవీఎంసీ 64వ వార్డు కొంగ పాలెం గ్రామంలో గత మూడు రోజుల కురుస్తున్న వర్షాలకు కొండపైన ఉన్న ఇల్లు కూలింది. విషయం తెలుసుకున్న గాజువాక వైకాపా పరిశీలకులు తిప్పల దేవన్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నియోజకవర్గంలో చాలా చోట్ల ఇల్లులు కూలి పోతున్నాయని,ముఖ్యంగా కొండప్రాంతంలో ఈ సమస్య తీవ్రంగా ఉందని,బాధితులకు ప్రభుత్వం అండగా నిలవాలని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవలసిన అవసరం ఉందని అన్నారు. తమ పార్టీ తరపున బాధితులను ఆదుకునేందుకు కృషి చేస్తామని అన్నారు. దేవన్ వెంట 64 వ వార్డు వైకాపా ఇంచార్జ్ ధర్మాల శ్రీను, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ పల్లా చిన్నతల్లి, పలువురు సీనియర్ నాయకులు ఉన్నారు.

## తుఫాను బాధితులకు బాసటగా పెంటికొస్టల్ పాస్టర్స్ ఫెలోషిప్

### బాధిత కుటుంబాలకు రూ.1.50 లక్షలు అందజేత

**ఆనందపురం, అక్టోబర్, 17, ప్రభాతవార్త**



విజయవాడలో గత నెలలో సంభవించిన తుఫాను బాధితులను పెంటికొస్టల్ పాస్టర్స్ ఫెలోషిప్ బాసటగా నిలిచింది. విజయవాడ పట్టణమును చుట్టిముట్టిన వరదలకు చాలా మంది సంఘ కాపరులు ప్రకాష్ నగర్, సింగ్ నగర్, కండ్రిక, రాజీవ్ నగర్, యనమలకుదురు, శ్రీనగర్, రామలింగేశ్వర నగర్, కృష్ణలంక, వాంబేకాలనీ తదితర ప్రాంతాలోని చర్చిలు, ఇళ్ళు వరదకు మునిగి సామగ్రి అంతా పాడై ఆర్థికంగా నష్ట పోయారు. ఈ మేరకు విశాఖ పెంటికొస్టల్ పాస్టర్స్ ఫెలోషిప్ 50 పాస్టర్ల కుటుంబాలకు రూ.3 వేలు చొప్పున రూ.1.50 లక్షలను అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. అలాగే వారికి ఒక రోజు భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కె. శ్యాం మాథ్యూస్, టి టి జీసెఫ్, సిమన్ పవన్, ఈసక్ బాబు, ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

## వర్షాలకు గాజువాక రహదారుల పరిస్థితి అధ్వానం



**గాజువాక, అక్టోబర్, 17, ప్రభాతవార్త**

గత మూడురోజులుగా పడుతున్న వర్షాలకు గాజువాక ప్రధాన రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. కొన్ని రహదారులు చిత్తడి చిత్తడిగా తయారయ్యాయి. దింతో స్థానికులు బయటకు రావాలంటే భయపడుతున్నారు. ఎక్కడ జారిపడతామోనని భయపడే పరిస్థితి నెలకొంది. కణితి-పాతకర్ణవానిపాలెం రహదారి పరిస్థితి మరీ అధ్వానంగా ఉంది. మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు ఈ పరిస్థితిని మరింత దారుణంగా తయారు చేశాయి. ఈ రహదారి పరిస్థితిపై గతంలో అధికారులు దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి స్పందన కనిపించలేదని స్థానికులు విమర్శిస్తున్నారు. భయపడుతూ ఈ రహదారిపై ప్రయాణం చేయాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ రహదారిని అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

### కంచరపాలెం పోలీస్‌స్టేషన్‌ను

## సందర్శించిన డీసీపీ-2 మేరీ ప్రశాంతి

### - అపరిశుభ్రతపై అసహనం





**విశాఖ క్రైం, అక్టోబర్, 17, ప్రభాతవార్త**

కంచరపాలెం పోలీస్ స్టేషన్ ను గురువారం డీసీపీ-2 మేరీ ప్రశాంతి సందర్శించారు.. ఈ సందర్భంగా స్టేషన్ పరిసర ప్రాంతాలు శుభ్రంగా లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. గతంలో జోన్ -2 పరిధిలో డీసీపీ-2గా విధులు నిర్వహించిన మోకా సత్తిబాబు ఇక్కడ నుండి బదిలీ కావడంతో ఆ స్థానంలోకి మేరీ ప్రశాంతి డీసీపీ -2గా వచ్చారు. ఈ నేపథ్యంలో బాధ్యతలు తీసుకున్న ఆమె గురువారం ఉదయం తొలిసారిగా కంచరపాలెం పోలీస్ స్టేషన్కు విచ్చేశారు. ఆమె స్టేషన్లోకి విచ్చేసేటప్పుడు సీఐ చంద్రశేఖర్ లేకపోవడం, స్టేషన్లో కోడిపుంజుల వ్యర్థాలతో అపరిశుభ్రంగా ఉండడంతో వెంటనే ఆమె స్టేషన్ లో నుండి బయటికి వచ్చేసారు. అదే సమయంలో అక్కడకు సీఐ చంద్రశేఖర్ విచ్చేయగా స్టేషన్ లోని అపరిశుభ్రతపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. కేసులో పట్టుకున్న కోడిపుంజులు అయితే వేరే దగ్గర ఉంచాలని, ఇలా స్టేషన్ లో ఉంచితే అపరిశుభ్రత ఏర్పడి ఫిర్యాదుదారులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని ఆమె తెలిపారు. ఇదిలా ఉండగా ఓ రౌడీ షీటర్ ఇంటి ముందు ఉన్న కోడిపుంజులను పోలీసులు పట్టుకొచ్చినట్టు స్టేషన్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. అదే విధంగా హాని ట్రాప్ కేసులోని పురోగతిపై ఆమె సీఐను ఆరా తీశారు. అనంతరం ఆమె అక్కడి నుండి వెళ్లిపోయారు. డీసీపీ విచ్చేసేటప్పుడు స్టేషన్లో ఎస్సై రవికుమార్, దివ్యభారతి సిబ్బంది ఉన్నారు.

## పంచాయతీ పాలనపై సర్పంచ్, సభ్యులకు శిక్షణ



**ఆనందపురం, అక్టోబర్, 17, ప్రభాతవార్త**

ఆనందపురం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయితి ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు పంచాయితి పాలన పై అధికారులు శిక్షణ ఇచ్చారు. ఈరోజు ఈ కార్యక్రమానికి దాదాపు దాదాపు 66 మంది వార్డు సభ్యులు వివిధ గ్రామపంచాయతీ నుండి హాజరవుట జరిగినది ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సాధారణ పరిపాలన విధానం, గ్రామ పంచాయతీలోని లేఔట్లు, ఏపీ పీ ఆర్ 1994 చట్టం యొక్క నిబంధనలు, తాగునీటి సరఫరా, గ్రామపంచాయతీ ఆస్తులు, వీధి దీపాలు, విద్యుత్ బిల్లులు నిర్వహణ, గ్రామపంచాయతీలో ఆర్థిక నిర్వహణ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సామాజిక, సంక్షేమ పథకాలు గురించి శిక్షణలో వివరించారు. ఈ కార్యక్రమంలో శిక్షకుడు నాగరాజు, ఎంపీడీవో జానకి, ఈవోపిఆర్డి సత్యనారాయణ, కార్యదర్శులు శ్రీరామ్ మూర్తి, ఆర్ కె నాయుడు, ధనుంజయ్, చలపతి పాల్గొన్నారు.

## విఎంఆర్డిఏ కార్యాలయంలో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు




**విశాఖపట్నం, అక్టోబర్, 17, ప్రభాతవార్త**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వము మహర్షి వాల్మీకి జయంతి స్టేట్ ఫంక్షన్ గా ప్రకటన చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా గురువారం విఎంఆర్డిఏ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి జాయింట్ కమీషనర్ కార్యదర్శి కె రమేష్ , విభాగాధిపతులు, అధికారులు పూలమాలలు వేసి ఘననివాళు లర్పించారు. తదుపరి జాయింట్ కమీషనర్ మాట్లాడుతూ కృషి, పట్టుదల ఉంటే ఎంతటి వారైనా ఋషులు అవుతారు అనడానికి నిదర్శనం మహర్షి వాల్మీకి జీవితం అని అన్నారు. ఒక బోయి మహర్షిగా మారి యావత్ ప్రపంచం కీర్తించే రామాయణ మహా కావ్యం రచించడమంటే కృషికి, పట్టుదలకు మారు పేరు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్ అధికారి లక్ష్మారెడ్డి, ముఖ్య గణాంకాధికారి హరిప్రసాద్, డి.ఎఫ్.ఓ శాంతి స్వరూప్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి



**ఆనందపురం, అక్టోబర్, 17, ప్రభాతవార్త**

పరిష్కారం కాకుండా ఉండిపోయిన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న గాదె శ్రీనివాసులు నాయుడు చెప్పారు. ఎన్నికల ప్రసార కార్యక్రమంలో భాగంగా ఆయన గురువారం ఆనందపురం జిల్లా పరిషత్ హైస్కూల్ లో ప్రసారం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు ఏళ్ల నుంచి అనేక సమస్య లు పెండింగ్ లో ఉండిపోయాయని వాటిని పరిష్కరించి ఉపాధ్యాయులపై వత్తిడి లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా సర్వీస్ రూల్స్, జీవో 117 రద్దు, మహిళా టీచర్స్ కి చైల్డ్ కేర్ లీవ్, తదితర సమస్యల పై ప్రభుత్వంతో పోరాడి పరిష్కరిస్తామని చెప్పారు. తనకు మొదట ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన ఉపాధ్యాయులను కోరారు. ప్రసార కార్యక్రమంలో జిల్లా నాయకులు మడ్డు శ్రీనివాస్, గోవింద్ మండల నాయకులు త్రినాద్, శంకరావు, ప్రధాన ఉపాధ్యాయులు కె, రామకృష్ణ రావు పట్నాయక్ పాల్గొన్నారు.

## క్రీడలతో ఉత్సాహం, ఆరోగ్యం

### డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్




**విశాఖపట్నం, అక్టోబర్, 17, ప్రభాతవార్త**

క్రీడల్లో పాల్గొనడంవలన విద్యార్థులకు ఉత్సాహం ఆరోగ్యం కల్గుతుందని ఏయూ డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ పేర్కొన్నారు. గురువారం ఏయూ జిమ్నాజియంలో రెండు రోజులుపాటుజరిగిన పురుషుల కబడ్డీపోటీలు ముగిసాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈపోటీల్లో ప్రతిభ సాదించిన వారు ఏయూ యూనివర్శిటి జట్టులో ఎంపిక అవుతారనన్నారు. ఈసందర్భంగా విజేతలకు అభినందించారు. కబడ్డీ పురుషుల ఫైనల్స్ యలమంచిలి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలకు, సమతా కళాశాలకు జరిగాయి. ఈపోటీలో యలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల 14 పాయింట్లు, సమతా కళాశాల 43 పాయింట్లు సాదించాయి. ఈ పోటీల్లో సమతా కళాశాల విజేతగా నిల్చింది. వివిఎస్ కృష్ణా డిగ్రీ పీజీ కళాశాల కు డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలకు మూడవ స్తానం కోసం పోటీపడగా డాక్టర్ వివిఎస్. కృష్ణాకళాశాల కు21 పాయింట్లు, లంకపల్లి బుల్లయ్యకళాశాలు 19 పాయింటు వచ్చాయి.మూడవ స్థానంలో కృష్ణాకళాశాల రెండు పాయింట్లు అధిక్యంతో మూడవస్థానంలో నిలించి విజేతలకుఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ఎడ్యుకేషన్ ఆచార్య ఎనివిజయమోహన్, విబాగం హెడ్ ఆచార్య ఎ. పల్లవి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సెలక్షన్ కమిటి మెంబర్ డాక్టర్ కృష్ణరెడ్డి, యలమంచిలి డిగ్రీపీజీ కళాశాల లెక్చరర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ వై.పోలిరెడ్డి, డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల విబాగం హెడ్ డాక్టర్ వై. శ్రీనివాసరావు, పిడి డాక్టర్ లక్ష్మణ రెడ్డి, ఇంజనీరింగ్ కళాశాల పిడీ గంగాభవాణి, బి.వి.కె. కళాశాల పిడి శంకర్, విఎంసి కళాశాల పిడీ రాజేష్, సాంకేతిక కళాశాల పిడి సురేష్, తోపాటు ఐఐపిఇ స్పోర్ట్స్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, చోడవరం కళాశాల పిడీ మూర్తి, తదితర కళాశాలల పీడీలుతోపాటు పరిశోధకులు, ఎంపిఇడీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్.ఎల్.కెనాల్ అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయండి

### జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్






**విశాఖపట్నం, అక్టోబర్, 17, ప్రభాతవార్త**

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ జోన్ 4 పరిధిలో గల ఎస్.ఎల్.కెనాల్ అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆదేశించారు. గురువారం ఆయన సీ హార్స్ జంక్షన్ నుండి ఉన్న ఎస్.ఎల్.కెనాల్ ను పరిశీలించారు. ఈ పరిశీలనలో కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీ జోన్-4 పరిధిలో 2.2 కిలోమీటర్ల ఉన్న ఎస్.ఎల్.కెనాల్ ఒక కిలోమీటర్ వరకు కచ్చా రోడ్డు కలిగి ఉన్నదన్నారు. భారీవర్షాలు, తుఫానులు సంభవించేటప్పుడు కెనాల్ లో అడ్డంకులు ఏర్పడుతున్నాయని దాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి పరిచేందుకు విశాఖపట్నం పోర్ట్ అథారిటీస్ యాజమాన్యంతో చర్చలు జరిపి ప్రణాళికలను సిద్ధం చేయాలని ప్రధాన ఇంజనీర్ శివప్రసాద్ రాజును కమిషనర్ ఆదేశించారు. కెనాల్ చివరన ఉన్న రైల్వే బ్రిడ్జి నిర్మాణాన్ని పరిశీలించి అక్కడ కెనాల్ నిర్మాణానికి కలుగబోయే అడ్డంకులను తొలగించేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలని ప్రధాన ఇంజనీర్ ను కమిషనర్ ఆదేశించారు. అనంతరం సీ హార్స్ జంక్షన్ నుండి ఇందిరా ప్రియదర్శిని మునిసిపల్ స్టేడియం ఎదురుగా ఉన్న రోడ్డు పునర్నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్ పి.వి.వి. సత్యనారాయణ రాజు, కార్యనిర్వాహక ఇంజనీరు మురళీకృష్ణ, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### పరిశ్రమల యాజమాన్యాలతో

## జీవీఎంసీ కమిషనర్ సమీక్ష





**విశాఖపట్నం, అక్టోబర్, 17, ప్రభాతవార్త**

మహా విశాఖ నగరంలో వాణిజ్య, పరిశ్రమల అభివృద్ధి కి అనుగుణంగా అదనపు అవసరాలకు సరిపడేలా కొత్తగా మంచినీటి పైప్ లైన్ ను నిర్మించుటకు ప్రతిపాదన సిద్ధం చేయడమైనదని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన కోరమాండల్ గెస్ట్ హౌస్ లో నగరంలో గల పరిశ్రమల యాజమాన్యాల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలో గల పరిశ్రమల అవసరాలకు సరిపడా మంచినీటిని సరఫరా చేయుటకు ప్రత్యేక పైప్ లైన్ ను నరవ నుండి షీలా నగర్ మీదుగా పోర్ట్ రోడ్డు లో 1300 ఎం.ఎం. వ్యాసము గల ఎమ్.ఎస్ పైప్ లైన్ ను అమృత్ 2.0 పథకంలో భాగంగా పి.పి.పి పద్ధతిలో ఏర్పాటు చేయుటకు ప్రతిపాదన సిద్ధం చేయడమైనదని పరిశ్రమల ప్రతినిధులకు తెలిపారు. ప్రస్తుతం మరియు భవిష్యత్తు అవసరాలకు వాణిజ్య, పరిశ్రమల అభివృద్ధి కొరకు అనుగుణంగా అదనపు అవసరాలకు సరిపడా మంచి నీటిని సరఫరా చేయుటకు ఈ పైపులైను ను నిర్మించుటకు ప్రతిపాదించడమైనదని, అందుకు నగరంలో గల పరిశ్రమల భాగస్వామ్యం చాలా అవసరమని కమిషనర్ పేర్కొన్నారు. ఈ పైపులైను నిర్మాణ ప్రతిపాదన విషయమై పరిశ్రమల ప్రతినిధులు సానుకూలంగా స్పందిస్తూ వారి కొరకు అదనపు మంచినీటి అవసరాలను తెలియజేస్తూ భాగస్వామ్య విధివిధానాలు త్వరలో తెలియజేస్తామని కమిషనర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి ప్రధాన ఇంజనీర్ పి.శివ ప్రసాద్ రాజు, పర్యవేక్షక ఇంజనీర్ కె.వి.ఎన్. రవి, కార్యనిర్వాహక ఇంజనీర్లు సిహెచ్. ఏడుకొండలు, శేఖర్ జి.ఇ (ఐ) ఎన్.వై.సి.షిప్ బిల్డింగ్ సెంటర్, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, హిందుస్థాన్ కోల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఎ.ఎం.ఎన్.ఎస్. ఇండియా లిమిటెడ్ తదితర పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రపంచ ట్రామాడేపై అవగాహన : డాక్టర్ సురేష్ బాబు

**మాధవధార, అక్టోబర్, 17, ప్రభాతవార్త**



ప్రపంచవ్యాప్తంగా నిత్యము ప్రమాదాల వలన ఎందరో గాయపడడం, అంగవైకల్యం సంభవించడము ,మరణించడం జరుగుతుంది. సాధారణంగా గాయం అనేది కాలిని గాయాలు, కింద పడిపోవడం, రోడ్డు ప్రమాదాలు భూకంపము లాంటి ప్రకృతి విపత్తులు మొదలైన కారణాలు వలన శరీరానికి జరిగే హానిని శారీరగాయమని అంటారు .ప్రపంచవ్యాప్తంగా గాయాలకి ప్రధాన కారణం రోడ్డు ప్రమాదాలే, ఆకస్మికంగా ఎదురయ్యే ఒక అపాయకర సంఘటనను ట్రామా అంటారు. భారతదేశంలో ఏటా 15 లక్షల మంది మరణిస్తున్నారని ఒక అంచనా, ప్రపంచవ్యాప్తంగా నిత్యము ఈ పరిస్థితిపై పౌరులను అవగాహన పెంచి నివారణకు తీసుకొనవలసిన జాగ్రత్తలు తెలియజేయడానికి ప్రతి సంవత్సరము ఈ ప్రపంచ ట్రామా డే జరుపుతారు కారణాలు ఏమనగా రోడ్డు నియమ నిబంధనలను పాటించకపోవడం రహదారులు బాగా లేక పోవడం, డ్రైవింగ్ హెచ్చరిక సంకేతాలు పాటించకపోవడం, వాహనం నడిపేటప్పుడు మొబైల్ మాట్లాడడం, నిద్రమత్తులో గాని మద్యం మత్తులో గాని వాహనాలను నడపడం ,నిరంతర డ్రైవింగ్ చేయడము అస్సలు విశ్రాంతి తీసుకోకుండా, వాహనాలను సరిగా మైంటెనేన్స్ చేయకపోవడం వలన బ్రేకు వ్యవస్థ పాడవ్వడము లైటింగ్ మరియు టైర్స్ పాడవ్వడము, గతుకుల గొయ్యిల రోడ్ల వలన,నివారణ ఎలా అనగా- రోడ్ల నిర్వహణ , పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి .వాహనదారులకు కఠిన ట్రాఫిక్ నియమ నిబంధనలను అమలు చేయాలి. పాదాచారులకు నడకదారులు ఏర్పాటు చేయాలి. భద్రత దృష్ట్యా రోడ్లు జంక్షన్ ల వద్ద విశాలంగా బాగా వెలుతురుగా ఉండాలి .ఎవరైనా ప్రమాదం జరిగినప్పుడు సత్వర స్పందన అవసరము .వాహనదారులు హెల్మెట్లు ధరించాలి, నీవు సీటు బెల్ట్ లు పెట్టుకోవాలి. ప్రతి వ్యక్తికి ఎంతో కొంత ప్రాథమిక చికిత్స తెలిసి ఉండాలి. వర్షానికి దెబ్బతిన్న రోడ్లు బాగు చేయాలి మరియు రహదారుల వెంట ట్రామా సెంటర్లను ఏర్పాటు చేయడం వలన కనీసం ఎక్కువ మంది ప్రాణాలను కాపాడవచ్చును. 100 కిలోమీటర్లకు ఒక ట్రామా సెంటర్ ఏర్పాటు చేస్తే క్షతగాత్రులను ప్రాణాలను రక్షించవచ్చును ,ఇప్పటికీ ఉన్న ట్రామా సెంటర్ ను అభివృద్ధి చేసి రహదారుల వెంట కొత్త సెంటర్లు ఏర్పాటు చేస్తే ప్రాణనష్టం తగ్గుతుంది , ట్రామా సెంటర్లో ఉండే స్టాప్ విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకున్నప్పుడు మాత్రమే మెరుగైన వైద్య సేవలు అందుతాయి. ప్రతి వాహనంలోనే ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండాలి ,వాహనానికి బ్రేక్స్ లైటింగ్ సిస్టం టైర్స్ కచ్చితంగా పనిచేసేటట్టు చూసుకోవాలి. అయితే ఇందులో ప్రభుత్వము ప్రజలు స్వచ్ఛంద సంస్థల సంయుక్త కృషి ఫలితంగా ఈ రోడ్డు ప్రమాదాలను నివారించడానికి కృషి చేయవచ్చును. పై విధంగా వరల్డ్ ట్రామా డే పై ది పి ఎం పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం జిల్లా కన్వీనర్ - సామాజిక ప్రజా వైద్యులు - డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు అవగాహనను ఏర్పరిచినారు

## రవాణాశాఖ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు



**మధురవాడ, అక్టోబర్, 17, ప్రభాతవార్త**

రవాణా శాఖ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకను గురువారం ఉప రవాణా కమీషనర్ ఆదినారాయణ రవాణా శాఖ జీవీఎంసీ అధికారులు ఉద్యోగులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో ఆర్ సి హెచ్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏకలవ్య ఆదర్శ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఐటిడిఏపివో



మక్కువ, అక్టోబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని ఆనసభద్రలోని ఏకలవ్య ఆదర్శ వసతి పాఠశాలను పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆశుతోష్ శ్రీవాస్తవ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. వంట గదిని తనిఖీ చేసి, ఆహార నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యా ప్రమాణాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్న ఆయన విద్యార్థులకు అందించే భోజన సదుపాయాలు, నాణ్యత ప్రమాణాలు మెనూ ప్రకారం అందిస్తున్న ఆహారంపై ఆరా తీశారు. మంచి విద్య, ఆహారం,అందిస్తున్నట్లు విద్యార్థులు తెలియజేయడంతో పివో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అదే గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలు, ఆహార నాణ్యత ప్రమాణాలను స్వయంగా పరిశీలించి సంతృప్తి చెందారు. ఈ పర్యటనలో గిరిజన సంక్షేమ అధికారులు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బైకు అదుపు తప్పి ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి



కురుపాం, అక్టోబర్ 17 ప్రభాతవార్త

మండలంలో జరడ నీలకంఠపురం ఘాట్ రోడ్డులో ప్రమాదం జరిగిన ఎ.ఆర్.కానిస్టేబుల్ మృతి చెందిన సంఘట జరిగింది. వివరాల్లోకి వెళితే... గురువారం హిరమండలం నుంచి ఎల్విన్‌పేట పోలీస్టేషన్‌కు విధులు నిర్వహించడానికి ఎ.ఆర్.కానిస్టేబుల్ కె.బుల్లిబాబు వెళుతుండా బైకు అదుపుతప్పి పడిపోయారు. వెంటనే మృతి చెందారు. పడిపోయిన ఘటనలో ఎ.ఆర్.కానిస్టేబుల్ కె.బుల్లిబాబు మృతి చెందారు.

## పల్లె పండుగకు ఖరారు కాని ముహూర్తం

గరివిడి, అక్టోబర్ 17 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిర్దేశించిన పల్లె పండుగ కార్యక్రమం గరివిడి మండలంలో ప్రారంభానికి ఇంకా ముహూర్తం ఖరారు కాలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ నెల 14 నుంచి ఈ కార్యక్రమం ప్రారంభించినా గరివిడి మండలంలో ఎమ్మెల్యే ఆగమనం కోసం నిరీక్షిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నెల ఇరవైవ తేదీన ఎమ్మెల్యే ద్వారా కార్యక్రమం ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అధికారులు గ్రామాల్లో పల్లె పండుగను నిర్వహించాల్సి న ఉన్నప్పటికీ అందుకు భిన్నంగా ఎమ్మెల్యేతోనే ప్రారంభింపజేయాలని అధికారులు నిరీక్షిస్తుండటంపై పలువురు పెదవి విరుస్తున్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం



శృంగవరపుకోట, అక్టోబర్ 17 ప్రభాతవార్త :

రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి తెలిపారు. గురువారం మండలంలోని అలుగుబిల్లి, వినాయకపల్లి, తలారి గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ళ ముఖ్య అతిధిగా పాల్గొని ఆలుగుబిల్లి గ్రామంలో 60 లక్షలతో నిర్మాణం జరగనున్న సిసి రోడ్డు డ్రైనేజి పనులు అలాగే వినాయకపల్లి గ్రామంలో 25 లక్షలు, తలారి గ్రామంలో 15 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. అనంతరం సమావేశంలో ఎమ్మెల్యే కోళ్ళ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కేవలం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. గత అయిదేళ్ళ పాలనలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదని మండి పడ్డారు. త్వరలోనే సూపర్‌సిక్స్ పథకాలు అమలు జరగనున్నాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఆర్.చంరదశేఖర్, మాజీ ఎంపిపి రెడ్డి వెంకన్న, మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు, తహశీల్దార్ అరుణకుమారి, ఎంపిడివో సతీష్, సచివాలయ సిబ్బంది, సర్పంచ్‌లు, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 41 మద్యం బాటిళ్లు సీజ్



చీపురుపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త

చీపురుపల్లి పట్టణ పరిధిలోని జి.అగ్రహారానికి చెందిన గేదెల హరిబాబు అనే వ్యక్తి నుంచి చీపురుపల్లి ఎస్.ఐ ఎల .దామోదరరావు సిబ్బంది గురువారం నాడు 41 మద్యం సీసాలను స్వాదీనం చేసుకున్నారు. ఎస్.ఐ ఎల్.దామోదరం సమాచారం మేరకు అక్రమ మద్యం షాపులకు సంబందించి తనిఖీలు నిర్వహిస్తుండగా 41 మద్యం బాటిళ్లు దొరికినట్లు ఎస్.ఐ వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునామన్నారు.


## గ్రామాల అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం కృషి



రామభద్రపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త :

గత ప్రభుత్వం పంచాయతీలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టం చేయడానికి కృషి చేస్తుందని, దానిలో భాగంగా ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు సిమెంటు రహదారులు నిర్మాణం, కాలువలు నిర్మాణం చేపట్టినట్లు బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. గురువారం తారాపురం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం గాంధీజీ కన్న కలలని కానీ గ్రామాల అభివృద్ధికి గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించదని ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా, పంచాయతీలకు నిధులు కేటాయించి గ్రామాలను అభివృద్ధి చేసుకోవడానికి శ్రీకారం చుట్టిందన్నారు. బొబ్బిలి నియోజకవర్గంలో 26 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు నిర్మాణం చేపడుతున్నామని, అలాగే రామభద్రపురం మండలంలో ఐదు కోట్ల 11 లక్షల రూపాయల ఉపాధి నిధులతో శంకుస్థాపనలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ నిధులు జనవరి, ఫిబ్రవరి కల్లా ఖర్చు పెట్టాలని ఎనిమిది కోట్ల రూపాయలు డ్రైన్స్‌కు ప్రతిపాదనలు పంపించామని త్వరలో ఆ నిధులు కూడా మంజూరవుతాయన్నారు. పెద్ద గెడ్డ చానల్ నిర్మాణానికి జేకే నిధులు మంజూరుకు మంరతి గుమ్మిడి సంధ్యారాణి ద్వారా కలవడం జరిగిందని పూర్తిగా ఏడొంపులగెడ్డ శివారు గ్రామాలకు సాగునీరు అందించి బాడంగి మండలం దొంకినవలస శివారు చెరువులకు నీరు అందించుటకు చర్యలు తీసుకుంటామన్నారు. మండలం సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఈ ఐదు సంవత్సరాలలో అభివృద్ధి పనులు చేపట్టాలన్నది ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి ఎం.రత్నం, స్థానిక ఎంపిటిసి సభ్యురాలు బెవర సునీత, సర్పంచ్ ప్రతినిధి బెవర సీతారాం, రాష్ట్ర తెలుగుదేశంప ఆరీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, మండల తెలుగుదేశంపార్టీ అద్యఓఉడు కరణం విజయబాస్కరరావు, టీడీపీ పార్టీ ఉపాధ్యక్షుడు మడక తిరుపతినాయుడు, పాల్గొన్నారు.

## రూ.40 కోట్లతో గ్రామీణ రహదారుల అభివృద్ధి : మంత్రి



గజపతినగరం, అక్టోబర్ 17 ప్రభాతవార్త :

నియోజకవర్గంలో 40 కోట్ల ఎన్‌ఆర్జిఎస్ నిధులతో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణ రహదారి నిర్మాణ పనులు చేపడుతున్నట్లు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం సాయంత్రం మండలలోని పురిటిపెంట, మల్లునాయుడుపేట, మరుపల్లి గ్రామాల్లో చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో తలపెట్టిన రహదారి పనులకు, ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తలపెట్టిన పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామీణ రహదారులకు మహర్దశ కలిగిందన్నారు. గత ప్రభుత్వ ఐదేళ్ళ పాలనలో గ్రామాల్లో రహదారి నిర్మాణాలకు నోచుకోని, రహదారులన్నీ నిర్మిస్తున్నామన్నారు. పుటిరిపెంట గ్రామానికి ఇంకా అవసరమైన అదనపు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గజపతినగరం నుంచి గడసాం మధ్య నిర్మిస్తున్న రహదారి పనులకు ఎనిమిది కోట్ల ప్రత్యేక నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ పనులు మరో వారం రోజుల్లో ప్రారంభ కానున్నట్లు చెప్పారు. జగనన్న కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదని విమర్శించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అదోగతి పాలు చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి, ఎంపిడివో బి.కల్యాణి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పి.వి.వి.గోపాలరాజు, టిడిపి నాయకులు వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

## వందమంది విశ్రాంతి ఉపాధ్యాయులకు కోటలో సన్మానం



బొబ్బిలి, అక్టోబర్ 17 ప్రభాతవార్త

విశ్రాంతి ఉపాధ్యాయులు సేవలు మరువలేనివి అని ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు అన్నారు. వందమంది విశ్రాంతి ఉద్యోగులు ను సన్మానించడం నాకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు సీనియర్ నాయకులు అల్లాడ బాస్కరరావు, రౌతురామమూర్తినాయుడు, సుంకరి సాయి రమేష్ తదిరులు పాల్గొన్నారు.

## శివరాంపురంలో అభివృద్ధి పనులతో పల్లె పండుగ



సాలూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త

టీడీపీ కూటమి ప్రభుత్వం గ్రామాభివృద్ధి లక్ష్యంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా పల్లెపండుగ వారోత్సవాలు నిర్వహిస్తుంది. అందులో భాగంగా గురువారం ఉదయం సాలూరు మండలం శివరాంపురం అలాగే సారనవలస గ్రామాలలో టీడీపీ మండల అద్యక్షుడు ఆముదాల పరమేష్, నాయకులు కరిబుగత బాస్కరరావు, వైసిపి సర్పంచ్ జరజాపు మోహన్ ఆధ్వర్యంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే ఎంఆర్‌జెసి ఉపాధి హామీ పథకం నిధులు సుమారు 11 లక్షలతో డ్రైనేజి ఇంకా కల్వర్ట్ నాలుగు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార క్రమంలో పంచాయతీ సెక్రటరీ పి.రోహిణి, జయప్రకాష్, సుధాకర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కె.కృష్ణాపురం గ్రామంలో గ్రామసందర్శన

దత్తిరాజేరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త :



జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండలంలోని కె.కృష్ణాపురం గ్రామంలో సర్పంచ్ కర్రి దుర్గమ్మ ఆధ్వర్యంలో ఎంపిడిఒ, వివిధశాఖాధికారులతో గ్రామ సందర్శన కార యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముఖ్యంగా గ్రామంలో ఉన్న సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కారం చేయడమే గ్రామ సందర్శన ముఖ్య ఉద్దేశ్యమని ఎంపిడివో వై.వి రాజేంద్రప్రసాద్ అన్నారు. ముందుగా అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి పిల్లలు హాజరు రికార్డు పిల్లల గ్రోత్ స్టాక్ రికార్డులు పరిశీలించారు. పిల్లలకు బాగా చదువు నేర్పిస్తున్నారని అంగన్వాడీ సూపర్‌వైజర్‌ని, కార్యకర్తని అభినందించారు. యు.పి స్కూల్‌కి వెళ్ళి విద్యార్థులు చదువుల కోసం ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని చెప్పిన పాఠాలు అర్థమయ్యే వరకు ఉపాధ్యాయులు నేర్పించాలన్నారు. పిల్లలను కుటుంబానికి సమాజానిఇక ఉపయోగపడేలా తయారు చేయాలన్నారు. విద్యార్థులకు వండి పెట్టే భోజనం ఆకుకూరలను రుచి చూశారు. రేషన్ డిపో కేంద్రాన్ని పరిశీలించగా రేషన్ డీలర్ అందుబాటులో లేరని కనీసం ఫోన్ చేసిన అవ్వటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా గ్రామానికి కరెంటు స్తంభం పడిపోయి నాలుగు రోజులు కావస్తున్న విద్యుత్ సిబ్బంది ఎవరు పట్టించుకోలేదని కొంతమంది రైతులు చెరువులను సాగుభూమిలో కలుపుకుని ఆక్రమించుకుంటున్నారని తెలిపారు. మా భూములు పట్టాదారు పాసుపుస్తకం ఎక్కడం లేదని అధికారులకు తెలిపారు. రెవెన్యూ అధికారులు మా సమస్యలకు పరిష్కారం చూపాలని గ్రామ రైతులు అధికారులను కోరారు.

## ఓటర్ల జాబితా సిద్దం చేయండి



గరుగుబిల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త

మండలంలో నిర్వహించనునన నీటి సంఘాల ఎన్నికలపై దృష్టి సారించాలని ఉప తహశీల్దార్ పి.సత్యలక్ష్మికుమార్ సూచించారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో విఆర్‌ఒలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగావళి కుడి ఎడమ కాలువల నీటి వినియోగదారుల సంఘ పరిధిలో ఉన్న కొత్తూరు, రావివలస, రావుపల్లి సంఘాలు నీటితో పాటు 13 మైనర్ ఇరిగేషన్ సంఘాల ఎన్నికల ఓటరు జాబితాలను రావుపల్లి సంఘాలు నీటితో పాటు 13 మైనర్ ఇరిగేషన్ సంఘాల ఎన్నికల ఓటరు జాబితాలను సిద్ధం చేయాలని ఆయన కోరారు. వీరితో పాటు ఆర్.ఐ శ్రీనివాసరావు, రమేష్‌కుమార్ ఉన్నారు.

## డయేరియా నిర్మూలనకు అవసరమైన చర్యలు తీసుకోవాలి : మంత్రి



గుర్ల, అక్టోబర్ 17 ప్రభాతవార్త

డయేరియా నిర్మూలనకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గుర్లలో గత వారం రోజులుగా డయేరియాతో అట్టడుగుపోతున్న నేపథ్యంలో ఆరుగురు మృతి చెందిన సంగతి తెలుసుకున్న ఆయన గురువారం గ్రామాన్ని సందర్శించి డయేరియా బారిన పడి చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి వైద్య రెవెన్యూ పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి డయేరియా వ్యాప్తికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. నిర్మూలించడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వ్యాధి వ్యాప్తినకు కారణాల అన్వేషించి వెంటనే నిర్మూలన చేయడానికి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆయనతో పాటు తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి రామ్‌మల్లిక్‌నాయుడు, వెన్నె సన్యాసినాయుడు, కిరణ్‌కుమార్‌రాజు, చనమల్ల మహేశ్వరరావు, మండల అప్పలనాయుడు, కిలారి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



పార్వతీపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త :

మహర్షి వాల్మీక జయంతి వేడుకలు గురువారం ఉదయం కలెక్టర్ కార్యాలయం సమావేశ మంఇరంలో ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర ఎ.శ్యామ్‌ప్రసా్ వాల్మీకి చిత్ర పటానికి పూలమాలను వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆద్వర యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, జిల్లా రెవెన్యూ అధికారి కె.కేశవనాయుడు, సహాయ బి.సి సంక్షేమ అధికారి ఇ.అప్పన్న, ఇతర అధికారులు బాగస్వాములై వాల్మీకి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

## కిత్తన్నపేటలో పల్లె పండుగ పారిశుద్ద్యంపై అసంతృప్తి వ్యక్తం చేసిన అధికారులు

లక్కవరపుకోట, అక్టోబర్ 17 ప్రభాతవార్త :



మండలంలోని కిత్తన్నపేట గ్రామంలో గురువారం పంచాయతీ విస్తరణ అధికారి కుమార్ ఆధ్వర్యంలో సర్పంచ్ ఇతర గ్రామ పెద్దలు సమక్షంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభ నిర్వహించి గ్రామస్తులను అవసరమైన మౌలిక వసతుల అవసరాలపై చర్చించి వారి నుంచి సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సర్పంచ్ దుక్క వెంకటరావు ఆధ్వర్యంలో పర్యటించారు. పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించక పోవడాన్ని అధికారులు గమనించారు. ఎక్కడ చూసిన కాలువల్లో చెత్త, మురుగునీరు నిల్వలు దర్శనమిచ్చాయి. దీనిపై సర్పంచ్‌ని విలేకర్లు వివరణ అడుగుగా పారిశుద్ధ్య బిల్లులు సక్రమంగా అందక కొంత అందాయని పొంతనలేని సమాధానాలు చెప్పడం గమనార్హం. పంచాయతీ కార్యదర్శి సుజాత వివరణ అడుగుగా తాను వచ్చి రెండు రోజులు అవుతుందని పారిశుద్ధ్యంపై దృష్టి పెడతామన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖాధికారులు పాల్గొన్నారు.

## గుర్లలో అదుపులోకి రాని అతిసార వ్యాధి ఒకరు మృతి

గుర్ల, అక్టోబర్ 17 ప్రభాతవార్త



మండల కేంద్రమైన గుర్లలో అతిసారవ్యాధి అదుపులోకి రాకపోవడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. వైద్య అధికారులు నిరంతరం సేవలు అందిస్తున్నప్పటికీ వ్యాధి అదుపులోకి రాకపోవడంతో ఇటు ప్రజలు, అటు అధికారులు ఏమిచేయాలో అర్థంకాని పరిస్థితి నెలకొంది. గురువారం ఎస్.ఎస్ఎం.ఈ, సెర్ప్ మంత్రి కొండపలి శ్రీనివాస్ డయేరియా రోగులకు వైద్యం అందిస్తున్న తీరును పరిశీలించారు. వ్యాధి గ్రాస్తులు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్య సంచాలకులు డాక్టర పద్మావతి గ్రామంలో ఎన్టీఆర్ కాలనీలో పర్యటించి డేయోరియా ప్రబలడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. డయేరియా అదుపులోకి రాకపోవడంతో ప్రజలు మరింత భయాందోళన చెందుతున్నారు. గురువారం బోడసింగి రాములమ్మ డయేరియాతో మృతి చెందడంతో ప్రజల్లో మరింత ఆందోళన మొదలైంది. మృతురాలు బుధవారం డయేరియా వ్యాధికి చికిత్స పొందుతూ సాయంత్రం ఇంటికి వెళ్ళి పోవడంతో ఈ ప్రమాదం సంభవించిందని అధికారులు చెబుతున్నారు. గురువారం డయేరియాకు గురైన ఎం.ప్రదీప్ గుర్ల జడ్పీ హైస్కూల్‌లో చికిత్స పొందుతున్నప్పటికీ డయేరియా అదుపులోకి రాకపోవడంతో అతనని విజయనగరం ప్రైవేటు ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. ఇప్పటికి కొంతమంది రోగులను చీపురుపల్లి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించగా మరి కొంతమంది జిల్లా కేంద్రాసుపత్రికి తరలిస్తున్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## పల్లెపండుగ



మెరకముడిదాం, అక్టోబర్ 17 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమాన్ని మండలంలో మెరకముడిదాంలో ముందుగా ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావు ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళావెంకట్రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల ద్వారా ముఖ్యమైన సమస్యలను అర్జీల రూపంలో తెలుసుకోవడం జరిగింది. వాటి పరిష్కారం కోసం పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెరకముడిదాం ఎంపిడిఒ కార్యాలయంకు రూ.80 లక్షలతో కమిటీ హాలు నిర్మాణం, శివాలయం దగ్గర ఉన్న చెరువు చుట్టూ 400 మీటర్ల సిసిరోడ్లు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. మండలంలో మొత్తం రెండు విడతల్లో పది కోట్ల యాభై లక్షల రూపాయలు మంజూరైందని మొదటి విడతలో మండలం మొత్తం ఐదు కోట్ల 30 లక్షలు రూపాయలు మంజూరైందని తెలిపారు. 71 పనులు చేసుకోవడానికి అవకాశం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జి.బాస్కరరావు, మండల రెవెన్యూ తహశీల్దార్ ఆజురఫీజాన్, మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు తాడ్డి సన్యాసినాయుడు, సీనియర్ నాయకులు కోట్ల మోతీలాల్‌నాయుడు, యువ నాయకుడు తాడ్డి చంద్రశేఖర్, శిరివూరి నాని, మండల రమణ మోహనరావు, చల్ల శ్రీరాములు, పిన్నింటి సన్యాసినాయుడు, మండల తెలుగుదేశంపార్టీ కార్యదర్శి కెంగువ ధనంజయ, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడుగా బిషప్ వెంకటరమణ



విజయనగరం, అక్టోబరు 17 ప్రభాతవార్త :

జాతీయ మానవ హక్కులు, యాంటీ కరెప్షన్, యాంటీ క్రైమ్ బ్యూరో ఆఫ్ ఇండియా సంస్థ కు విజయనగరం జిల్లా అధ్యక్షుడుగా నగరానికి చెందిన క్రైస్తవ గురువు డాక్టర్ బిషప్ పిరిడి వెంకటరమణ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.ఎస్.జ్యోతీశ్వర్‌రెడ్డి నియామక ఉత్తర్వులు విడుదల చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా బిషప్ వెంకటరమణ చేస్తున్న సామాజిక సేవను పరిగణలోనికి తీసుకుని ఈ నియామకం చేపట్టినట్లు జాతీయ అధ్యక్షుడు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మానవ హక్కుల పరిరక్షణకు కృషిచేయాలని, అవినీత వ్యతిరేక, నేర వ్యతిరేక సమాజ నిర్మాణం కోసం అంకిత కావాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ తన బాధ్యతలను శత శాతం విజయవంతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

## వెయిట్‌లిఫ్టింగ్ జాతీయ పోటీల విజేతలకు



### టిడిపి నేత రవిశేఖర్ అభినందనలు

నెల్లిమర్ల, అక్టోబరు 17 ప్రభాతవార్త :

హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రంలోని నగ్రోటా భగవాన్ పట్టణంలో ఇటీవల పది రోజుల పాటు జరిగిన జాతీయ స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో పతకాలు సాధించిన కొండవెలగాడ క్రీడాకారులను టిడిపి సీనియర్ నాయకుడు, పార్టీ విశాఖ ఉత్తర నియోజక వర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ అభినందించారు. పతకాలు సాధించి తిరిగి స్వస్థలానికి చేరుకున్న ఆ క్రీడాకారులు గురువారం రవిశేఖర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన క్రీడాకారులు ఎస్.పల్లవి, సిహెచ్.శ్రీలక్ష్మి, వై.చైత్నకుమారి, కె.దినేష్‌లను, వారి కోచ్ చల్లా రామును రవిశేఖర్ అభినందించారు. ఈ సందర్భంగా రవిశేఖర్ మాట్లాడుతూ వెయిట్‌లిఫ్టింగ్ క్రీడలో కొండవెలగాడ గడ్డకు ప్రత్యేకత ఉందని, క్రీడాకారులు మరింత నైపుణ్యాన్ని సంపాదించి అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడి పతకాలు సాధించి ఈ ప్రాంతానికి, జిల్లాకు, రాష్ట్రానికి దేశానికి కీర్తిప్రతిష్టలు పెంచాలని అన్నారు. క్రీడాకారులకు తన సహకారం, భరోసా ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. తమ ప్రభుత్వం క్రీడలకు, క్రీడాకారులకు భరోసాగా నిలుస్తుందని అన్నారు. 2016 జనవరి 2వ తేదీన అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొండవెలగాడలో లక్షలాది రూపాయిల నిధులతో వ్యాయామ శాలను నిర్మించి, జిమ్ పరికరాలను కూడా ఏర్పాటు చేశారన్న విషయాన్ని రవిశేఖర్ గుర్తు చేశారు.

## సిబిఎం స్థలంపై ధర్యాప్తు జరపాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

బొబ్బిలి, అక్టోబర్ 17 ప్రభాతవార్త :



బొబ్బిలి నడిబొడ్డున ఉన్న వందేళ్ళ చరిత్రకలిగిన సిబిఎంపాఠశాల భూబదలాయింపు పేరుతో సిబి సిబిసిఎన్ సంస్థ తరుపున కరస్పాండెంట్ ప్రవేటు వ్యక్తులు తో చేసుకొన్న ఒప్పందం పలు అనుమానాలకు తావిస్తుందని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన)తీవ్రస్థాయిలో ధ్యజమెత్తారు. బుదవారం తన కార్యాలయంలో విలేకర్లసమావేశం లో సిఎపి పాటశాల వందేళ్ళ చరిత్రకలది, పేదబడుగు, బలహీనవర్గాలకు చెందిన పేద విద్యార్దులు (ఆడపిల్లల) పాఠశాలకు ప్రభుత్వం లీజుకు సిబిసిఎన్ సంస్థకు అప్పచెప్పింది. ప్రస్తుతం ఆసంస్థ ప్రతినిధులు అడ్డగోలుగా కోమటపల్లిలో ఉన్న భూమికి బొబ్బిలిలో ఉన్నభూమి బదలాయించడంపై పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు. సుమార్ 50కోట్లు విలువ చేసే బొబ్బిలి సిబిఎం భూమి 4కోట్లు చేయని భూమికి బదాలాయింసీకటి రిజిస్ట్రేషన్ చేయడంతో పలు స్వచ్ఛంద సంఘాలు గతనెలరోజుల నుంచి ఆనేక ఉద్యమాలు చేస్తున్న సదరు వ్యక్తులు వారిని బయాందోళనకు గురిచేయడం చూస్తూంటేవారు చేస్తున్న అక్రమ రిజిస్ట్రే షనా సక్రమ రిజిస్ట్రేషనా అన్నది జిల్లా ఉన్నతాదికార్లు తేల్చవలసిఉందని అన్నారు. దీనివిషయం ఉన్నతాదికార్లుకు తక్షణ చర్యలుతీసుకొని ప్రజల యొక్కఅనుమానంకు నిర్వృత్తిచేయాలని డిమాండ్‌చేసారు. దీనివెనుక ఎవరిఎవరి హస్తం ఉన్నదో సమగ్రదర్యాప్తుచేయాలని లిఖిత పూర్వక ఫిర్యాధు చేస్తామని అన్నారు.

## రక్తహీనత నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి



పార్వతీపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త :

గర్భిణీలు, ఐదేళ్ళలోపు పిల్లలు, కిశోరబాలికల్లో రక్తహీనత లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసా్ సిడిపిఓలను ఆదేశించారు. రక్తహీనత నివారణ పట్ల ప్రత్యేక దృష్టి సారించి, అవసరమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. అవసరమైతే ప్రభుత్వం అనుమతి పొందిన ఇంజక్షన్లు కూడా ఇప్పిస్తామని కలెక్టర్ చెప్పారు. ప్రతి గర్భిణీకి ఒక కార్డు ఇవ్వాలని, ఆమె క్రమం తప్పకుండా తీసుకుంటున్న వాటిని ఆ కార్డు నందు నమోఉ చేయాలన్నారు. గర్భినీలు రక్తహీనతతో ప్రాణాపాయ పరిస్థితి రాకుండా చూడాల్సి న బాధ్యత సిడిపిఒలదేనని కలెక్టర్ చెప్పారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలకు సరైన పౌష్టికాహారం అందించడంతో పాటు, వయసుకు తగిన బరువు, ఎత్తు, పెరిగేలా చూడాల్సి న బాధ్యత కూడా సంబందిత సిడిపిఒలదేనని కలెక్టర్ వివరించారు.

## అభివృద్ధి పనులను సకాలంలో చేపట్టాలి

### మండల ప్రత్యేక అధికారి కూర్మినాయుడు



నెల్లిమర్ల, అక్టోబరు 17 ప్రభాతవార్త :

గ్రామాల్లో చేపడుతున్న అబివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా గృహ నిర్మాణ శాఖ పి.డి కూర్మినాయుడు అన్నారు. మండలంలోని కొత్తపేటలో గురువారం జరిగిన గ్రామ సందర్శన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. తాగునీరు, వైద్యం, మురుగు కాల్వల వ్యవస్థను మెరుగు పరచాలని ఆయన సూచించారు. గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలను, పాఠశాలను సందర్శించారు. గ్రామంలో పర్యటించి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు చిత్త శుద్దితో పనిచేయాలని అన్నారు. అనంతరం కొత్తపేటతో పాటు సారిపల్లి, గొర్లెపేట, దన్నానపేట, ఎటి అగ్రహారం గ్రామాల్లో జరిగిన పల్లె పండుగ కార్యక్రమాల్లో అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ రామకృష్ణరాజు, తహసీల్దార్ బి.సుదర్శనరావు, వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు అట్టాడ శ్రీనివాసరావు, రాయి విభీషణరావు, నడుపూరు గౌరి, గేదెల రామచిరంజీవి, మీసాల తాతినాయుడు, టిడిపి నాయకులు గురాన అసిరినాయుడు, గురాన చక్రధర్, ఎంపీటీసీ మిరప శాంత కుమారి, తర్లాడ జయమ్మ తదితరులు పాల్గొన్నారు


## గ్రామాల అభివృద్దే పల్లెంపడుగ ఎమ్మెల్యే

బొబ్బిలి, అక్టోబర్ 17 ప్రభాతవార్త :




గ్రామాల అబివృద్దే పల్లిపండుగ ముఖ్యఉద్దేశం అని ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు అన్నారు. మెట్టవలస గ్రామంలో ఇయన పల్లెపండుగ అన్నారు. గ్రామాల అభివృద్ధి జరగాలంటే ఉపాధి హామీపనిద్వారా ఎక్కవ బాగం పూర్తిచేయాలని అన్నారు. హజరయ్యారు. ఈకార్యక్రమంలో చేపట్టవలసిన అభివృద్ధిపనులు అధికార్లు వివరించారు. ఎంపిడిఓ రవికుమార్, గ్రామ సర్పంచ్ పువ్వలమాధవరావు అద్యక్షణ జరిగిన ఈకార్యక్రమంకు అధికార్లు, గ్రామ పెద్దలు హజరయ్యారు.

## పిడుగు పడి విద్యుత్ పరికరాలు ధ్వంసం

సంతబొమ్మాళి, అక్టోబర్ 17 ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళిలో గురువారం కొబ్బరి చెట్టుపై పిడుగు పడడంతో చుట్టుప్రక్కల ఉన్న ఇళ్లలో విద్యుత్ పరికరాలు ధ్వంసమ య్యాయి. దమ్మలవీధిలో వాదాల శ్రీరాములు ఇంటి పెరడులో ఉన్న కొబ్బరి చెట్టుపైన ఉదయం 9 గంటల సమయంలో పెద్ద శబ్దంతో పిడుగు పడింది. దీంతో శ్రీరాములు ఇంటిలో విద్యుత్ మీటర్, టి.వి, బోర్డులు ఎగిరి పడిపోయి ధ్వంసమయ్యాయి. అలాగే అదే వీధిలో సుమారు లక్ష రూపాయలు విలువైన టివిలు, ఇన్వెట్టర్లు, రిఫ్రిజేటర్లు పిడుగుపాటుకు పాడయ్యాయి. దీనితో పలువురు వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా ఈ పిడుగుపాటుకు గ్రామంలో ఉన్న ఎల్1, ఎల్2 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు పొగలు చిమ్ముతూ కాలిపోయాయి. ఈ సంఘటన తెలుసుకున్న విద్యుత్ సిబ్బంది వెంటనే స్పందించి మరో ట్రాన్స్‌ఫార్మర్ నుంచి విద్యుత్ సరఫరాను పునరుద్ధరణ చేశారు. అలాగే బాధితుడు శ్రీరాములు ఇంటిని లైన్ ఇన్‌స్పెక్టర్ తులసీ, లైన్‌మేన్ రమణ, సిబ్బంది పరిశీలించి కాలిపోయిన మీటర్‌ను మార్చేందుకు చర్యలు చేపట్టారు.

## అర్బన్ క్రూయిజర్ టైజర్ లిమిటెడ్ ఎడిషన్ విడుదల చేసిన టొయోటా కిర్లోస్కర్ మోటార్

అరసవిల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త

టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) తమ అత్యంత ప్రజాధరణ పొందిన మోడల్ అర్బన్ క్రూయిజర్ టైజర్ యొక్క లిమిటెడ్ ఎడిషన్‌ను విడుదల చేసినట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక ఎడిషన్, స్టైల్ ప్రీమియం నెస్‌ని మెరుగుపర్చడంపై దృష్టి సారించి రూపొందించబడిందని టొయోటా కిర్లోస్కర్ మోటార్, సేల్స్ సర్వీస్ యాజ్డ్ కార్ విభాగ ప్రతినిధి శబరి మనోహర్ తెలిపారు. కస్టమర్‌లకు మరింత ఆనందం ఇస్తూ ఈ పరిమిత ఎడిషన్ రూ.20,160 విలువ కలిగి టొయోటా జెన్యూన్ యాక్సెసరీస్ (టిజిఎ) ప్యాకేజీతో వస్తుందన్నారు.

## జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్ 2 ప్రారంభం

గార, అక్టోబర్ 17 ప్రభాతవార్త

జీ తెలుగు ఛానల్ నటీనటులను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం మాదిరిగానే 2024 సంవత్సరానికిగానూ ప్రతిష్టాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డ్స్‌ను ఘనంగా నిర్వహించిందని, టాలీవుడ్ ప్రముఖులు, జీ తెలుగు తారల సందడితో కోలాహలంగా జరిగిన ఈ కార్యక్రమం మొదటి భాగం ఇప్పటికే ప్రసారం కాగా, రెండో భాగాన్ని ప్రసారం చేసేందుకు సిద్ధమైందని మీడియా ప్రతినిధి తెలిపారు. ఈ మెగా ఈవెంట్ పార్ట్ 2ను ఈ ఆదివారం మీ ముందుకు తెచ్చేందుకు సిద్ధమైందని అలరించే ప్రదర్శనలు, హృదయాన్ని హత్తుకునే క్షణాలు, మరుపురాని అనుభవాలతో తెలుగు టెలివిజన్ స్ఫూర్తిని ప్రతిబింబించే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్ 2 అక్టోబర్ 19 సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానుందన్నారు.

## ఆధ్యాత్మిక జ్ఞానం ప్రధాత వాల్మీకి మహర్షి

### జిల్లా ఎస్పీ కెవి మహేశ్వరరెడ్డి



శ్రీకాకుళం, అక్టోబర్ 17 ప్రభాతవార్త

భారతదేశానికి ఆధ్మాత్మిక జ్ఞానాన్ని ప్రసాదించిన గొప్ప వ్యక్తి వాల్మీకి మహర్షి అని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వరరెడ్డి కొనియాడారు. అలాంటి మహోన్నత వ్యక్తి యొక్క జీవితం, రచనలు,కావ్యాలు ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని సన్మార్గంలో నడవాలని జిల్లా ఎస్పీ కోరారు. గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ కెవి.మహేశ్వరరెడ్డి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రామాయణం లాంటి మహాకావ్యాన్ని రచించి సమాజానికి అందించిన వాల్మీకి మహర్షి చూపిన దారి మనందరికీ అనుసరణీయమని, ఆయన జయంతి సందర్భంగా వాటిని మనందరం స్ఫూరించుకుని అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. మానవునిగా జన్మించిన ప్రతి ఒక్కరూ అనుసరించవల్సిన ఆదర్శ కావ్యం రామాయణం అని, అలాంటి మహాకావ్యం విశిష్టతను జిల్లా ఎస్పీ మరొకసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఎల్.శేషాద్రి, కార్యాలయ పరిపాలన అధికారి సిహెచ్.గోపీనాథ్, ఇతర పోలీసులు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన పలువురు పోలీసు అధికారులు



శ్రీకాకుళం, అక్టోబర్ 17 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ కెవి మహేశ్వరరెడ్డిని గురువారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయం ఏపీఎస్పీ మొదటి బెటాలియన్ అదనపు కమాండెంట్ పి.సత్తిబాబు, కాశీబుగ్గ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.తిరుపతిరావు, డిసిఆర్‌బి ఎస్సై ఎం.డి.అమీర్ అలీ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేశారు. జిల్లా ఎస్పీని కలిసిన వారిలో శ్రీకాకుళం జిల్లాలో నూతనంగా ఏర్పడిన ఏపీఎస్పీ (ఎచ్చెర్ల) మొదటి బెటాలియన్ అదనపు కమాండెంట్‌గా పి.సత్తిబాబు గురువారం ఎచ్చెర్ల నందు బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన జిల్లా పోలీసు కార్యాలయం జిల్లా ఎస్పీ కెవి.మహేశ్వరరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. సాధారణ బదిలీల్లో భాగంగా కాశీబుగ్గ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాధ్యతలు చేపట్టిన ఎం.తిరుపతిరావు, డిసిఆర్‌బి ఎస్సై ఎం.డి.అమీర్ అలీ జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

## నట్టల నివారణ మందులను కాపరులు వినియోగించుకోవాలి

కోటబొమ్మాళి, అక్టోబర్ 17 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా వేయిస్తున్న నట్టల నివారణ మందులను జీవాల కాపరులు వినియోగించుకోవాలని ఎంపీడీఓ కుప్పిలి ఫణీంద్రకుమార్ అన్నారు. గురువారం మండలం చీపుర్లపాడు, కన్నేవలస పంచాయతీల్లో ఉచిత సామూహిక నట్టల నిర్మూలన మందుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక పశువైద్యాధికారి ఎల్.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ సుమారు 850 జీవాలకు ఉచితంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగిందని, ఈ మందులు వాడటం వలన జీవాల బరువు పెరుగుతాయని దీంతో ఆదాయం పెరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక సహాయకులు ఎస్.వెంకటరమణ, రావాడ రాజేష్, చల్ల రాము తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండగతో గ్రామాలు అభివృద్ధి



సంతబొమ్మాళి, అక్టోబర్ 17 ప్రభాతవార్త

గ్రామాలు అభివృద్ధి చెందాలనే మంచి ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం పల్లెపండుగ కార్యక్రమం చేపట్టిందని తెదేపా నాయకులు మెండ అప్పారావు, సుగ్గు శాంతి స్వరూప్‌రెడ్డి అన్నారు. మండలంలోని సంతబొమ్మాళి, నౌపడలో గురువారం పల్లెపండుగ కార్యక్రమం జరిగింది. తెదేపా నాయకులు, గ్రామపెద్దలు ఆధ్వర్యంలో జరిగింది. సంతబొమ్మాళి వెలమవీధి కాలనీ, నౌపడలో పలు వీధుల్లో సిమెంట్ రహదారి పనులకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు చల్ల జగ్గారావు, అల్లు రమేష్‌కుమార్, కుచెట్టి కృష్ణమూర్తి, భానుప్రకాష్, కర్రి విష్ణుమూర్తి, వాడరేవు బాబ్జి, పలువురు అధికారులు, ఎన్ఆర్ఈజీఎస్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లెపల్లెల్లో పండగలు



కంచిలి, అక్టోబర్ 17 ప్రభాతవార్త

మండలంలో ప్రతి పల్లె గ్రామ పంచాయతీల్లో పండగలు కూటమి పార్టీ ఆధ్వర్యంలో జరుపుకుంటున్నారు. ముఖ్యంగా పల్లె గ్రామాలలో సిమెంట్ రోడ్లుకు శంకుస్థాపనలు జరుపుకుంటున్నారు. గురువారం కంచిలి మండలం బల్యాపుట్టుగ కాలనీ, పురుషోత్తపురం పంచాయతీ బొగాబెణి పంచాయతీ సిమెంట్ రోడ్లుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాదిన రామారావు, బంగారు కురయ్య, జగదీష్ పట్నాయక్, మద్దిల కేశవరావు, పైల పురుషోత్తంరెడ్డి, గుమ్మడి వెంకటరావు, ఎంపీడీఓ వి.తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## సీ.టీ. స్కాన్ యంత్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అశోక్



ఇచ్ఛాపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త

స్థానిక ఫకీర్‌పేట వాసంతి హాస్పిటల్‌లో సీ.టీ స్కాన్ యంత్రాన్ని ఎమ్మెల్యే బెందాళం అశోక్ ప్రారంభించారు. వాసంతి డయాగ్నోస్టిక్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో అత్యంత ఖరీదైన సీటీ స్కాన్ యంత్రాన్ని ఏర్పాటు చేసి రోగులకు అధునాతన సాంకేతిక వైద్యం అందిస్తుండడం పట్ల వైద్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, డాక్టర్లు మోహన్‌రౌళో, రాజేంద్రప్రసాద్, ఏవీ రామకృష్ణ, సీడాప్ మాజీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఆశి లీలారాణి, పాతిర్ల ప్రతాప్‌రెడ్డి, ఆశి చిరంజీవులురెడ్డి, బచ్చు జగన్, గాలి పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌరీదేవి పూజలు



కంచిలి, అక్టోబర్ 17 ప్రభాతవార్త

గౌరీపౌర్ణమి సందర్భంగా మండలంలో మహిళలు గౌరీ పూర్ణిమ పూజలు నిర్వహించారు. ముఖ్యంగా మహిళలంతా ప్రతి ఏటా దసరా తర్వాత గౌరీపౌర్ణమి రోజు గౌరీదేవి పూజలను చేసేందుకు ఆసక్తి కనపరుస్తున్నారు. గౌరీదేవి పూజలు చేస్తే జీవితంలో ఎటువంటి కష్టాలు లేకుండా సుఖశాంతులతో కుటుంబమంతా కళకళలాడుతుందని నమ్మకం.

## సంతబొమ్మాళిలో 50 గ్రామ సంఘాలకు ఉపాధి

### డిఆర్‌డిఎ పీడీ కిరణ్‌కుమార్



సంతబొమ్మాళి, అక్టోబర్ 17 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలంలో ఈ ఏడాది 50 గ్రామ సంఘాల మహిళలు 50 రకాల ఉత్పత్తులు తయారు చేయించి ఆదాయంతో పాటు ఉపాధి కల్పించనున్నట్లు డిఆర్‌డిఎ పీడీ పి.కిరణ్‌కుమార్ అన్నారు. గురువారం సంతబొమ్మాళి మండలం సీతానగరం గ్రామాన్ని సందర్శించి కొండ చీపుర్లు తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వీటి తయారీ, మార్కెట్ ఇబ్బందులు తదితర విషయాలు మహిళలకు పీడీ అడిగి తెలుసుకున్నారు. ఇకనుంచి మహిళలు తయారు చేసిన వస్తువులను ఆన్‌లైన్ మార్కెటింగ్‌కి సెర్ప్ సంస్థ పని చేస్తుందని అన్నారు. దీని ద్వారా డ్వాక్రా మహిళలకు ఆదాయంతో పాటు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పీడీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఎల్ నారాయణరావు, డిపిఎం లింకేజి, నాగలక్ష్మి, ఏరియా కోఆర్డినేటర్ ఎస్.శ్రీరాములు, ఏపీఎం ఎల్.హెచ్.ఈశ్వరరావు, ఏపీఎం టి.సూర్యనారాయణ, సీసీలు వరదరాజు, సరోజిని పాల్గొన్నారు.

## ఊడికలపాడులో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



కోటబొమ్మాళి, అక్టోబర్ 17 ప్రభాతవార్త

మండలం ఊడికలపాడు శ్రీరామక్షేత్రంలో ఆలయ ధర్మకర్త సనపల కరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. రామాయణాన్ని మానవాళికి అందించిన వాల్మీకి మహర్షి గొప్పతనం గూర్చి భక్తులకు వివరించారు. అలాగే మండలం దుర్గంపేట ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు హనుమంతు వెంకటరావు, మెండ తిరుపతిరావు, దుప్పల ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

## 128 మందికి కంటి వైద్య పరీక్షలు

వీరఘట్టం, అక్టోబర్ 17 ప్రభాతవార్త



మండలంలోని వండువ జంక్షన్‌లోని శ్రీషిరిడీసాయిబాబా ఆలయం ఆవరణలో గురువారం విశాఖపట్నంకు చెందిన శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 128 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో 97 మందికి కంటి శస్త్రచికిత్సల కోసం ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వివేకవర్మ మెడికల్ క్యాంపు జూనియర్ మేనేజర్ సిహెచ్.వెంకటరమణ కోఆర్డినేటర్ సి.హెచ్.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వ్యవస్థ అభివృద్ధికి పల్లెపండగ



### గ్రామసభలో ఎమ్మెల్యే కూన

ఆముదాలవలస, అక్టోబర్ 17 ప్రభాతవార్త

గ్రామీణ వ్యవస్థను మెరుగుపర్చి అభివృద్ధి చేసే విధంగా చర్యలు చేపట్టేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. గురువారం వంజంగిపేట, దూసి పంచాయతీల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు 77.20 లక్షల రూపాయలతో గ్రామాల అంతర్గత సిమెంట్ రోడ్లు, సీసీ డ్రైన్లు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దూసిపేటలో నిర్వహించిన గ్రామసభలో మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు నిత్యం ప్రజా గ్రీవెన్స్‌ను నమోదు చేయాలని ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చిన వెంటనే వాటిని సంక్షేమ పథకాలకు అప్లోడ్ చేయాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం వ్యక్తిగత లబ్ధి కోసం వచ్చే గ్రీవెన్స్ లో నమోదు చేయాలని అలాగే 55 ఏళ్ల దాటిన వ్యక్తులను కుటుంబాల వారీ వివరాలు సచివాలయంలో ఉండాలన్నారు. లేని వైకల్యాన్ని సృష్టించి కొంత మంది అనర్హులు పించను నిలుపు చేయాలన్నారు. గ్రామీణ రోడ్లు సిమెంట్ రహదారులు నిర్మాణానికి ప్రభుత్వం కోట్ల రూపాయలు నిధులను విడుదల చేస్తుందని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుందని వాటిని సంరక్షించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. పల్లెపండుగ నిజంగా గ్రామాలకు అభివృద్ధిలో పండగ వాతావరణాన్ని తెచ్చిందని తెలిపారు. గత పాలనలో కనీసం తట్టి మట్టి కూడా వైసీపీ వేసిన పాపాన పోలేదన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని చంద్రశేఖర్, అమర్నాధ్, సనపల ఢిల్లేశ్వరరావు, ఎండ అప్పలనాయుడు, కోరుకొండ వెంకటరమణ, జనసేన యువ మండల నాయకుడు, వీరగొట్టపు బాలమురళి, ఎంపీడీఓ ఆర్.వెంకటరావు, సచివాలయం సిబ్బంది, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా మహర్షి వాల్మీకీ జయంతి వేడుకలు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త



రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ రొబిన్‌కుమార్ పాడి వాల్మీకి చిత్రపటానికి జ్యోతి వెలిగించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు వాల్మీకి జీవిత చరిత్ర విశేషాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు దుర్యోధన, శివకుమార్, సంతోష్‌కుమార్, నాగేశ్వరరావు, లోకేశ్వరరావు, త్రిపాఠి, రాధ, తదితరులు పాల్గొన్నారు. అలాగే కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నరేంద్రనాథ్ పట్నాయక్ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు జరిగాయి.

## తమ్మినేనిని సత్కరించిన ఎల్.ఎన్.పేట నాయకులు



ఆముదాలవలస, అక్టోబర్ 17 ప్రభాతవార్త

ఎల్.ఎన్.పేట మండలానికి చెందిన వైఎస్సార్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంకు అభినందనలు తెలిపారు. ఇటీవల శ్రీకాకుళం జిల్లా పార్లమెంటరీ పార్టీ పరిశీలకులుగా నియమితులైన తమ్మినేని సీతారాంను తన నివాసం వద్ద ఎల్ఎన్‌పేట మండలానికి చెందిన మాజీ ఎంపీపీ సిమ్మ సాంబమూర్తి మరియు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు, దుశ్శాలువలతో సత్కరించి శుభాభివందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శోభన్‌బాబు, సర్పంచ్‌లు చిన్నారావు, విష్ణు, సజ్జల యోగేశ్వరరావు, కొల్ల రామారావు, రావాడ మన్మధరావు, రెడ్డి సీతారాం, కరణం చంద్రినాయుడు, శెట్టి రామారావు, ఆరిక లక్ష్మినారాయణ తదితర వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోపాలపెంట ఇసుక రీచ్ ప్రారంభం

జలుమూరు/నరసన్నపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త



గోపాలపెంట ఇసుక రీచ్‌ను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం తప్పిదాల వల్ల ఇసుక సరఫరా చేయడం ఆలస్యం అయ్యిందని పేర్కొన్నారు. కొన్ని నామమాత్రపు చార్జీలతో ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తామని, ఈ విషయాన్ని వినియోగదారులు తప్పక గమనించాలని అన్నారు. ఉచిత ఇసుక విధానం వలన ప్రభుత్వానికి ఎటువంటి ఆదాయం లేకపోయినా అందరికీ అవసరమైన మేరకు ఇసుకను సప్లయ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, మైన్స్ శాఖ డీడీ మోహనరావు, తహాశీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ, సచివాలయ సిబ్బంది, నాయకులు, సీఐ శ్రీనివాసరావు, ఎస్సై దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## పల్లె పండుగతో గ్రామ స్వరాజ్యం సాధ్యం

### కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ



వీరఘట్టం, అక్టోబర్ 17 ప్రభాతవార్త

గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధించడం కోసమే పల్లె పండగ నిర్వహించడం జరుగుతోందని పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని సిఎస్‌పి రోడ్డు నుంచి కత్తులకవిటి మీదుగా ఎం.రాజపురం గ్రామానికి రెండు కోట్ల రూపాయల వ్యయంతో బీటీ రహదారిని, అలాగే సీఎస్‌పి రోడ్డు నుంచి కంబర గ్రామం వరకు కోటి రూపాయల వ్యయంతో బీటీ రహదారిని నిర్మించేందుకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో ఐదేళ్ల పాటు గ్రామీణ ప్రాంతాలు కనీస మౌళిక సదుపాయాలకు నోచుకోక అధ్వాన్న పరిస్థితికి చేరకుందన్నారు. గ్రామాల్లో త్రాగునీరు, విద్యుత్, రహదారులు వంటి కనీస మౌళిక సదుపాయాలుకూడా నోచుకోకపోవడంతో ప్రజలు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పల్లెలకు పూర్వ వైభవం తెచ్చేందుకు పల్లె పండుగ పేరుతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ రూపకల్పన చేశారని ఆయన అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామాల రూపురేఖలే మారుతాయని అభివృద్ధిలో పరుగులు పెడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.రాజపురం గ్రామ సర్పంచ్ నిమ్మక రమణమ్మ, ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ నిమ్మక పాండురంగ, సీనియర్ తెలుగుదేశం నాయకులు, ఏఎంసీ మాజీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయ భాస్కర్, ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు గర్భాన సత్తిబాబు, వీరఘట్టం పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు గొర్లె గౌరునాయుడు, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షులు వెలగాడ శ్రీనివాసరావు, ఎంపీడీఓ వెంకటరమణ, ఏపీఓ జి.సత్యంనాయుడు, నాయకులు, కార్యకర్తలు, ఎంపీడీఓలు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధరల నియంత్రణపై అసెంబ్లీ కమిటీ వేసిన ఘనత టీడీపీదే

### టీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి తమ్మినేని



ఆముదాలవలస, అక్టోబర్ 17 ప్రభాతవార్త

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేయవల్సిన ప్రతిపక్ష నాయకులు వారి పార్టీ పదవుల కోసం ఒకే అంశాన్ని నలుగురు ప్రెస్మీట్ల ద్వారా వివరించడం సమంజసంగా లేదని రాష్ట్ర టీడీపీ లీగల్ సెల్ కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్ అన్నారు. గురువారం కార్యాలయం లో విలేకర్లతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలోనే ధరల నియంత్రణపై మంత్రులతో అసెంబ్లీ కమిటీ వేసిన ఘనత టీడీపీదేనని అన్నారు. వైసీపీ పాలనలో ఉల్లి 200 కిలో ఉన్నప్పుడు మీకు కన్నీళ్లు కనిపించలేదని విమర్శించారు. ధరల నియంత్రణలో భాగంగా అన్ని వర్గాల వారికి నిత్యావసర సరుకులు అందే విధంగా రైతు బజార్ల ద్వారా తక్కువ ధరలకే విక్రయిస్తున్న కూటమి ప్రభుత్వంపై విమర్శలు తగదన్నారు. ఇసుక విధానంలో పారదర్శకతతో 1200 రూపాయలకే ట్రాక్టర్ ఇసుక లబ్ధిదారు ఇంటికి వద్దకు వస్తుందని దీనిపై విమర్శలు చేయడం ఏమిటని నిలదీశారు. ఆముదాలవలసలో 13 షాపులకు 375 ధరఖాస్తులు వస్తే అందులో పారదర్శకంగా అందరి సమక్షంలో లాటరీ ద్వారా షాపులను అందించామని అన్నారు. మద్యం విక్రయాల్లో పాలకులు అడ్డుకున్నారని విమర్శించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అభివృద్ధి అంటే ఏమిటో నాలుగు నెలల్లోనే 55 కోట్ల రూపాయలతో నియోజ కవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బోర గోవిందరావు, ఇంజరాపు విశ్వనాథం, తంగి గంగయ్య, జీడి ప్రసాద్, మరళీధర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## పెళ్లిలో ఘర్షణ

### ఇరు వర్గాలకు గాయాలు

రేగిడి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:



మండలంలోని కోడిశ గ్రామంలో పొట్నూరు గౌరునాయుడు కుమారుడు గోపాలరావు పెళ్లిలో నెల్లి పెంటన్నాయుడు (వైసీపీ), నెల్లి సతీష్ (టీడీపీ) రెండు వర్గాల మధ్య పాత కక్షలు కారణంగా ఘర్షణ పడడంతో పది మందికి గాయాలయ్యాయి. గ్రామస్తులు 108కు సమాచారం అందించారు. గ్రామానికి చేరుకుని క్షతగాత్రులకు ప్రథమ చికిత్స చేసి రాజాం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. టీడీపీ వర్గానికి చెందిన నెల్లి సతీష్, వైసీపీకి చెందిన నెల్లి పెంటనాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై నీలావతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఘర్షణలకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. రాజాం నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ తలే రాజేష్ విషయం తెలుసుకుని ఆసుపత్రి వద్దకు చేరుకుని వైసీపీ నాయకులు నెల్లి పెంటనాయుడును పరామర్శించారు. టీడీపీ నాయకులు ఇంత దారుణానికి వడిగట్టడం ఎంతో దారుణమని ఇంతటి అఘాయిత్యానికి పాల్పడడం దుర్మార్గపు చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులపై కొట్లాటకు దిగిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇరు వర్గాల నుంచి చెరో ఐదుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నీలావతి తెలిపారు.

## ప్రజల నుంచి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే ఎంజీఆర్

పాతపట్నం, అక్టోబర్ 17 ప్రభాతవార్త

ఎల్ఎన్‌పేట మండలంకు చెందిన ప్రజా సమస్యలపై పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తహాశీల్దార్ కార్యాలయంలో ప్రజల నుంచి ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రజాదర్బార్ నిర్వహించారు. తొలిసారిగా ఎమ్మెల్యే ఎంజీఆర్ ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల అన్ని వర్గాల ప్రజలు పార్టీలకు అతీతంగా పార్టీ రహితంగా ప్రజాదర్బార్ నిర్వహించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో ప్రజా సమస్యలు గాలికి విడిచిపెట్టడంతో ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా ఉన్నాయి. ఈ తరుణంలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రయత్నించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ కృషి పట్ల పలువురు అభినందించారు. మండలం నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో భూవివాదాలు, రెవెన్యూతో పాటు రహదారుల సమస్యలు, విద్యుత్ సమస్యలు, తాగునీటి సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి వచ్చాయి. దీంతో పాటు రేషన్‌కార్డులు కావాలని, గృహనిర్మాణాలు చేపట్టాలని, వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, వ్యక్తిగత ఫిర్యాదులు కూడా వచ్చాయి. ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు మండలం నుంచి ప్రజాదర్బార్‌కు హాజరై ఆయా వినతులు అందుకోవడంతో నాటి జన్మభూమి కార్యక్రమాలు, మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ మొట్టమొదటిసారిగా ప్రజల వద్దకు పాలన జ్ఞాపకం వస్తుందని అన్నారు. ప్రజా దర్బార్‌లో ఆయా రెవెన్యూ, విద్యుత్‌శాఖ, ఆరోగ్యశాఖ, ఐటీడీఏ, ఊసిడిఎస్‌యు మండల పరిషత్, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, తదితర శాఖల అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.



18-10pg10.qxd OK:18-10pg10.qxd 1/1/02 6:08 AM Page 1



# ఆటల్లో బెస్ట్, ఛాన్స్‌లో వరస్ట్

## స్టార్ ప్లేయర్లకు బ్యాడ్ లక్

## ప్రపంచ కప్ ఆడేందుకు నో ఛాన్స్







**ఢిల్లీ:** ప్రతీ క్రికెటర్ తన దేశం తరపున ప్రపంచ కప్ ఆడాలని, ట్రోఫీ గెలుచుకోవడం ద్వారా ఎప్పటికీ గుర్తుండిపోవాలని కలలు కంటుంటారు. కానీ చాలా మంది క్రికెటర్లు బాగా ఆడి మంచి పేరు తెచ్చుకుని స్టార్ ప్లేయర్లుగా ఎదిగినా, వారు ప్రపంచ కప్‌లో ఆడని దురదృష్టవంతులూ ఉంటారు. అటువంటి వారిలో క్రికెట్ చరిత్ర లో అత్యంత్య స్టైలిష్ బ్యాట్స్‌మెన్‌లలో ఒకడిగా పేరుగాంచిన భారత్ క్రికెట్ వీవీఎస్ లక్ష్మణ్ ఒకరు. లక్ష్మణ్ 16 సంవత్సరాల్లో భారత్ దేశం కోసం 134 టెస్టులు ఆడాడు. ఈ క్రమంలో ఎన్నో భారీ ఇన్నింగ్స్‌లూ ఆడాడు. లక్ష్మణ్ టెస్టుల్లో అద్భుతంగా పేరు గడించాడు. కానీ అతని వన్ డే ఇంటర్నేషనల్ కెరీర్ ఎప్పుడూ ముందుకు సాగ లేదు. లక్ష్మణ్ 2003 ప్రపంచ కప్‌లో భారత్ తరపున ఆడేందుకు మంచిఅవకాశం ఉంచి.కానీ ఈ హైదరాబాద్‌ని సెలక్టర్లు పట్టించుకోలేదు. అప్పటి భారత్ కెప్టెన్ సౌరభ్ గంగూలీ తదుపరి లక్ష్మణ్‌ను టీమిండియాలోకి చేర్చుకోపోవడాన్ని తప్పుగా అంగీకరించాడు. ఇక చాలా మంది అభిమానులు ఆస్ట్రేలియా ఆటగాడు జస్టిన్ లాంగర్‌ను టెస్టు క్రికెట్‌లో గొప్ప ఓపెనర్‌గా భావిస్తారు. జస్టిన్ లాంగర్, మాథ్యూ హెడెన్ అత్యంత ప్రమాదకరమైన ఓపెనింగ్ జోడీలలో ఒకడిగా పేరుగడించారు. కానీ వన్ డే ఇంటర్నేషనల్ మ్యాచ్‌లలో గిల్‌క్రిస్ట్, హేడెన్ ఇన్నింగ్స్‌లను ఓపెనింగ్ చేసేవారు. టెస్టుల్లో లాంగర్ గణాంకాలు బాగా ఆకట్టుకోగా, వన్డే ఫార్మాట్‌లో అతని రికార్డులు చాలా పేలవంగా ఉన్నాయి. లాంగర్ ఎనిమిది వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడాల్సి వచ్చింది. అలాగే ఆస్ట్రేలియా తరపున ప్రపంచ కప్ ఆడే ఛాన్స్ అతనికి రాలేదు. ఇక ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్లలో అలిస్టర్ కుక్ ఒకడు. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ టెస్ట్ క్రికెట్‌లలో 12 వేల కంటే ఎక్కువ పరుగులు చేశాడు. ఒకానొక సమయంలో అతను సచిన్ టెండూల్కర్ అత్యధిక టెస్ట్ పరుగుల ప్రపంచ రికార్డును బద్దలు కొట్టే అవకాశం వచ్చినట్లు అనిపించింది. అయితే వన్డే మ్యాచ్‌ల్లో అలిస్టర్ కుక్ ప్రదర్శన ప్రత్యేకంగా ఏమీ లేదు. 2011 ప్రపంచ కప్ తర్వాత ఆండ్రూ స్ట్రాస్ రాజీనామా చేయడంతో అలిస్టర్ కుక్ వన్డే, టెస్ట్ కెప్టెన్సీని చేపట్టాడు అయితే 2015 ప్రపంచ కప్ ముందు, అతను ఇంగ్లాండ్ వన్డే జట్టు కెప్టెన్సీని వదులు కోవాల్సి వచ్చింది. అతను రంగలు జెర్సీ క్రికెట్‌కుదూరంగా ఉన్నాడు. అలిస్టర్‌కుక్‌కూడా ప్రపంచ కప్ ఆడలేకపోయాడు. మరో ఆస్ట్రేలియా ఆటగాడు స్టువర్ట్ మెక్‌గల్ తనను తాను చరిత్రలో దురదృష్టకర క్రికెటర్లలో ఒకరిగా పరిగణించవచ్చే. షేన్ వార్న్ హాయంలో66 ఈ లెగ్ స్పిన్నర్ అదృష్టం వెలగ లేదు. ఆస్ట్రేలియా తరపున మెక్‌గిల్ 44 టెస్టులు, 3 వన్డేలుఆడాడు.. ఈ ఆటగాడికి కూడా ప్రపంచ కప్‌లో ఆడే అవకాశం రాలేదు. ఆస్ట్రేలియాలో ప్రమాదకరమైన ఫాస్ట్ బౌలర్లలో ఒకడిగా ఉన్న ఇతడిరి వలర్డ్ కప్‌లో ఆడే ఛాన్స్ రాలేదు. కాగా భారత్‌కు చెందిన ఎరపల్లి ప్రసన్న అన్ని కాలాలలోనూ అత్యుత్తమ ఆఫ్ స్పిన్నర్లలో ఒకడిగి పేరుగడించాడు కానీ అతనికి దేశం తరపున ప్రపంచ కప్ అవకాశం రాలేదు. భారత్ తరుఫున ప్రసన్న 49 టెస్టు మ్యాచ్‌ల్లో 189 వికెట్లు పడగొట్టాడు. అయితే భారత్ సెలక్టర్లు అతనిని వన్డే వరల్డ్ కప్‌లో ఇండియా తరపున ఆడే జట్టులో అతనికి అవకాశం ఇవ్వకుండా పక్కనపెట్టారు.

## డెన్మార్క్ ఓపెన్‌లో త్రిసా, గాయత్రి జోడీ ఓటమి



**ఢిల్లీ:** డెన్మార్క్ ఓపెన్ సూపర్-750 టోర్నమెం ట్‌లో భారత్‌కు రెండో రోజూ నిరాశాజనక ఫలితాలే వచ్చాయి. మహిళల డబుల్స్‌లో భారత్ క్రీడాకారులు త్రిసా జాలీ, గాయత్రీ గోపీచంద్ జోడీ 21-19, 17-21, 15-21తో మలేషయాకు చెందిన పీర్లీ టాన్, మురళీధరన్ తిన్నా చేతిలో పోరాడి ఓటమిపాలైంది. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత్ ద్వయం సుమిత్-సిక్కిరెడ్డి 22-20, 19-21, 22-24తో కెనాడాకు చెందిన కెవిన్ లీ-ఎలియాన ఝుంగ్ చేతిలో పరాజయం చెందింది.

## షూటింగ్‌లో అఖిల్‌కు కాంస్యం

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ఎఫ్) వరల్డ్ కప్-2024 ఫైనల్‌లో భారత్‌కు కాంస్యం లభించింది. ఈ షూటింగ్ వరల్డ్ కప్ టోర్నీలో భారత్ షూటర్ అఖిల్ శ్యోరనాకు ఈ పతకం దక్కింది. ఢిల్లీలో జరుగుతున్న ఈ టోర్నీలో పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఈవెంట్‌లో 452.6 పాయింట్లు స్కోరు చేయడంతో అఖిల్ మూడవ స్థానానికి చేరుకుని కాంస్య సొంతం చేసుకున్నాడు. గత ఏడాది ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం గెలిసిన అతడు తాజాగా ఈ ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ వరల్డ్ కప్ టోర్నీలో కాంస్యంతో సరిపెట్టాడు.

## ఖోఖో ప్రపంచ కప్‌కు తొలి అడుగు

### మహారాష్ట్ర, రెస్టాఫ్ ఇండియా మధ్య జరిగిన మ్యాచ్

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఖో ఖో ప్రపంచ కప్ టోర్నీకి భారత్ ఆతిధ్యం ఇవ్వబోతోంది. భారత్ చరిత్రలో మొట్ట మొదటి సారిగా ఖో ఖకో వరల్డ్ కప్-2025ను నిర్వహించనుంది. వచ్చే ఏడాది జనవరి 13 నుండి 19 వరకూ ఢిల్లీలో ఖో ఖో ప్రపంచ కప్ జరుగుతుందని ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పేర్కొంది. ఈ సందర్భంగా మహారరష్ట, రెస్టాఫ్ ఇండియా జట్ల మధ్య ఎగ్జిబిషన్ మ్యాచ్‌ను నిర్వహించారు. ఇదే సమయంలో ప్రపంచ కప్ అధికారిక లోగో తో పాటు, ట్యాగ్ లైన్‌ను విడుదల చేశారు. ఈ మెగా టోర్నీలో మొత్తం పురుషుల, మహిళల జట్లు కలిపి 24 బరిలోకి దిగుతున్నాయి.



కాగా దీనికి సంబంధించి ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఏర్పాట్లు చేస్తోంది. 2032 ఒలింపిక్స్‌లో చోటు దక్కించుకోవడమే లక్ష్యంగా ఈ వరల్డ్ కప్ ఖో ఖో పోటీలను నిర్వహిస్తోంది. అయితే ప్రపంచ కప్‌కు ముందు ఈ ఆటను మరింత ఎక్కువ మందికి చేరేలా ఖో ఖో ఫెడరేషన్ ప్రణాళిక రచిస్తోంది. ఇందులో భాగంగా దాదాపు 10 నగరాల్లో 200 పాఠశాలల్లో ఖో ఖో గేమ్‌ను ప్రమోట్ చేయడానికి సన్నాహాలు చేస్తోంది. వరల్డ్ కప్ పోటీలకు ముందు ఒక ప్రత్యేకమైన డ్రైవ్‌తో దేశంలో కనీసం 50 లక్షల సభ్యత్వాలు నమోదు చేయాలని లక్ష్యానిన నిర్ధారించుకుంది.

## తొలి టెస్టులో భారత్ చెత్త రికార్డు





### 46 పరుగులకే ఆలౌట్

### 134 పరుగుల తేడాతో న్యూజిలాండ్ ఆధిక్యం

**ఢిల్లీ:** బెంగుళూరు వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టుఓ టీమిండియా బ్యాటర్లు దారుణ ప్రదర్శన కనపరిచారు. తొలుత బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ 31.2 ఓవర్లలో 46 పరుగులు చేసి ఆలౌట్ అయ్యారు. తదుపరి న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో 50 పరుగులకు 3 వికెట్ల నష్టానికి 189 పరుగులు చేసి 134 పరుగుల తేడాతో భారీ స్కోరు నమోదు చేసింది. మొదటి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ బౌలర్ల జోరు ముందు భారత్ బ్యాటర్లు చేతులెత్తాశారు. బ్లాక్ క్యాప్స్ బౌలర్ల ధాటికి టీమిండియా తమ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 46 పరుగులకే ఆల్ ఔట్ అయింది. న్యూజిలాండ్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ 5 వికెట్లు పడగొట్టగా, రౌర్కే 4 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక భారత్ బ్యాటర్లలో రిషబ్ పంత్ 20 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. భారత్ ఇన్నింగ్స్‌లో 5 గురు బ్యాటర్లు డకౌట్ అయ్యారు. యశ్వన జైస్వాల్ 63 బంతుల్లో 13 పరుగులు చేయగా, కెప్టెన్ రోహిత్ శర్మ 16 బంతుల్లో కేవలం 2 పరుగులు, కులదీప్ యాదవ్ 17 బంతుల్లో 2 పరుగులు, మహ్మద్ సిరాజ్ 16 బంతుల్లో 4 పరుగులు చేశారు. రిషబ్ పంత్ 49 బంతుల్లో 20 పరుగులు చేసి అందరి కంటే అత్యధిక స్కోరు చేశారు. కోహ్లి, సర్ఫరాజ్ ఖాన్, జడేజా, కేఎల్ రాహుల్, అశ్విన్ ఒక్క పరుగుతో కూడా ఖాతా తెరవకుండానే పెవిలియన్‌కు చేరాడు. కాగా న్యూజిలాండ్ ఇన్నింగ్‌లో దేవాన్ కాన్వే 105 బంతుల్లో 91 పరుగులు అత్యధిక స్కోరు చేయగా, టామ్ లాథమ్ 15 పరుగులు, విల్ యంగ్ 33 పరుగులు, రచిన్ రవీంద్ర 22 పరుగులు, మిచెల్ 14 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దీంతో న్యూజిలాండ్ 3 వికెట్లు తేడాతో 180 పరుగులు చేసింది. ఇక ఈ మ్యాచ్‌లో కుప్పకూలినటీమిండియా పలు చెత్త రికార్డులను తమ పేరిట లిఖించుకుంది. 92 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలో భారత్ జట్టుకు స్వదేశంలో ఇదే అత్యల్ప స్కోరు కావడం విశేషం. ఇందుకు ముందు 1987లో న్యూజిలాండ్‌పై భారత్ 62 పరుగులు చేసింది. అలాగే ఓవరాల్‌గా టెస్టుల్లో భారత్‌కు ఇది మూడో అత్యల్ప స్కోరు. గతంలో ఆస్ట్రేలియాపై టీమిండియా 36 పరుగులకే ఆలౌట్ కాగా, లార్డ్స్‌లో ఇంగ్లండ్‌పై 32 పరుగులకే కుప్పకూలింది. ఆ తర్వాత భారత్‌కు ఇదే లోయస్ట్ టోటల్‌గా రికార్డు క్రియేట్ చేసింది.

# వాణిజ్యం

## లక్ష్య పవర్‌టెక్ ఐపిఒ భేష్..



**ముంబై, అక్టోబరు 17:** లక్ష్య పవర్‌టెక్ ఐపిఒ అక్టోబరు 16 నుంచి అక్టోబరు 18 వరకు అందు బాటులో ఉండనుంది. ఈ క్రమంలో మొదటి రోజు ఐపిఒ 61 సార్ల కంటే ఎక్కువ సబ్ స్క్రైబ్ చేయబడింది. ఐపిఒపై శుక్రవారం వరకు బెట్టింగ్ వేసేందుకు వెసులుబాటు ఉండడంతో, ఇన్వెస్టర్లు ఉత్సాహం చూపుతున్నారు. వాస్తవ షేర్ గరిష్ట ఇష్యూ ధర కంటే గ్రేమార్కెట్లో ప్రీమియం 95 శాతం కంటే ఎక్కువగా ఉండడం పెద్ద సమచలనంగా మారింది. ఈ గ్రేమార్కెట్ ప్రీమియం లిస్టింగ్ రోజు వరకు కొనసాగితే మొదటి రోజున స్టాక్ రూ.350 కంటే ఎక్కువ రేటుకు మార్కెట్లో జాబితా అవుతుంది. ఐపిఒ వివరాలను పరిశీలిస్తే తాజా ఆఫర్ ద్వారా కంపెనీ దేశీయస్టాక్ మార్కెట్ల నుంచి రూ.49.91 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో కంపెనీ తన ఐపిఒ షేర్ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.171-180గా నిర్ణయించింది. అలాగే లాట్ పరిమాణాన్ని 800 షేర్లుగా నిర్ణయించడంతో పెట్టుబడిదారులు కనీసం రూ.1.44 లక్షలు వెచ్చించాల్సి వచ్చింది. కంపెనీ షేర్లు ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో అక్టోబరు 23న అరంగేట్రం చేయనున్నాయని తెలుస్తోంది. ఇదే క్రమంలో కంపెనీ తన ఉద్యోగులకు ఐపిఒలో రిజర్వు చేసిన షేర్లను ఒక్కోటి రూ.15 డిస్కౌంట్ ధరకు అందించాలని నిర్ణయించింది. ఇప్పటి వరకు అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం లక్ష్య పవర్‌టెక్ ఐపిఒ మొదటి రోజు మొత్తం 61.71 సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. ఈ క్రమంలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 100.68 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కేటగిరీ 64.61 రెట్లు, అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారుల విభాగంలో 1.37 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది.

## నష్టాలను వీడని స్టాక్ సూచీలు

**ముంబై, అక్టోబరు 17:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నష్టాల్లో ముగిసాయి. ఆసియా మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, విదేశీ ఇన్వెస్టర్ల నిధుల ఉపసంహారణ కొనసాగుతుండడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఇప్పటికే వెలువడిన త్రైమాసిక ఫలితాలు కూడా మార్కెట్‌ను మెప్పించకపోవడం మరో కారణం. దీంతో సూచీలు రెండు నెలల కనిష్టానికి చేరాయి. బలహీన త్రైమాసిక ఫలితాల కారణంగా బజాజ్ ఆటో షేర్లు గురువారం 13శాతం మేర కుంగాయి. ఉదయం సెన్సెక్స్ 81,758.07 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 80,905.64 పాయింట్ల కనిష్టానికి చేరిన సూచి, చివరికి 494.75 పాయింట్ల నష్టంతో 81,006.61 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 221.45 పాయింట్ల నష్టంతో 24,749.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.07గా ఉంది. నెస్లే ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెల్ సిమెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్అండ్‌టి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ దర 74.57 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, బంగారం ఔన్సు 2696.70 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బజాజ్ ఆటో షేర్లు గురువారం భారీ నష్టాల్లో ముగిసాయి. ఎన్ఎస్ఇలో 13.11 శాతం క్షీణించి రూ.1523నష్టంతో రూ.10,093.50 వద్ద నిలిచింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ రూ.1384 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. 2023-24 ఇదేకాల లాభం రూ.2020 కోట్లతో పోలిస్తే ఇది 31శాతం తక్కువ. దీంతో వివిధ బ్రోకరేజీ సంస్థలు బజాజ్ ఆటో షేరు టార్గెట్ విలువను తగ్గించడంతో షేర్లు భారీగా కుంగాయి.



## హ్యుండాయ్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ పూర్తి..



**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** హ్యుండాయ్ మోటార్ ఇండియా పబ్లిక్ ఇష్యూ ఎట్టకేలకు పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. సబ్‌స్క్రిప్షన్ గడువు చివరి రోజు పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకోవడం విశేషం. రూ.27,870 కోట్ల ఐపిఒకు మధ్యాహ్నం నాటికి 1.41 రెట్లు బిడ్లు దాఖలైనట్లు ఎన్ఎస్ఇ డేటా ద్వారా తెలిసింది. ముఖ్యంగా క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల కోటా 3.88 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 44శాతం సబ్‌స్క్రిప్షన్ అందుకోగా, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల భాగం 39శాతం సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. గురువారంతో బిడ్ల దాఖలుకు గడువు ముగియనుంది. సోమవారం యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి కంపెనీ రూ.8,315 కోట్లు సమీకరించింది. ఎల్ఐసి కంటే అతిపెద్ద ఐపిఒగా నిలిచిన హ్యుండాయ్ మోటార్ పబ్లిక్ ఇష్యూలో భాగంగా ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.1865-1960గా నిర్ణయించింది. పూర్తి ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లను విక్రయిస్తున్నారు. తాజా షేర్ల జారీ లేకపోవడం విశేషం.

## మెటాలో ఉద్యోగులకు లే ఆఫ్‌లు!

**వాషింగ్టన్, అక్టోబరు 17:** టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోత కొనసాగుతూనే ఉంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ మాతృ సంస్థ మెటా మరింతమంది ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైంది. దీర్ఘకాలిక వ్యూహాత్మక లక్ష్యాల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. లేఆఫ్‌ల విషయాన్ని కంపెనీ ధ్రువీకరించనప్పటికీ ఎంత సంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తుందనే సమాచారాన్ని మాత్రం వెల్లడించలేదు. మెటా పరిధిలో ఉన్న వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, వర్చువల్ రియాలిటీపై పనిచేస్తున్న రియాలిటీ ల్యాబ్, ఇలా అన్ని వ్యాపారాల్లో ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకోనున్నట్లు తెలుస్తోంది. రిక్రూటింగ్, లీగల్ ఆపరేషన్, డిజైన్ వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులపై ఈ ప్రభావం పడనుంది. దీర్ఘకాలిక వ్యూహాత్మక లక్ష్యాలు, ప్రాంతీయ వ్యూహాల్లో మార్పులు చేస్తున్నామని మెటా అధికారిక ప్రతినిధి తెలిపారు. అందులో భాగంగానే ఈ తొలగింపులు చేపడుతున్నట్లు వెల్లడించారు. అయితే మెటా నుంచి ఉద్వాసన పలికిన ఉద్యోగులకు ప్రత్యామ్నాయ అవకాశాలు అందించేందుకు కంపెనీ ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. 2022లో మెటా ఏకంగా 11వేల మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. గతే డాదిలో మరో 10 వేలమందిని ఇంటికి పంపింది. తాజాగా మరో రౌండ్ లేఆఫ్‌లకు సిద్ధమైంది. అయితే ఈసారి తొలగింపులు తక్కువ సంఖ్య లోనే ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే మెటా నుంచి లేఆఫ్‌కు గురైనట్లు కొందరు ఉద్యోగులు సామాజిక మాధ్యమాల వేదికగా పోస్టులు పెడుతున్నారు. ఇదిలా ఉండగా, టెక్ కంపెనీలు ఆర్థిక ఒత్తిళ్లు, సైబర్ సెక్యూరిటీపై పెట్టుబడులు, ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకోవడం కోసం పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతున్నారు. ఇక ఖర్చుల్ని తగ్గించుకొనే ప్రయత్నంలో భాగంగా ఉద్యోగులను తొలగిస్తున్నారు. ఇప్పటికే ఇంటెల్, సిస్కో, ఐబిఐ కంపెనీలు పెద్ద ఎత్తున ఉద్యోగులకు ఉద్వాసన పలికాయి. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇంటెల్ ఏకంగా 15 శాతం మంది ఉద్యోగులను తగ్గించుకుంది. ఇది ఈ యేడాది ఆగస్టు నాటికి 422 కంపెనీలు ఏకంగా 1,36,000 మందిని తొలగించాయి.




## అడ్వాన్స్ బుకింగ్ కుదింపు: ఐఆర్‌సిటిసి

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** టిక్కెట్ రిజర్వేషన్లకు సంబం ధించి భారతీయ రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తు తం ప్రయాణానికి 120 రోజుల ముందుగానే బుకింగ్ చేసుకునే సదుపాయం ఉండగా, దానిని 60 రోజులకు కుదించింది. ఇందుకోసం ఐఆర్‌సిటిసి నిబంధనల్లో మార్పులు చేసింది. 2024 నవంబర్ 1 నుంచి కొత్త నిబంధన అమల్లోకి రానుంది. అయితే ఇప్పటికే బుకింగ్ చేసుకున్న వారికి మాత్రం ఎటువంటి ఇబ్బంది ఉండదని రైల్వే వర్గాలు పేర్కొన్నాయి. కొత్త నిబంధన నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్నప్పటికీ, అక్టోబర్ 31 వరకు బుకింగ్ చేసుకునే వారికి పాత నిబంధనవర్తిస్తుంది. తాజ్ ఎక్స్‌ప్రెస్, గోమతి ఎక్స్‌ప్రెస్ వంటి రైళ్ల బుకింగ్‌లో ఎటువంటి మార్పులేదు. ఇప్పటికే వాటిలో బుకింగ్ వ్యవధి తక్కువగా ఉంది. ఇక విదేశీ పర్యటకులు మాత్రం 365 రోజుల ముందుగానే టిక్కెట్‌బుకింగ్ చేసుకునే అవకాశం ఉండగా, ఇందులోనూ ఎలాంటి మార్పులేదు. ఇదిలాఉండగా, గతంలోనూ రైల్వేముందస్తు బుకింగ్ ప్రయాణానికి 60 రోజుల ముందే ఉండేది. దానిని 120 రోజులకు పెంచిన భారతీయ రైల్లే, తాజాగా మళ్లీ మునుపటి వ్యవధికే మార్పు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజా నిర్ణయం నేపథ్యంలో ఐఆర్‌సిటిసి షేరు విలువ 2 శాతంమేర క్షీణించి రూ.873వద్ద ట్రేడవుతోంది. గడువుకుదింపు వల్ల ఆ మేర క్యాన్సిలేషన్ల తగ్గి ఐఆర్‌సిటిసికి ఆదాయం తగ్గే అవకాశం ఉండడమే దీనికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు.




## టాటాకు షోకాజ్ నోటీసులు

**చెన్నై, అక్టోబరు 17:** ప్రభుత్వ ఆధ్వర్యంలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇండస్ట్రియల్ హెల్త్ అండ్ సేఫ్టీ (డిఐఎస్‌హెచ్) టాటా ఎలక్ట్రానిక్స్‌కు షోకాజ్ నోటీసు అందచేసింది. గత నెల 28న తమిళ నాడులోని టాటా యూనిట్‌లో సంభవించిన భారీ అగ్నిప్రమాదానికి సంబంధించి వివరణ ఇవ్వాలని డిఐఎస్‌హెచ్ నోటీసుల్లో పేర్కొంది. దీనిపై కంపెనీ ప్రతినిధులు వారంలోపు స్పందించాలని తెలిపింది. ఫ్యాక్టరీల చట్టం ప్రకారం ఫ్యాక్టరీ వ్యవహారాలపై అంతిమ అధికారం కలిగి ఉన్న వ్యక్తి కార్మికుల ఆరోగ్యం, భద్రత, సంక్షేమం కోసం బాధ్యత వహించాల్సి ఉంటుంది. చట్టప్రకారం ఆ వ్యక్తిని ఆక్యుపైయర్‌గా పరిగణిస్తారు. కంపెనీ డైరెక్టర్లు లేదా సంస్థ ప్రతిపాదించిన వ్యక్తి ఈ హోదాలో ఉండవచ్చు. కార్మికుల భద్రత కోసం ఎలాంటి చర్యలు తీసుకున్నారో ఆక్యుపైయర్ తెలియచేయాల్సి ఉంటుంది. ప్రమాదానికి గల కారణాలు చెప్పాలి. ఎక్కడ తప్పు జరిగిందో వివరించడానికి కంపెనీకి ఒక అవకాశం కల్పించడం కోసం ఇలా ఈ షోకాజ్ నోటీసు జారీచేసినట్లు తెలిసింది. ఇప్పటికే డిఐఎస్ఎహెచ్ ప్రమాదానికి గల కారణాలను అంచనా వేసిందని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. తమిళనాడు హోసూర్‌లోని టాటా ఎలక్ట్రానిక్స్‌కు చెందిదన యానోడైజింగ్ ప్లాంట్‌లో థర్మోస్టాట్ నియంత్రణ వైఫల్యం కారణంగా మంటలు చెలరేగాయని కంపెనీ అధికారులు చెప్పారు. ఈ యూనిట్‌లో ఆపిల్ ఉత్పత్తును తయారు చేస్తున్నారు. ఈప్రమాదం కారణంగా ఉత్పత్తుల తయారీని తాత్కాలికంగా నిలిపేస్తున్నట్లు కంపెనీ ఇదివరకే ప్రకటించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.